ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు : fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

27-7-2026 సోమవారం సంపుటి: 32 సంచిక: 177 పేజీలు: 12 వెల: 6.50

**సరికొత్త శిఖరాలకు భారత్: ప్రధాని మోడీ** 9లో

**ఇక ఏ ఎన్నికలోను పోటీ చేయను: సిద్దరామయ్య**





**కామన్వెల్త్ గేమ్స్‌లో మీరాబాయి చానుకు గోల్డ్ రిషికాంతకు రజతం** 'ఆట'లో



ఆదివారం సమీక్ష జరుపుతున్న కేంద్ర విద్యామంత్రి ప్రహ్లాద్ జోషి

## విద్యా మంత్రి బాధ్యతలు స్వీకరించిన ప్రహ్లాద్ జోషి

తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్న మంత్రి 9లో



వీడియో సందేశం విడుదల చేసిన ప్రధాని మోడీ

# పరీక్షా సంస్కరణలు ఆరంభం

నందన్ నీలేకని నేతృత్వంలో హైపవర్ టాస్క్‌ఫోర్స్

సభ్యులుగా ఎస్. సోమనాథ్, తపన్ దేకా, వి. శ్యామకోటి, అనితా కర్వాల్, అమృత్‌లాల్ మీనా

పోటీ పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు కఠిన చర్యలు

వీడియో సందేశంలో వెల్లడించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జులై 26:** దేశంలోని పరీక్షా వ్యవస్థను మరింత విశ్వసనీయంగా, పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని నేతృత్వంలో ఉన్నతస్థాయి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారు. ఈ టాస్క్‌ఫోర్స్ ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించనుండగా, దాని ఆధారంగా భవిష్యత్ పరీక్షల విశ్వసనీయతను పెంపొందించే చర్యలు చేపడతామని తెలిపారు. ఎక్స్ వీడియో వేదికగా విడుదల చేసిన వీడియో సందేశంలో ప్రధాని మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం కీలక చర్యలు తీసుకుంటోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడిన వారు ప్రస్తుతం జైళ్లలో ఉన్నారని పేర్కొన్నారు. పరీక్షలలో అక్రమాలకు సంబంధించిన కేసుల విచారణ కోసం ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేశామని, అలాగే కఠినమైన శిక్షా నిబంధనలతో కొత్త చట్టాన్ని తీసుకురావడానికి పార్లమెంట్‌లో చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఇటీవల జరిగిన ప్రశ్నపత్రాల లీకేజీలపై నిరసనలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం ఈ ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. భవిష్యత్‌లో పరీక్షా వ్యవస్థ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, సాంకేతికతను అత్యధికంగా వినియోగించేలా రూపొందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ప్రధాని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రపంచ ప్రఖ్యాత సాంకేతిక నిపుణుడు నందన్ నీలేకని నాయకత్వంలో హైపవర్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కమిటీ పరీక్షా వ్యవస్థలో సాంకేతికత వినియోగాన్ని పెంపొందించడంతో పాటు, నిర్మాణాత్మక సంస్కరణలపైకూడా దృష్టి సారించనుంది. వివిధ రంగాలకుచెందిన నిపుణులు >>2

### నేడు లోక్‌సభకు పరీక్షల సవరణ బిల్లు

**న్యూఢిల్లీ,జులై 26:** దేశంలో పేపర్ లీకేజీలకు శాశ్వతంగా అడ్డుకట్ట వేయడానికి కేంద్ర ప్రభుత్వం సరికొత్త వ్యూహంతో సిద్ధమైంది. ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత విద్యా ప్రవేశ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారికి ముచ్చెమటలు పట్టించేలా కఠిన శిక్షలు విధించడానికి రూపొందించిన పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు 2026ను సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్ట >>2

# రెండేళ్ల కూటమి పాలనపై ఇంటింటి ప్రచారం



నేటి నుంచి 45 రోజులు విస్తృత కార్యక్రమం

ప్రభుత్వ విజయాలు, హామీల అమలుపై ప్రజలకు నివేదన

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

నేతలకు దిశానిర్దేశం చేసిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై 26, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మళ్లీ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని టీడీపీ జాతీయ అధ్యక్షుడు,ఏపీ సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేసారు.అలాగని కార్యకర్తలు,నేతలు ఏమరుపాటుతో ఉండవద్దు అన్నారు. రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం కొనసాగాల్సిన ఆవశ్యకతను ప్రతి ఒక్కరికీ వివరించాలి అని ఉద్ఘాటించారు. ప్రజల్లో ఉండటాన్ని ప్రతి నాయకుడు బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సోమవారం నుంచి 45 రోజుల పాటు ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టాలని పార్టీ నేతలకు సీఎం చంద్రబాబు సూచించారు. రెండేళ్ల పాలనపై చేపట్టాల్సిన ఇంటింటి ప్రచారంపై నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలపై నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. 2 ఏళ్ల పాలనపై 45 రోజుల పాటు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని టీడీపీ చేపట్టనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలూ గెలవాలని సీఎం చంద్రబాబు అన్నారు. టీడీపీ సహా కూటమి పార్టీల అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీఎం తెలిపారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ఎలాగైతే ప్రతి ఇంటికీ వెళ్లారో, ఇప్పుడు కూడా అదే విధంగా వెళ్లి మనం ఇచ్చిన హామీలను ఎలా అమలు చేస్తున్నామో చెప్పాలి. ప్రజల సందేహాలను నివృత్తి చేయాలి అని సూచించారు. పార్టీలో నాయకత్వ పటిమను పెంచుకోవాల్సిన ఆవశ్యకతను చంద్రబాబు నొక్కిచెప్పారు. "నాకు కావాల్సింది అనుచరులు కాదు, పార్టీకి నాయకులు కావాలి. సమస్యలకు పరిష్కారం చూపే నైపుణ్యాలను అలవర్చుకోవాలి. కష్టంతో కాకుండా ఇష్టంతో పనిచేస్తూ ప్రజలు, కార్యకర్తలతో సన్నిహితంగా మెలగాలి అని ఆయన హితవు పలికారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ కూటమి అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆదేశించారు.గొడ్డలి పార్టీవిధానాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని చంద్రబాబు కోరారు. ఘోర ఓటమి చవి చూసినా ఆ పార్టీ ఇప్పటికీ సమాజంలో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తోంది. వారి >>2

# ఎల్‌నినోను ఎదుర్కొందాం



సమగ్ర కార్యాచరణ అమలు

ప్రత్యామ్నాయ పంటలు, అత్యవసర విత్తన ప్రణాళిక

రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ, జులై 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల ప్రభావంతో వర్షపాతం లోటు కొనసాగుతున్న నేపథ్యంలో ఎల్‌నినో పరిస్థితులను నిరంతరం నిశితంగా పర్యవేక్షిస్తూ రైతుల పంటలను రక్షించేందుకు సమగ్ర కార్యాచరణ అమలు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. పంటల రక్షణ, నేలలో తేమ సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటల సాగు, అత్యవసర విత్తనాల లభ్యత, వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయ విధానాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయ, అనుబంధ శాఖల క్షేత్రస్థాయి అధికారులతో ఆదివారం వెబినార్ సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు పలు కీలకఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నైరుతి రుతుపవనాల కాలంలో జూన్ 1వ తేదీ నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం గణనీయంగా లోటుగా నమోదైందన్నారు. సీజన్ సాధారణ వర్షపాతం 580.1మి.మీ.కాగా,ప్రస్తుతం సాధారణంగా 225.7మి.మీ. వర్షపాతం నమోదవ్వాల్సి ఉందని, అయితే కేవలం 104.5 మి.మీ. మాత్రమే నమోదై 53.7శాతం లోటు ఏర్పడిందని వివరించారు. మొత్తం 28 జిల్లాల్లో 21 జిల్లాలు వర్షపాతం లోటు కేటగిరీలో ఉన్నాయని తెలిపారు. పశ్చిమ గోదావరి, అన్నమయ్య, తూర్పుగోదావరి, విశాఖపట్నం, చిత్తూరు, ప్రకాశం జిల్లాలు కలిపి ఆరు జిల్లాలు తీవ్ర వర్షపాతం లోటు కేటగిరీలో ఉన్నాయని, నెల్లూరు జిల్లాలో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదైందని చెప్పారు. మండల స్థాయిలో 249 మండలాలు తీవ్ర వర్షపాతం లోటులో,359 మండలాలు వర్షపాతం లోటులో ఉండగా, కేవలం రెండు మండలాల్లో మాత్రమేఅత్యధిక వర్షపాతం >>2

# మడ అడవులు మొదటి రక్షణ కవచం



పర్యావరణ మార్పుల నుంచి ప్రజలను కాపాడుతాయి: డి.సిఎం పవన్

**విజయవాడ,జులై26,ప్రభాతవార్తప్రతినిధి:** మానవాళికి మడ అడవులు మొదటి రక్షణ కవచమని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అసాధారణ పర్యావరణ మార్పుల నుంచి తీర ప్రాంత ప్రజలను అవి కాపాడతాయని పేర్కొంది. తుపానులు, పెనుగాలుల ఉధృతి, సముద్ర కోత వంటి తీవ్రమైన పరిస్థితుల నుంచి రక్షిస్తాయని తెలిపింది. మడ అడవుల పర్యావరణ వ్యవస్థ పరిరక్షణ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా వాటి ప్రాధాన్యం, ఆవశ్యకతపై ఎక్స్ వేదికగా ఏపీ డిప్యూటీ సీఎంవో కార్యాలయం పోస్టు పెట్టింది. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 7,000 ఎకరాల మడ అడవులను పునరుద్ధరించి, అభివృద్ధి చేసినట్లు వెల్లడించింది. మానవాళికి ప్రకృతి ప్రసాదించిన గొప్ప వరాలలో మడ అడవులు ఒకటి. అవి ఆంధ్రప్రదేశ్ సముద్ర తీరానికి సంరక్షకులు. రాష్ట్రంలో 1,053 కిలో మీటర్ల మేర సముద్ర తీర ప్రాంతం వెంబడి అసా ధారణ పర్యావరణ పరిస్థితుల నుంచి రక్షిస్తు న్నాయి. ముఖ్యంగా తుపానులు, పెనుగాలుల ఉధృతి, సముద్ర కోత, తీవ్రమైన వాతావరణ మా ర్పుల నుంచి తీరప్రాంత ప్రజల జీవనాధారాలను కాపాడుతూ మనకు మొదటి రక్షణ కవచంగా పని చేస్తాయి. ఇవి గొప్ప సముద్ర జీవ వైవిధ్యాన్ని పోషిస్తాయి. మన తీరప్రాంత సమాజాలకు జీవ నాధారాన్ని అందిస్తాయి. మడ అడవులను రక్షిచ డమంటే కేవలం అడవులను సంరక్షించడం మా త్రమే కాదు అది ప్రాణాలను కాపాడటం, పర్యా వరణ భద్రతను బలోపేతం చేయడం, జీవనాధారాలను సురక్షితం చేయడం.ఆంధ్రప్రదేశ్ మహా హరిత గోడ ద్వారా మడ అడవుల సంరక్షణపై మా నిబద్ధత ఆచరణలో ప్రతిఫలిస్తోంది. గత రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 7,000 ఎకరాల మడ అడవులను పునరుద్ధరించి, అభి వృద్ధి చేశాం.వాతావరణ మార్పుల >>2



కొండకర్ల ఆవలో సుందర దృశ్యం

# పరిరక్షణ ప్రాంతంగా కొండకర్ల ఆవ

ప్రజా ప్రయోజనాలు దెబ్బ తినకుండా చిత్తడి నేలల సంరక్షణ చర్యలు: డి.సిఎం పవన్

**విజయవాడ,జులై26, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా చిత్తడి నేలల గుర్తింపు, పరిరక్షణ చర్యలను వేగవంతం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీపర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా చిత్తడి నేలల సంరక్షణను బాధ్యతగా స్వీకరించి, వాటి పరిరక్షణకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. అనకాపల్లి జిల్లాలోని కొండకర్ల ఆవను పరిరక్షణ నిల్వ (కన్జర్వేషన్ రిజర్వ్) ప్రాంతంగా గుర్తించే ప్రక్రియలో ముందడుగు వేసినట్టు పేర్కొన్నారు. జీవ వైవిధ్యానికి నిలయమైన కొండకర్ల ఆవను సమగ్రంగా సర్వేచేసి, అక్కడ ఎకోటూరిజం అభివృద్ధికి ఉన్న >>2



## తిరుపతి కార్పొరేషన్ ఎన్నికలకు బ్రేక్

గ్రేటర్ దిశగా అడుగులకు సానుకూలత

**తిరుపతి, జులై26ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోనే ఎంతో కీలకమైన ప్రాధాన్యత వున్న తిరుపతి నగరపాలకసంస్థ కౌన్సిల్ ఎన్నికలకు బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఎన్నికలు నిర్వహణకు సంబంధించి అవసరమైన డివిజన్ల ఏర్పాటు పూర్తికాకపోవడం, ఇప్పటికే ఉన్న డివిజన్ల విభజన సక్రమంగా లేదనే అంశంపై హైకోర్టులో పిల్ దాఖలైంది. దీన్ని విచారణకు చేపట్టిన న్యాయస్థానం ఈ మేరకు నగర పాలక సంస్థ ఎన్నికల నిర్వహణకు విముఖత చూపినట్లు తెలుస్తోంది. గత ఏప్రిల్ నెలలోనే తిరుపతి తొలి మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ పదవీకాలం ముగిసిన విషయం విదితమే. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన సాగుతోంది. 2020లో తిరుపతి మున్సిపాల్టీని కార్పొరేషన్‌గా ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసింది. 2021లో తిరుపతి నగరపాలకసంస్థ కౌన్సిల్‌కు 50 డివిజన్లుగా విభజించి ఎన్నికలు జరిపించింది. ఆ ఎన్నికల్లో అప్పటి >>2

## వాయుగుండం నేడు తీరం దాటే అవకాశం

**విజయవాడ.జులై26,ప్రభాతవార్తప్రతినిధి:** వాయవ్య బంగాళాఖాతంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. "రాగల 24 గంటల్లో తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉంది. సోమవారం పారాదీప్ సాగర్ ద్వీపాల మధ్య తీరం దాటే అవకాశం. ఉత్తరాంధ్ర తీరం వెంబడి గంటకు 55 నుంచి 65 కి.మీ. వేగంతో బలమైన ఈదురుగాలులు. తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వాయుగుండంతో సముద్రం అలజడిగా ఉంటుంది. బుధవారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదు. 7 మీటర్ల కంటే తక్కువ వెడల్పు ఉన్న పడవల వినియోగం సురక్షితం కాదు. మత్స్యకారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి" అని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. వాయువ్య బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఉత్తర ఒడిశాపశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాలపై నిన్న ఏర్పడిన అల్పపీడనం కాస్తా ఆదివారానికి వాయుగుండంగా బలపడిందని ఏపీ >>2

# విదేశీ ఉద్యోగాల మాయాజాలం



ఆదివారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ ప్రసాద్

నూజివీడులో మోసగాళ్ల ముఠా గుట్టురట్టు

కెనడా, యూకె, పోలండ్, దుబాయ్‌లో ఉద్యోగాలంటూ యువతకు గాలం

వీసా, వర్క్ పర్మిట్ పేరుతో లక్షల్లో వసూళ్లు

బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి పోలీసులు

కీలక పత్రాలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం, ముఠా దందాపై డీఎస్పీ ప్రసాద్ లోతైన దర్యాప్తు

**నూజివీడు, జులై 26 ప్రభాతవార్త:** విదేశాల్లో ఉద్యోగం ఇప్పిస్తామని ఆశ చూపించి నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న ముఠా గుట్టును ఏలూరు జిల్లా నూజివీడు డీఎస్పీ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు గుట్టురట్టు చేశారు.కెనడా, యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే), పోలాండ్, దుబాయ్ తదితర దేశాల్లో నెలకు అధిక వేతనాలతో ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రచారం చేస్తూ పలువురు యువకుల నుంచి రూ. కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నూజివీడు పట్టణంలోని రూరల్ సర్కిల్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం డీఎస్పీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూజివీడు డి.ఎస్.పి కే వివిఎన్‌వి ప్రసాద్ మాట్లాడుతూ నూజివీడు పట్టణంలోని నెహ్రూపేటకు చెందిన రాచప్రోలు ఫణి సుందర్ ఇచ్చిన ఫిర్యాదుతో నకిలీ కన్సల్టెన్సీల గుట్టురట్టైనట్లు డిఎస్‌పి తెలిపారు. నూజివీడుకు చెందిన కంచల డానియల్, హైదరాబాదుకు చెందిన వివేక్ రాజ్ లు యూకేలో ఉద్యోగ వీసా ఇప్పిస్తామని నమ్మించి బాధితుడి నుండి 14.45 లక్షల రూపాయలు వసూళ్లు చేసినట్లు బాధితుడు ఫణి సుందర్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. తనకు వీసా పంపడంతో నమ్మి యూకే వెళ్లేందుకు టికెట్ బుక్ చేసుకుని ఆన్‌లైన్‌లో చెక్ చేయగా ఫేక్ వీసా విషయం బయటపడినట్లు బాధితుడు తెలిపార న్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన 48 గంటలలో నిందితులను అరెస్టు చేసి విచారించినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా, ఇతర దేశాలలో ఉన్న భారతీయులు సుమారు 42 మంది యూకే, కెనడా, లక్సంబర్గ్ దేశాలకు వర్కింగ్ వీసాలు ఇప్పిస్తామని అమాయకులను నమ్మించి 6.50 కోట్ల రూపాయలు డబ్బులు వసూలు వసూలు చేసిన ముఠా గుట్టురట్టైనట్లు చెప్పారు. నిందితుల వద్ద నుండి నేరానికి ఉపయోగించిన రెండు లాప్టాప్స్, మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.యువతను సోషల్ మీడియా ప్రకటనలు, వాట్సాప్ గ్రూపులు, పరిచయస్తుల ద్వారా సంప్రదించిన నిందితులు, తమకు విదేశీ కంపెనీలతో నేరుగా ఒప్పందాలు ఉన్నాయని నమ్మించారు. వీసా, వర్క్ పర్మిట్, విమాన టికెట్, మెడికల్ టెస్ట్, ఇన్సూరెన్స్ తదితర పేర్లతో విడతల వారీగా డబ్బులు వసూలు చేసినట్లు తెలుస్తోంది. డబ్బులు చెల్లించిన వారికి నకిలీ వీసాలు, నకిలీ అపాయింట్‌మెంట్ లేఖలు, ట్రావెల్ షెడ్యూల్లు పంపించి మరింత నమ్మకం కల్పించారు. ప్రయాణ తేదీ సమీపించిన తర్వాత వివిధ కారణాలు చెబుతూ వాయిదా వేస్తూ చివరకు ఫోన్లు స్విచ్ఛాఫ్ చేయడం, కార్యాలయాలను మూసివేయడంతో బాధితులకు >>2

27-7pg2exHMNWJQE_27-7pg2exHMNWJQE.qxd 27/Jul/26 12:04 AM Page 1





కార్గిల్ విజయ్‌దివస్ సందర్భంగా ఆదివారం వారణాసిలోని విశ్వనాథ్‌దామ్ వద్ద నివాళులర్పిస్తున్న ప్రజలు

# పరీక్షా సంస్కరణలు ఆరంభం

>> ఇందులో సభ్యులుగా ఉన్నారు. టాస్క్‌ఫోర్స్‌లో మాజీ ఇస్రో చైర్మన్ ఎస్. సోమనాథ్, మాజీ ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ తపన్ డేకా, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ వి. కామకోటి, మాజీ విద్యాశాఖ కార్యదర్శి అనితా కర్వాల్, లాజిస్టిక్స్ నిపుణుడు అమృత్ లాల్ మీనా సభ్యులుగా ఉన్నారు. నందన్ నీలేకని ఈ గవర్నెన్స్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకుడిగా పట్టణ పాలనలో సాంకేతికత వినియోగాన్ని విస్తరించడంలో కీలక పాత్ర పోషించారు.

పట్టణ స్థానిక సంస్థలకు మెరుగైన సేవలు అందించే డిజిటల్ వేదికలను అభివృద్ధి చేయడంలో ఆయన విశేష కృషి చేశారు. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ యుఐడిఎఐతొలి చైర్మన్‌గా ఆధార్ వ్యవస్థ రూపకల్పనలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. మరోవైపు, ఆయన సహ వ్యవస్థాపకుడిగా ఉన్న ఎక్‌స్టెప్ ఫౌండేషన్ ద్వారా దేశవ్యాప్తంగా కోట్లాది మంది చిన్నారుల్లో ప్రాథమిక అక్షరాస్యత, గణిత నైపుణ్యాలను పెంపొందించేందుకు డిజిటల్ వేదికలను అభివృద్ధి చేస్తున్నారు.ఐఐటీ బాంబే నుంచి బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసిన నందన్ నీలేకని, దేశానికి చేసిన సేవలకు గాను పద్మభూషణ్‌పాటు అంతర్జాతీయ స్థాయిలో జోసెఫ్ షుంపీటర్ ప్రైజ్ సహా పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకున్నారు.

# పరీక్షల సవరణ బిల్లు

>> నుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లు సైతం పూర్తయ్యాయి. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఈ సవరణ బిల్లును లోక్‌సభ ముందుకు తీసుకురానున్నారు. ఈ మేరకు ఈ బిల్లు ముసాయిదాను ఎంపీలకు కూడా పంపిణీ చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసిన కొన్ని గంటల్లోనే ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి. 2024 నాటి చట్టాన్ని మరింత బలోపేతం చేస్తూ ఈ నూతన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం సిద్ధం చేసింది. దేశవ్యాప్తంగా ఇటీవల వెలుగుచూసిన వివిధ పోటీ పరీక్షల పేపర్ లీకేజీ ఉదంతాల నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ సారథ్యంలో లక్షలాదిమంది విద్యార్థులు ఢిల్లీ జంతర్ మంతర్ లో నిరసనలు చేపట్టడం, వారి డిమాండ్లకు అనుగుణంగా ఈ సవరణలు అవసరమని ప్రభుత్వం భావించింది. ఈ చర్యలను వేగవంతం చేసింది. ఈ సవరణ బిల్లు ప్రకారం పరీక్షల్లో అక్రమాలకు లేదా మాల్ ప్రాక్టీస్ లకు పాల్పడే వ్యక్తులకు విధించే జైలు శిక్షను అయిదు నుంచి పదేళ్లకు పెంచాలని కేంద్రం ప్రతిపాదించింది. ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం ఈ శిక్ష మూడేళ్ల నుంచి అయిదేళ్లుగా మాత్రమే. దీంతో పాటు వ్యక్తిగతంగా విధించే గరిష్ఠ జరిమానా పరిమితిని కూడా రూ. 10 లక్షల నుండి ఏకంగా రూ. 50 లక్షల వరకు పెంచడం ద్వారా పరీక్షల మాఫియాపై ఉక్కుపాదం మోపనున్నారు. పరీక్షలను నిర్వహించే సర్వీస్ ప్రొవైడర్ల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా కూడా కఠిన చర్యలు ప్రతిపాదించింది కేంద్రం. పరీక్షలను సక్రమంగా నిర్వహణలో విఫలమైతే విధించే గరిష్ఠ జరిమానాను రూ. కోటి నుంచి అయిదు కోట్ల రూపాయలకు పెంచింది. పరీక్షల నిర్వహణ నుండి సంబంధిత ప్రైవేటు ఏజెన్సీలు లేదా అనుబంధ సంస్థలను నిషేధించే బ్లాక్‌లిస్ట్ కాలాన్ని నాలుగు నుండి ఎనిమిది సంవత్సరాలకు రెట్టింపు చేసింది. ఈ సంస్థలకు చెందిన డైరెక్టర్ల స్థాయి వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తప్పులకు పాల్పడితే వారికి కనీస జైలు శిక్షను మూడేళ్ల నుంచి అయిదేళ్లకు పెంచారు. వీరికి విధించే వ్యక్తిగత జరిమానాను కూడా రూ. కోటి నుండి అయిదు కోట్ల రూపాయల వరకు పెంచుతున్నారు. ముఖ్యంగా వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే ముఠాలకు కనీస శిక్షను ఏడేళ్లకు పెంచడం, జరిమానాను రూ. 10 కోట్లుగాకొనసాగించాలని ప్రతిపాదించారు.

# ఇంటింటి ప్రచారం

>>విధ్వంసకర విధానాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలి. యువతను వారు ఏ విధంగా నిర్వీర్యం చేశారో, యువత భవిత కోసం కూటమి ప్రభుత్వం ఏం చేస్తుందో ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి అని ఆయన అన్నారు. ప్రజలతో నిరంతరం మమేకమైతేనే ప్రతిపక్ష కుట్రలను ఎండగట్టగలమని స్పష్టం చేశారు.గత ఎన్నికల్లో ప్రజలు కూటమికి చారిత్రాత్మక విజయాన్ని అందించారని గుర్తు చేశారు. 94 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్లతో విజయం సాధించామని, గత ప్రభుత్వ విధానాల కారణంగానే అప్పటి అధికార పార్టీ 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితమైందని వ్యాఖ్యానించారు. టీడీపీతోపాటు కూటమి పార్టీల సమిష్టి పోరాటం, ఎన్నికల వ్యూహాల ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందన్నారు. ప్రస్తుతం ప్రజలకు ఉపయోగపడేలా పాలన సాగిస్తున్నామని, ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి నాయకుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బూత్ కన్వీనర్లు, పార్టీ కమిటీలు, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, కష్టంతో కాకుండా ఇష్టంతో పని చేస్తూ ప్రజలు, కార్యకర్తలతో ఎప్పుడూ సన్నిహితంగా ఉండాలని సూచించారు. "అనుచరులు కాదు, పార్టీకి నాయకులు కావాలి"అని చంద్రబాబు స్పష్టం చేశారు. సమస్యలకు పరిష్కారం చూపే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునేలా వ్యవహరించాలని నేతలకు సూచించారు. ఎన్నికల సమయంలో హామీలతో ఇంటింటికి వెళ్లినట్లే, ఇప్పుడు కూడా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలు, సంక్షేమ పథకాల గురించి వివరించాలని చెప్పారు. ప్రజలకు ఏవైనా సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేస్తూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను స్పష్టంగా తెలియజేయాలని సూచించారు.మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ శ్రేణులంతా అవుట్‌రీచ్ కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందనే నమ్మకం ఉన్నప్పటికీ, ఏమరుపాటు వద్దని, ప్రజలకు నచ్చని పనులకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. యువత సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, గొడ్డలి పార్టీఖ విధానాల వల్ల యువత ఎలా నష్టపోయిందనే అంశాలను కూడావివరించాలని సూచించారు. కేవలం డబ్బుతో ప్రజల ఆదరణ పొందలేమని, ప్రజల మధ్య నిరంతరం ఉంటూ ప్రత్యర్థి పార్టీ విధానాలను ఎండగట్టాలని అన్నారు.

గొడ్డలి పార్టీ ఇప్పటికీ సమాజంలో విభేదాలు సృష్టించే ప్రయత్నం చేస్తోందని విమర్శించిన చంద్రబాబు, ప్రజలతో నిరంతరమమేకమైతే అలాంటి కుట్రలను సమ ర్థంగా తిప్పికొట్టవచ్చని పేర్కొన్నారు. అగ్రస్థాయి నాయకుల నుంచి క్షేత్రస్థాయి కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ ప్రజల్లో ఉండటాన్ని బాధ్యతగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# పరిరక్షణ ప్రాంతంగా కొండకర్ల ఆవ

>>అవకాశాలను పరిశీలించాలని సూచించారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972 ప్రకారం కొండకర్ల ఆవ చిత్తడి నేలను కన్జర్వేషన్ రిజర్వ్‌గా ప్రకటించేందుకు అవసరమైన నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ జారీ చేసేందుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. అటవీశాఖ ప్రతిపాదనలకు జలవనరుల శాఖ కూడా ఆమోదం తెలిపింది. సాగునీరు, జలాశయ నిర్వహణ, హైడ్రాలిక్ వ్యవస్థలు మరియు ఇతర ప్రజాప్రయోజన కార్యక్రమాలకు ఎటువంటి భంగం కలగకుండా తగిన రక్షణ చర్యలతో ఈ అనుమతి మంజూరైంది.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ శాస్త్రీయ అధ్యయనాలు మరియు క్షేత్రస్థాయి పరిశీలనల ఆధారంగా రాష్ట్రంలో 950 చిత్తడి నేలలను గుర్తించాం. వాటిని నోటిఫై చేయాల్సిన అవసరం ఉంది. తొలి దశలో 16 చిత్తడి నేలల నోటిఫికేషన్ అనుమతుల ప్రక్రియ తుది దశలో ఉంది. చిత్తడి నేలలు అద్భుతమైన జీవ వైవిధ్యానికి నిలయాలని, వాటి పరిరక్షణ ద్వారా భూగర్భ జలాల పునరుద్ధరణ, వరదల నియంత్రణ, జల భద్రత, వాతావరణ మార్పుల ప్రభావాల తగ్గింపు సాధ్యమవుతుంది. అలాగే స్థానిక ప్రజల జీవనోపాధుల మెరుగుదలకు కూడా ఇవి దోహదపడతాయి. అందువల్ల చిత్తడి నేలల పరిరక్షణను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణిస్తోంది. అర్హత కలిగిన అన్ని చిత్తడి నేలలను నోటిఫై చేసే ప్రక్రియను సంబంధిత శాఖల సమన్వయంతో వేగవంతం చేయాలి. సంయుక్త సర్వేలు పూర్తి చేసి, చట్టపరమైన అనుమతులను నిర్దిష్ట కాలవ్యవధిలో పొందాలి. అదే సమయంలో ప్రజా ప్రయోజన కార్యకలాపాలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలి. చిత్తడి నేలలపై జరుగుతున్న ఆక్రమణలు, విధ్వంసక చర్యల పట్ల కఠినంగా వ్యవహరిం చాలి. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో చిత్తడి నేలల పరిరక్షణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోంది. కొండకర్ల ఆవ అనేక రకాల వలస. స్థానిక పక్షులకు ఆవాసంగా నిలుస్తోంది. జలవనరుల శాఖ సమన్వయంతో ఎకోటూరిజం అభివృద్ధికి ఉన్న అవకాశాలను అధ్యయనం చేసి, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాల"ని అటవీశాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు.



ఆదివారం విజయవాడలో కనకదుర్గమ్మను దర్శించుకొన్న తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఏపి స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటి స్పీకర్ రఘురామకృష్ణరాజు, సినీనటుడు మురళీమోహన్ తదితరులు

# ఎల్‌నినోను ఎదుర్కొందాం

>> నమోదైందని మంత్రి తెలిపారు. ఉత్తర కోస్తా, దక్షి ణ కోస్తా, కోస్తాంధ్ర, రాయలసీమ అనే నాలుగు వ్యవసాయ వాతావరణ మండలాలన్నీ ఇప్పటికీ "వర్షపాతం లోటు" కేటగిరీలోనే కొనసాగుతున్నాయని చెప్పారు. వర్షపాతం పరిస్థితులకు అనుగుణంగా జిల్లాస్థాయి ప్రమాద అంచనాలు, రైతులకు సూచనలు, ప్రత్యామ్నాయ విత్తనాల ప్రణాళిక మరియు దశలవారీ పంటల అత్యవసర ప్రణాళిక చర్యలను ఇప్పటికే ప్రారంభించామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అంచనా వేసిన 8,489 రైతు సేవా కేంద్రాలు మరియు 688 మండలాల్లో, 1,357 రైతు సేవా కేంద్రాలు, 168 మండలాలు అధిక ప్రమాద స్థాయిలో ఉన్నాయని వివరించారు.

**సాగు విస్తీర్ణంపై ప్రత్యేక దృష్టి:** జూలై 25 నాటికి, 12 జిల్లాల్లో సాధారణంగా సాగు కావాల్సిన విస్తీర్ణంలో 50 శాతం కంటే తక్కువ విస్తీర్ణంలోనే పంటలు సాగయ్యాయని మంత్రి తెలిపారు. అన్నమయ్య జిల్లాలో 9 శాతం, బాపట్లలో 5 శాతం, ప్రకాశంలో 15 శాతం మరియు మార్కాపురంలో 15 శాతంతో పరిస్థితి అత్యంత ప్రభావితంగా ఉందన్నారు. మరో 10 జిల్లాల్లో సాధారణ సాగు విస్తీర్ణంతో పోలిస్తే 51 శాతం నుంచి 100 శాతం మధ్య సాగు నమోదైందని చెప్పారు. శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు, కర్నూలు, పశ్చిమ గోదావరి సహా ఆరు జిల్లాల్లో సాధారణ సాగు స్థాయిని మించి సాగు నమోదైందని మంత్రి వివరించారు. అధిక ప్రమాదంలో ఉన్న 168 మండలాల్లో, సీజన్ సాధారణ విస్తీర్ణంతో పోలిస్తే 39 శాతం సాగు నమోదైందని తెలిపారు. కర్నూలు జిల్లాలోని అధిక ప్రమాద మండలాలు సాగులో ముందంజలో ఉండగా, మార్కాపురం ప్రాంతంలోని అధిక ప్రమాద మండలాలు రాష్ట్రంలో అత్యంత వెనుకబడి ఉన్నాయని చెప్పారు. సీజన్ సాధారణ పంట విస్తీర్ణం 30.84 లక్షల హెక్టార్లు కాగా, ఇప్పటివరకు మొత్తం 16.35 లక్షల హెక్టార్లలో పంటలు సాగయ్యాయని, ఇది సీజన్ సాధారణ విస్తీర్ణంలో 39 శాతం మరియు ప్రస్తుత తేదీ నాటికి సాధారణంగా ఉండాల్సిన విస్తీర్ణంలో 74 శాతమని మంత్రి తెలిపారు. జనుము/మెస్తా, వరి, సోయాబీన్ , పత్తి పంటల సాగు తులనాత్మకంగా మెరుగైన పురోగతిని చూపుతోందని, వేరుశనగ, పొద్దుతిరుగుడు, జొన్న, ఉలవ పంటల సాగు గణనీయంగా వెనుకబడి ఉందని వివరించారు. రాష్ట్రంలో ప్రధాన పంటైన వరి, సీజన్ సాధారణ సాగు విస్తీర్ణంలో 34 శాతం, సాధారణంగా ఉండాల్సిన విస్తీర్ణంలో 79 శాతంగా నమోదైందని మంత్రి తెలిపారు.

**పీఎండీఎస్ ద్వారా రైతులకు విస్తృత సూచనలు..**

రైతు సాధికార సంస్థ–పీఎండీఎస్ కింద 23 లక్షల మంది రైతులు, 25 లక్షల ఎకరాల లక్ష్యానికి గాను, ఇప్పటివరకు 14.82 లక్షల మంది రైతులు అంటే 67 శాతం, 16.67 లక్షల ఎకరాలు అంటే 64 శాతం లక్ష్యాన్ని సాధించామని మంత్రి తెలిపారు. పెల్లెటైజ్డ్ పీఎండీఎస్ కింద 4.19 లక్షల మంది రైతులు అంటే 28 శాతం, 4.20 లక్షల ఎకరాలు అంటే 25 శాతం పురోగతి నమోదైందన్నారు. అంతరకృషి, ఆకులపై ఎరువుల పిచికారీ, నేలలో తేమ సంరక్షణ, పంట పొలాల సరిహద్దుల్లో పంటల సాగుకు సంబంధించి రైతులకు 1.68 కోట్ల సూచనలు జారీ చేశామని మంత్రి తెలిపారు. కందులు, పెసలు, కొర్రలు, మినుములు, నువ్వులకు సంబంధించిన 14,078 క్వింటాళ్ల అత్యవసర ప్రత్యామ్నాయ విత్తనాలను ఏపీ స్టేట్ సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా సిద్ధం చేశామని చెప్పారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధనా కేంద్రాలు, కృషి విజ్ఞాన కేంద్రాల్లో కూడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వరి పంట నుంచి ఇతర పంటలకు మార్పిడి చేయడానికి నిర్దేశించిన 1.29 లక్షల హెక్టార్ల లక్ష్యానికి గాను, ఇప్పటివరకు 11,422 హెక్టార్లు అంటే 9 శాతం మాత్రమే సాధించామని మంత్రి తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల సాగును మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

**అత్యవసర విత్తన ప్రణాళిక అమలు చేయాలి..**

మొదటి దశలో జూలై 31 నాటికి ప్రధానంగా అనంతపురం, కర్నూలు, మార్కాపురం ప్రాంతాల్లోని 1.78 లక్షల హెక్టార్లకు 26,950 క్వింటాళ్ల విత్తనాలు అవసరమని మంత్రి తెలిపారు. రెండో దశలో ఆగస్టు 15 నాటికి 21 జిల్లాల్లోని 429 మండలాల్లో 4.78 లక్షల హెక్టార్లకు అదనంగా 95,838 క్వింటాళ్ల విత్తనాలు అవసరమని చెప్పారు. అవసరమైన విత్తనాలను సకాలంలో రైతులకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.అన్ని జిల్లాలు, మండలాలు, రైతు సేవా కేంద్రాల్లో మిషన్ విధానంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ రాష్ట్ర ఎల్‌నినో పంట రక్షణ మిషన్‌ను ప్రారంభించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, డైరెక్టర్ మంజీర్ జిలాని, రైతు సాధికారిక సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, 28 జిల్లాల డీఏవోలు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పట్టణాల్లో వరద నియంత్రణకు 'సిటీ ఫ్లడ్ అలర్ట్'

## ప్రత్యేక వ్యవస్థను రూపొందించిన ఆర్టీజీఎస్

**విజయవాడ,జులై 26,ప్రభాతవార్తప్రతినిధి:**పట్టణాల్లో వరద నియంత్రణకు "సిటీ ఫ్లడ్ అలర్ట్"ను అమలు చేయాలని ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఆర్టీజీఎస్ రూపొందించిన ఈ ప్రత్యేక వ్యవస్థను విజయవాడ నగరంలో తొలుత అమలు చేయనున్నది. ఈ వ్యవస్థ ముందస్తు విపత్తు నిర్వహణకు, పట్టణాల వాతావరణానుకూల సామర్థ్య పెంపునకు కీలకంగా పనిచేస్తుంది. బుడమేరు విజయవాడ నగరానికి నిత్యం పొంచి ఉన్న వరదముప్పు. ఎప్పుడు ఆకస్మిక వరదలతో నగరంపై విరుచుకుపడుతుందో తెలీని ప్రమాదకరమైన వాగు బుడమేరు. వరద ముప్పు నుంచి విజయవాడ నగరానికి శాశ్వత అడ్డుకట్ట వేయడానికి ప్రభుత్వం పలురకాల ప్రయత్నాలు చేస్తోంది.

ఈ నగరమే కాదు ఇప్పుడు మారుతున్న వాతారవణ మార్పుల ప్రభావంతో పట్టణ ప్రాంతాల్లో వరదల ముప్పు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో విపత్తులు సంభవించే ముందే వాటిని అంచనా వేసి, ముందస్తు చర్యలు చేపట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం"సిటీ ఫ్లడ్ అలర్ట్" అనే సాంకేతిక వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది. రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ అభివృద్ధి చేసిన ఈ సాంకేతిక వ్యవస్థను పట్టణ వరదలను ముందుగానే గుర్తించి, సంబంధిత యంత్రాంగాన్ని అధికారులను అప్రమత్తం చేస్తూ సమయానుకూల చర్యలు చేపట్టడానికి దోహదపడుతుంది. ఆర్టీజీఎస్‌లోని అవేర్ విభాగం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ)తో కలిసి, ఐఐటీ గాంధీనగర్ నిపుణుల సహకారంతో ఈ సిటీ ఫ్లడ్ అలెర్ట్ వ్యవస్థను రూపొందించింది.

## నేడు తీరం దాటే అవకాశం

>>విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. రేపు ఉదయం లేదా మధ్యాహ్నానికి పారాదీప్‌సాగర్ ద్వీపాల మధ్య ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాలను దాటే అవకాశం ఉందన్నారు.

# విదేశీ ఉద్యోగాల మాయాజాలం

>> అనుమానం వచ్చింది. దీంతో వారు పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. వారి వద్ద నుంచి మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన పత్రాలు, నకిలీ వీసాలు, నకిలీ ఉద్యోగ నియామక పత్రాలు, పాస్‌పోర్టుల జిరాక్స్ ప్రతులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ ముఠా జిల్లాలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే తరహా మోసాలకు పాల్పడిందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తూ, విదేశీ ఉద్యోగాల పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే సంబంధిత సంస్థకు ప్రభుత్వ అనుమ తులు ఉన్నాయా? విదేశీ నియామకాల కోసం చట్టబద్ధమైన లైసెన్స్ ఉందా?అనే విషయాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచిం చారు. తప్పుడు హామీలను నమ్మి ముందస్తుగా డబ్బులు చెల్లించవద్దని హెచ్చరించారు. ఈ కేసుకు సంబంధించి చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సైలు, కానిస్టేబుల్స్ కు ఉన్నతాధికారుల ఆదేశంతో క్యాష్ రివార్డులు అందించారు. ఈ సమావేశంలో నూజివీడు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఐ వీ నాగేంద్ర కుమార్, పట్టణ ఎస్సైలు కే నాగేశ్వరరావు, లక్ష్మణ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# మడ అడవులు మొదటి రక్షణ కవచం

>> చేయడానికి, మన తీరప్రాంత సమాజాలను కాపాడటానికి మా సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తాం. 202627 సంవత్సరంలో మరో 4,000 ఎకరాలను పునరుద్ధరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మనల్ని రక్షించే అడవులను మనం కాపాడుకుందాం. పునరుద్ధరించిన ప్రతి మడ అడవి మన తీరప్రాంతాన్ని బలోపేతం చేస్తుంది. సంరక్షించబడిన ప్రతి మడ అడవి ప్రాణాలను, జీవనోపాధులను, భవిష్యత్తును సురక్షితం చేస్తుంది అని ఎక్స్‌లో పోస్టు పెట్టింది.

# తిరుపతి కార్పొరేషన్ ఎన్నికలకు బ్రేక్

>> అధికార వైసిపి బలమైన పార్టీగా ఉండటంతో అదికార బలం, ఇతరత్రా ప్రోద్భలాలతో 50 డివిజన్లలో 48 డివిజన్లను ఏకగ్రీవంగా మరికొన్ని ఎన్నికల్లో పలు రకాలుగా సునాయాసంగా గెలుచుకుని తొలి కార్పొరేషన్‌లో పాగా వేసింది. తిరుపతి నగరపాలకసంస్థలో తొలి కౌన్సిల్‌లో మేయర్ కూడా వైసిపి అభ్యర్థి కావడంతో ప్రత్యేకత సంతరించుకుంది. 2026లో పదవీకాలం ముగియడానికి ముందే 2025లో తిరుపతి నగర పాలకసంస్థను గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌గా మార్పుకు ప్రతిపాదనలు చేశారు. అప్పట్లోనే కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదించారు. ఆ ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపారు. అయితే గ్రేటర్ తిరుపతి కావడానికి 10లక్షలు జనాభా అవసరం. ఇప్పటికే తిరుపతిలో 2.50లక్షల వరకు ఓటర్లు ఉండగా ఐదులక్షలవరకు జనాభా ఉన్నారు. మరో 5లక్షలు జనాభా అవసరం కావడంతో తిరుపతికి పరిసరాల్లోని మండలాలు, గ్రామ పంచాయతీలను విలీనం చేస్తూ కౌన్సిల్ తీర్మానం చేసి ఆమోదించింది. అయితే ఈ ఫైల్ ప్రభుత్వం వద్ద ఉంది. దానికి అనుమతిలభిస్తే ఆ తరువాత పంచాయతీలు విలీనం చేస్తే గ్రేటర్ తిరుపతిగా ఆవిర్భవిస్తుంది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు సిద్దమవుతుండటంతో డివిజన్లపై కొందరు కోర్టు మెట్లెక్కారు.న్యాయస్థానం దీనిపై స్టే విధించింది. డివిజన్ల నిర్మాణం,ఏర్పాటు పూర్తిస్థాయిలో చేసిన తరువాత ఎన్నికలు నిర్వహించాలని, అప్పటివరకు నిర్వహించరాదని బ్రేక్‌వేసింది. ఈ ఆదేశాలతో తిరుపతి నగరపాలక సంస్థ కౌన్సిల్ ఎన్నికలు లేనట్లేనని తిరుపతి వాసుల్లో చర్చ మొదలైంది.

# ఒబిసిల సాధికారతే బిజెపి లక్ష్యం: మాధవ్

**విజయవాడ, జులై 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని మోర్చాల్లో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా అత్యంత కీలకమైన బాధ్యతను నిర్వహిస్తోందని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. విజయవాడలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రంగుల గోపి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన ఓబీసీ మోర్చా రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులను అభినందించిన పీవీఎన్ మాధవ్, రాష్ట్రంలోని అన్ని బీసీ కులాలను ఒకే వేదికపైకి తీసుకురావడంతో పాటు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రతి బీసీ కుటుంబానికి చేరవేయాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం బీసీల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటి ప్రయోజనాలు చివరి లబ్ధిదారునికి చేరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. వివిధ బీసీ వర్గాల సంప్రదాయ వృత్తులకు గౌరవం దక్కేలా, ఆయా వర్గాల కులదేవతలు, మహనీయులను స్మరించుకునే కార్యక్రమాలను నిర్వహించాలని మాధవ్ సూచించారు. సమాజంతో మరింత అనుబంధాన్ని పెంపొందించేలా ఓబీసీ మోర్చా కార్యాచరణ ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. బీసీ, బడుగు, బలహీన వర్గాలతో కలిసి పనిచేస్తూ పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు విజయ్ కుమార్, బండి ఆనంద్, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బలివాడ శివకుమార్ పట్నాయక్, జోనల్ ఇన్‌చార్జులు, రాష్ట్ర పదాధికారులు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుమలలో ప్రయాణీకుల సౌకర్యాలపై ఎండి కృష్ణబాబు పరిశీలన

**తిరుమల,జులై 26ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకు వస్తున్న యాత్రికుల రద్దీతో బాటు ఆర్టీసి బస్టాండ్‌లో సౌకర్యాలపై ఆ సంస్థ ఎండి కృష్ణబాబు ఆదివారం సాయంత్రం ఆరా తీశారు. బస్టాండ్‌లో ప్రయాణీకులకు ఉన్న సదుపాయాలు, బస్సుల వేళలు, నడుపుతున్న విధానంపై ప్రత్యేకంగా పరిశీలన చేశారు. ఇటీవల వార్త దినపత్రికలో వెలువడిన బస్టాండ్‌లో సౌకర్యాలు ఏదీ అనే కథనంపై ఆయన స్పందించారు.తిరుమలలోని ఆర్టీసి బస్‌స్టేషన్‌ను సందర్శించి, ప్రయాణికులకు అందుతున్న రవాణా సౌకర్యాలను పరిశీలించారు.బస్‌స్టేషన్‌లోని ప్రయాణికుల రద్దీ, బస్సుల రాకపోకలు, ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు, బస్సుల నిర్వహణ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బస్సుల రాకపోకలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. బస్‌స్టేషన్‌లో పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు, ప్రయాణికుల కూర్చునే సౌకర్యం తదితర ప్రాథమిక సౌకర్యాలను నిరంతరం పర్యవేక్షి ంచాలని సూచించారు.



# దోషులకు మరణశిక్ష ఒక్కటే సరైన శిక్ష: ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని తల్లి నీలం చతుర్వేది

**నాగ్‌పూర్,జులై 26:** ఇకపై ఎలాంటి ప్రభుత్వ నిర్ణయం కూడా తన కూతురిని తిరిగి తీసుకురా లేదని కానీ న్యాయం జరుగుతుందనే తాను ఎదురు చూస్తున్నానని ఆత్మహత్య చేసుకున్న నీట్ విద్యార్థిని తల్లి తెలిపారు. నీట్ పేపర్ లీకేజీకి పాల్పడిన దోషులకు ఉరిశిక్ష మాత్రమే సరైన శిక్ష ఆ తల్లి ఆవేదనతో డిమాండ్ చేసింది. విద్యాశాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినప్పటికీ, దానివల్ల తమకేం ఒరుగుతుందని మాతృమూర్తి నీలం చతుర్వేది ప్రశ్నించారు. పేపర్ లీక్‌కు కారణమైన అసలు దోషులను ఉరితీయాలని ఆమె పట్టుబట్టారు. ఆమె కుమార్తె ఆకాంక్ష చతుర్వేది (18) ఈ ఏడాది మే 20న నాగ్‌పూర్‌లో ఆత్మహత్యకు పాల్పడింది. నీట్ పరీక్ష రద్దు కావడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆకాంక్ష, మరోసారి పరీక్ష రాసే ధైర్యం నాకు లేదని సూసైడ్ నోట్ రాసి ప్రాణాలు తీసుకుంది. తన కుమార్తె మరణంపై స్పందిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో తమకు సంతృప్తి లభించలేదని, కేవలం రాజీనామాతో బాధ్యత ముగిసిపోదని నీలం వ్యాఖ్యానించారు. విద్యార్థులు చేస్తున్న పోరాటానికి తాము మద్దతు ఇస్తున్నామని, పేపర్ లీక్‌తో లక్షలాది మంది భవిష్యత్తుతో ఆడుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని, వారికి మరణశిక్ష విధించాలని కోరారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ఆకాంక్ష కుటుంబం, నీట్ కోచింగ్ కోసం నాగ్‌పూర్ వెళ్లింది. మే 3న జరిగిన పరీక్షను ఎంతో బాగా రాశానని, 650కి పైగా మార్కులు వస్తాయని ఆకాంక్ష కుటుంబ సభ్యులకు చెప్పింది. కానీ లీకేజీ కారణంగా పరీక్ష రద్దు కావడంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. తినడం, మాట్లాడటం మానేసి డిప్రెషన్‌లోకి వెళ్లిపోయింది. ఆమె తండ్రి చిన్న కమతంలో వ్యవసాయం చేస్తూ, నాగ్‌పూర్‌లో వంటమనిషిగా పనిచేస్తూ కూతురి చదువు కోసం అప్పులు చేశారు. ప్రస్తుతం ఆయన రెండుసార్లు గుండెపోటుకు గురై, పక్షవాతంతో బాధపడుతున్నారు.

## వారం - వర్జ్యం

27-07-2026, సోమవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, పుష్యమి కార్తె
త్రయోదశి సా.4.14, మూల ఉ.10.27
వర్జ్యం: ఉ.8.40–ఉ.10.27,2)రా.9.08–రా.10.55
దు.ము.12.39–మ.1.31, 2) మ.3.14–సా.4.06
శుభసమయం : ఉ.7.00–8.00
రాహుకాలం – ఉ.7.30–9.00

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన వ్యవహారాలు విజయవంతంగా పూర్తిచేస్తారు. ఎదుటి వారికి మీ సహాయాన్ని అందిస్తారు.

**వృషభం:**వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించడం చెప్పదగినది. కోపతాపాలకు దూరంగా వుండండి.

**మిథునం:** సంతానరీత్యా సంతృప్తిని పొందుతారు. జీవితభాగస్వామి నుండి ఆస్తిలాభం పొందుతారు.సోదరులకలయిక.

**కర్కాటకం:** పలుకుబడి కలిగిన వ్యక్తుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**సింహం:**ఉద్యోగులు అదనపు బాధ్యతలు మోయాల్సి ఉంటుంది. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కన్య :** స్త్రీలతో వివాదాలు ఏర్పడకుండా జాగ్రత్తలు పాటించండి. ఆరోగ్యం, వాహనాల విషయంలో జాగ్రత్త అవసరం.

**తుల:** పెద్దల సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. శుభవార్తలు అందుకుంటారు.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వపరంగా ఆహ్వానాలు అందుతాయి.

**ధనుస్సు:** ప్రతి చిన్న విషయాన్ని స్వయంగా పరిశీలించి నిర్ధారణ చేసుకోవడం చెప్పదగినది. ఇంటర్వ్యూలలో పాల్గొంటారు.

**మకరం:** అప్పు చేయడం, అప్పు ఇవ్వడం రెండూ చేయకండి. సేవా కార్యక్రమాలు నిర్విఘ్నంగా పూర్తిచేస్తారు.

**కుంభం:** అవకాశాలు అంచులవరకూ వచ్చి చేజారిపోకుండా జాగ్రత్తలు పాటించండి. స్థలాలు కొనుగోలు చేస్తారు.

**మీనం:** దైవ సంబంధిత కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఓర్పు, నేర్పు, నైపుణ్యం అవసరమవుతాయి.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

27-7Pg3exHMNWJQE_27-7Pg3exHMNWJQE.qxd 26/Jul/26 10:55 PM Page 1



# ప్రజాబంధు ప్రగడ కోటయ్యకు సిఎం చంద్రబాబు నివాళి



**విజయవాడ, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఎంపి, చేనేత కార్మికుల హక్కుల కోసం పోరాడిన ప్రగడ కోటయ్య తెలుగుజాతికి గర్వకారణమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రగడ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిఎం చంద్రబాబు నివాళి అర్పించారు. కోట్లాది మంది చేనేత కార్మికులకు కోటయ్య ఆరాధ్యుడన్నారు. ఆయనను అందరు ప్రజా బంధువుగా గౌరవిస్తారన్నారు. గుంటూరు జిల్లా నిడుబ్రోలు గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన కోటయ్య చేనేత రంగానికి హితామహుడని శ్లాఘించారు. ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని సిఎం తెలిపారు.

**చేనేత పితామహుడుకు మంత్రి లోకేష్ నివాళి:** చేనేత పితామహుడు ప్రగడ కోటయ్య జయంతి సందర్భంగా నివాళి అర్పిస్తున్నానని 'ఎక్స్' వేదికగా మంత్రి లోకేష్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో విశేష పాత్ర పోషించడంతో పాటు చేనేత రంగ అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ఆయన చివరిశ్వాస వరకు కృషిచేశారు. చేనేత సహకార సంఘాల ఏర్పాటులో ఆయన సేవలు నిరుపమానం. చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి ప్రజాబంధుగా పేరు గడించిన ప్రగడ కోటయ్య జయంతిని ప్రజాప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంది. ప్రగడ కోటయ్య నిస్వార్థమైన సేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

**నేతన్నలకు సంక్షేమానికి ఆర్థిక దన్ను: మంత్రి సవిత:** రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన ప్రజాబంధు ప్రగడ కోటయ్య స్ఫూర్తితో చేనేతల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చేనేతల ఆత్మ గౌరవాన్ని పెంచుతూ, ప్రగడ కోటయ్య సేవలు భావితరాలకు తెలియజేయాలన్న సంకల్పంతో ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా జరిగేలా ఉత్తర్వులు జారీచేశారన్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ఆదివారం ప్రగడ కోటయ్య జయంతి వేడుకలు నిర్వహించారు. మంత్రి సవిత ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళి అర్పించారు. కార్పొరేషన్ చైర్మన్లు నందం అబద్ధయ్య, చిలకలపూడి పాపారావు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జి.ధనుంజరావు, చేనేత సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్గిల్ అమరవీరులకు సిఎం, డిసిఎం నివాళి

**విజయవాడ, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ నివాళి అర్పించారు. కార్గిల్ యుద్ధంలో వారు చూపిన ధైర్యసాహసాలు, పోరాడిన తీరును ప్రశంసించారు. ఈ సందర్భంగా దేశం కోసం అమరవీరులు చేసిన పోరాటం, త్యాగాలను స్మరించుకున్నారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు వారు చేసిన కృషిని కొనియాడారు. ఈ మేరకు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ఎక్స్ వేదికగా నివాళి అర్పిస్తూ పోస్టులు పెట్టారు.

సిఎం చంద్రబాబు తన పోస్టులో తమ అసాధారణ ధైర్యసాహసాలతో భారతదేశానికి విజయాన్ని సాధించిన వీర సైనికులకు నివాళి అర్పిస్తున్నామని పేర్కొన్నారు. దుర్భేద్యమైన భూభాగం, అంతులేని ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని, వారు దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటానికి దృఢంగా నిలబడ్డారు. వారి మహోన్నత త్యాగం, సాటిలేని వీరత్వం తరతరాలకు స్ఫూర్తినిస్తూ దేశభక్తికి, జాతీయ గర్వానికి శాశ్వత చిహ్నంగా నిలుస్తున్నాయి అంటూ చంద్రబాబు పోస్టు చేశారు.

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అసాధారణ శౌర్యం, అత్యున్నత త్యాగంతో దేశ సార్వభౌమత్వాన్ని కాపాడి, త్రివర్ణ పతాక గౌరవాన్ని నిలబెట్టిన అమరవీరులకు నివాళులర్పిస్తున్నానంటూ 'ఎక్స్'లో డి.సిఎం పవన్ పోస్టు చేసారు. 'కార్గిల్ కేవలం యుద్ధ విజయం మాత్రమే కాదు.. అది ధైర్యం, త్యాగం, భారతదేశ అఖండ స్ఫూర్తికి ప్రతీక. కార్గిల్ మంచు శిఖరాలపై ధైర్యవంతులైన సైనికులు అసాధ్యమైన సవాళ్లను ఎదుర్కొని, మన పవిత్ర మాతృభూమిలోని ప్రతి అంగుళాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఓ భారతీయ సైనికుడి ధైర్యం కంటే గొప్పది ఏదీ లేదని ప్రపంచానికి చాటి చెప్పారు. మనం జీవించే ప్రతి ప్రశాంతమైన రోజు, వెంబడించే ప్రతి కల, ఆస్వాదించే ప్రతి అవకాశం వారి త్యాగం అనే పునాదిపైనే నిలబడి ఉన్నాయి. కార్గిల్ కేవలం చరిత్రలోని ఒక అధ్యాయం మాత్రమే కాదు.. అది దేశభక్తి, కర్తవ్యం, దృఢ సంకల్పం, నిస్వార్థ సేవకు నిదర్శనం. విజయాన్ని సాధ్యం చేసిన సైనికులందరినీ భారత్ స్మరించుకుంటుంది. జై హింద్' అంటూ పవన్ పేర్కొన్నారు.

# ఆగస్టు 1న ప్రధాని మోడీ చేతుల మీదుగా భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవం

- 'ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు' పేరుతో వేడుకలు
- విమానాశ్రయ ప్రారంభోత్సవ శుభ సమయాన్ని పంచుకునేలా ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాల కేంద్రాలలో 'కౌంట్‌డౌన్ డిజిటల్ స్క్రీన్లు'
- సమాచార శాఖ డైరెక్టర్ కె ఎస్ విశ్వనాథన్



**విజయవాడ, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉత్తరాంధ్ర ప్రజాకాంక్షలు, సుదీర్ఘ స్వప్నాన్ని సాకారం చేస్తూ విజయనగరం జిల్లా భోగాపురం వద్ద నూతనంగా నిర్మించిన అల్లూరి సీతారామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఆగస్టు 1వ తేదీన ప్రధానమంత్రి ప్రారంభించనున్నారన్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని పురస్కరించుకుని ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధి, పర్యాటక, పారిశ్రామిక రంగాలు పుంజుకోవడమే లక్ష్యంగా 'ఉత్త రాంధ్ర కలలకు రెక్కలు' అనే ప్రత్యేక థీమ్‌తో నేటి నుండి ఆగస్టు 1 వరకు వారం రోజుల పాటు విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల్లో సమాచార పౌర సంబంధాల శాఖ, జిల్లా యంత్రాంగాల ఆధ్వర్యంలో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నామని సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్ తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాల ముఖ్య కేంద్రాలలో 'కౌంట్‌డౌన్ డిజిటల్ స్క్రీన్లు' ఏర్పాటు చేసి విమానాశ్రయ ప్రారంభోత్సవ శుభ సమయాన్ని పంచుకునేలా ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు "మై డిస్ట్రిక్ట్ టేక్స్ ఆఫ్' థీమ్‌తో క్విజ్, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ పోటీల్లో విజేతలకు ఆగస్టు 1న జరిగే ప్రధాని ప్రారంభోత్సవ సభలో విశిష్ట ఆసనాలు కేటాయించడం జరుగుతుందన్నారు. ఉత్తరాంధ్ర గిరిజన ప్రాంతాల అభివృద్ధికి విమానాశ్రయం ఏ విధంగా తోడ్పడుతుందో వివరిస్తూ, గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో అరకు కాఫీ, అరకు పసుపు వంటి స్థానిక ఉత్పత్తుల బ్రాండింగ్, ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా ప్రజాప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో పర్యాటక ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి, విమానాశ్రయం ద్వారా పెరగనున్న పర్యాటక అవకాశాలు, హోమ్‌స్టేల నమోదుపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జులై 30న సెర్ప్, మెప్మాల ఆధ్వర్యంలో 'భోగాపురం ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు' అంశంపై మహిళలతో బృహత్ రంగోలీ (ముగ్గుల) పోటీలు జరుగుతాయన్నారు. క్రీడలు, సాంస్కృతిక రంగాన్ని ప్రోత్సహిస్తూ 'భోగాపురం థీమ్'తో క్రికెట్, బీచ్ వాలీబాల్ పోటీలు నిర్వహిస్తారన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జన్మస్థలమైన పాండ్రంగి గ్రామంలో, ప్రధాన కేంద్రాల్లో జానపద రూపకాలు, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా విప్లవ వీరునికి నివాళి అర్పిస్తారన్నారు. జులై 31న విశాఖపట్నం ఆర్కే బీచ్ రోడ్‌లో 5కె/ 10కె మారథాన్ రన్, సైక్లథాన్, ఫ్లాష్ మాబ్‌లు నిర్వహించడంతో పాటు, రాత్రి వేళ ఉత్తరాంధ్ర వైభవాన్ని, విమానాశ్రయ రూపురేఖలను చాటేలా కంటిపాపగా నిలిచే భారీ 'డ్రోన్ షో' నిర్వహించనున్నామన్నారు. ఈ ప్రచార ప్రణాళికలో భాగంగా ఒక్కో రోజు ఒక్కో జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు శాఖల సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఉత్తరాంధ్ర ప్రగతికి సరికొత్త బాటలు వేస్తున్న ఈ సువర్ణ ఘట్టంలో ప్రజలందరూ విశేష సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్.


AU SMALL FINANCE BANK A SCHEDULED COMMERCIAL BANK

## AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001, రాజస్థాన్, (ఇండియా), (CIN: L36911RJ1996PLC011381)

**అనుబంధం-IV-A- (నియమం 8 (6) నిబంధన చూడండి) స్థిర ఆస్తుల అమ్మకానికి విక్రయ ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ప్రత్యేకంగా రుణగ్రహీత/లు/సహ-రుణగ్రహీత(లు), తనఖాదారులు(లు) మరియు హామీదారులు(లు) (ఎవరైతే సెక్యూరిటీ క్రెడిటార్‌కు తనఖా ద్వారా ఆర్థిక రుణ సౌకర్యాన్ని పొందారో వారికి) AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకొనబడిన వారికి ఈ ప్రకటన జారీ చేయబడుతోంది. ఇక నుండి ఆపై అది AUSFBకి రిఫర్ చేయబడుతుంది. ఫైనాన్షియల్ బ్యాంక్ లిమిటెడ్ ఏదైతే ఇప్పుడు 01వ ఏప్రిల్ 2024 నుండి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ లోనికి మరియు విలీనమైందో దాని నుండి క్రింద వివరింపబడిన స్థిరాస్తులు. స్వాధీనం చేసుకొన్న సెక్యూర్డ్ ఆస్తులు క్రింద పట్టికలో పేర్కొన్న మొత్తం రికవరీ నిమిత్తం 'ఏది ఎక్కడ' 'ఎలా ఉన్నవీ అక్కడ అలా' ఏవి ఎలా ఉన్నవీ' మరియు 'అక్కడ ఏదో అలాగే' ప్రాతిపదికన తదుపరి వచ్చే వడ్డీ, ధర, ఛార్జీలు మరియు ఖర్చులు AUSFBకి అనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి కారణంగా ఇ-వేలం ద్వారా విక్రయించబడతాయి.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా వెబ్‌సైట్ https://sarfaesi.auctiontiger.net ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వర్తిస్తున్నారని మీరు తెలియజేస్తున్నాము.

| రుణ ఖాతా నం. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, తనఖాదారులు, హామీదారుడి పేరు | డిమాండ్ నోటీసు 13(2) యొక్క తేదీ & మొత్తం | స్వాధీనతా తేదీ | ఆస్తి కొరకు రిజర్వ్ ధర | ఆస్తి కొరకు బయానా | వేలం తేదీ & సమయం | బిడ్ సమర్పణ తేదీ | టెండర్ దాఖలు యొక్క ఇ-వేలం ప్రదేశం | సంప్రదించు వ్యక్తి & ఆస్తి దర్శించు తేదీ |
|---|---|---|---|---|---|---|---|---|
| (లోన్ ఖాతా నం.) 20660000512131, M చంద్రప్ప (రుణగ్రహీత), M యశోద (సహ-రుణగ్రహీత) | 12-సెప్టెంబర్-22 రూ. 4,32,153/- (అక్షరాలా నాలుగు లక్షల ముప్పై రెండు వేల నూట యాభై మూడు రూపాయలు మాత్రమే) 26-ఆగస్టు-22 నాటికి | 16-ఆగస్టు-25 | రూ. 3,50,000/- మూడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే | రూ. 35,000/- ముప్పై ఐదు వేల రూపాయలు మాత్రమే | 19-ఆగస్టు-26 మ.2:00 నుండి సా.4:00 గంటల వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 17-ఆగస్టు-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: 4-368, CB రోడ్, నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్ ఎదురుగా, గ్రీమ్స్ పేట, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్ 517002 | K ఉమాపతి - 7411879849 - auctions@aubank.in 12-ఆగస్టు-26 |
| **ఆస్తి వివరాలు:** చిత్తూరు జిల్లా, పలమనేరు సబ్-డిస్ట్రిక్ట్, బైరెడ్డిపల్లి మండలం, బేలుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చిక్కనపల్లి గ్రామంలో ఉన్న ఆస్తి. గ్రామకంఠం సర్వే నంబర్ 864లో 0.83 ఎకరాల విస్తీర్ణం గల భూమి మరియు దానిపై నిర్మించిన R.C.C. ఇల్లు ఇతర నిర్మాణాలు మరియు అమరికలతో సహా. కొలతలు: తూర్పు-పడమర 28.5 అడుగులు లేదా 8.686 మీటర్లు, ఉత్తర-దక్షిణం 36 అడుగులు లేదా 10.972 మీటర్లు; మొత్తం విస్తీర్ణం 1026 చదరపు అడుగులు. | | | | | | | | |
| (లోన్ ఖాతా నం.) 23660000672973, లక్ష్మి లీలావతి (రుణగ్రహీత), ఈదూరి వెంకటశేషాచార్యులు (సహ-రుణగ్రహీత) | 26-ఆగస్టు-24 రూ. 10,73,493/- పది లక్షల డెబ్బై మూడు వేల నాలుగు వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే 19-ఆగస్టు-24 నాటికి | 09-ఫిబ్రవరి-26 | రూ. 11,00,000/- పదకొండు లక్షల రూపాయలు మాత్రమే | రూ. 1,10,000/- ఒక లక్ష పది వేల రూపాయలు మాత్రమే | 03-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 గంటల వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 01-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: డోర్ నం. 18/04/3/4, 1వ అంతస్తు, జయసాయి ఆర్కేడ్, ఒంగోలు న్యూ బైపాస్ రోడ్, ఒంగోలు - 523001 | బి.చంద్రమౌళి శశిధర్ 9182682325 - auctions@aubank.in 27-ఆగస్టు-26 |
| **ఆస్తి వివరాలు:** ప్రకాశం జిల్లా - ఒంగోలు R.D - సింగరాయకొండ S.D - సింగరాయకొండ రెవెన్యూ మండలం - బింగినపల్లి గ్రామ పంచాయతీ - డోర్ నం. 1-163 - బింగినపల్లి గ్రామకంఠం, సర్వే నం. 322 - మొత్తం విస్తీర్ణం 42 ఎకరాల 40 సెంట్లు - ఇందులో ఎండోమెంట్ కమిషన్ ఉత్తర్వుల (ప్రొసీడింగ్ నం. M2/9576/2016, తేదీ 04-06-2016 ప్రకారం ఎకరాల 32 సెంట్ల ఎండోమెంట్ భూమిని మినహాయించగా మిగిలిన విస్తీర్ణం 42 ఎకరాల 08 సెంట్లు - ఇందులో ఎకరాల 0.08875 సెంట్లు లేదా 429.55 చదరపు గజాలు స్థలం, దీనికి సంబంధించిన అన్ని రాకపోకల మరియు ఈజ్‌మెంట్ హక్కులతో సహా. **కొలతలు: ఆస్తి పత్రం ప్రకారం 429.55 చదరపు గజాలు, కానీ వాస్తవానికి 337.87 చదరపు గజాలు.** | | | | | | | | |
| (లోన్ ఖాతా నం.) 23660000594610, కంద్రకుంట రాజేశ్వరి (రుణగ్రహీత), కంద్రకుంట వెంకటేష్ (సహ-రుణగ్రహీత) | 18-జులై-24; రూ.7,31,037/- ఏడు లక్షల ముప్పై ఒక్క వేల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే 17-జులై-24 నాటికి | 26-ఫిబ్రవరి-26 | రూ. 5,90,000/- ఐదు లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే | రూ. 59,000/- యాభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే | 09-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 గం. వరకు 5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో | 07-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: D No 31/4/363, GB Prime, 4వ లేన్, అరుండల్‌పేట, గుంటూరు - 522002 | నాగిరెడ్డి శివకుమార్-9966729111 - auctions@aubank.in 02-సెప్టెంబర్-26 |
| **ఆస్తి వివరాలు:** పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ల సబ్-జిల్లా, మాచవరం మండలం, మాచవరం గ్రామ పంచాయతీ పరిధిలోని మాచవరం గ్రామం, గ్రామ కంఠం D No. 304/1లో ఉన్న 193.6 చదరపు గజాల స్థలం మరియు దానిలో నిర్మించిన 150 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా (నిర్మాణ వైశాల్యం) కలిగిన ఇల్లు తలుపు నం. 8-13/1, అసెస్‌మెంట్ నం. 1697, విద్యుత్ సర్వీస్ మీటర్ మరియు ఫిట్టింగ్‌లతో సహా. ఈ ఆస్తికి సంబంధించిన పూర్తి హక్కులు మరియు సరిహద్దులు వర్తిస్తాయి. **విస్తీర్ణం: 193.6 చదరపు గజాలు.** | | | | | | | | |
| (లోన్ ఖాతా నం.) 23660000672483, సంకూరి నాగ రత్నం (రుణగ్రహీత), సంకూరి విజయ్ కుమార్ (సహ-రుణగ్రహీత) | 26-ఆగస్టు-24 రూ. 5,49,236/- రూ. ఐదు లక్షల నలభై తొమ్మిది వేల రెండు వందల ముప్పై ఆరు మాత్రమే 19-ఆగస్టు-24 నాటికి | 10-ఫిబ్రవరి-26 | రూ. 6,00,000/- రూ. ఆరు లక్షలు మాత్రమే | రూ. 60,000/- రూ. అరవై వేలు మాత్రమే | 09-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 గం. వరకు (5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో | 07-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: డోర్ నం. 31/4/363, GB ప్రైమ్, 4వ లేన్, అరుండల్‌పేట, గుంటూరు - 522002 | నాగిరెడ్డి శివకుమార్-9966729111 - auctions@aubank.in 02-సెప్టెంబర్-26 |
| **ఆస్తి వివరాలు:** గుంటూరు జిల్లా, గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా R.D., ఫిరంగిపురం సబ్-డిస్ట్రిక్ట్, ఫిరంగిపురం గ్రామ పంచాయతీ, ఫిరంగిపురం గ్రామం, సర్వే నం. 393/A/A1, డోర్ నంబర్: 10-118, అసెస్‌మెంట్ నంబర్: 3908 పరిధిలోని ఆస్తి. దీనిపై 435 చదరపు అడుగుల విస్తీర్ణంలో RCC ధాబా ఉంది. **విస్తీర్ణం: 113.33 చదరపు గజాలు** | | | | | | | | |
| (లోన్ ఖాతా నం.) 23660000866259, అంబటి హిమానీయేలు (రుణగ్రహీత), అంబటి కోటేశ్వరమ్మ (సహ-రుణగ్రహీత) | 16-ఆగస్టు-24 రూ. 6,95,804/- (రూ. ఆరు లక్షల తొంభై ఐదు వేల ఎనిమిది వందల నాలుగు మాత్రమే 13-ఆగస్టు-24 నాటికి | 17-మార్చి-26 | రూ. 4,90,000/- నాలుగు లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే | రూ. 49,000/- నలభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే | 09-సెప్టెంబర్-26, మ.2:00 నుండి సా.4:00 గం. వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 07-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: డోర్ నం. 18/04/3/4, 1వ అంతస్తు, జయసాయి ఆర్కేడ్, ఒంగోలు న్యూ బైపాస్ రోడ్, ఒంగోలు - 523001 | బి.చంద్రమౌళి శశిధర్ 9182682325 - auctions@aubank.in 02-సెప్టెంబర్-26 |
| **ఆస్తి వివరాలు:** ప్రకాశం జిల్లా, సింగరాయకొండ సబ్-డివిజన్, కొండపి రెవెన్యూ మండలం, పెట్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని పెట్లూరు గ్రామం, సర్వే నం. 318లో ఉన్న స్థిరాస్తి 145.2 చదరపు గజాల విస్తీర్ణం. ఈ సరిహద్దుల మధ్య 145.2 చదరపు గజాలు లేదా 121.968 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం, అన్ని రాకపోకల మరియు అనుబంధ హక్కులతో సహా. **కొలత: 145.20 చదరపు గజాలు.** | | | | | | | | |
| (లోన్ ఖాతా నం.) 23660001190223, యేటి శ్రీను (రుణగ్రహీత), యేటి సుజాత (సహ-రుణగ్రహీత) | 16-ఆగస్టు-24; రూ. 6,27,958/- ఆరు లక్షల ఇరవై ఏడు వేల తొమ్మిది వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే 13-ఆగస్టు-24 నాటికి | 07-ఏప్రిల్-26 | రూ. 5,70,000/- ఐదు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే | రూ. 57,000/- యాభై ఏడు వేల రూపాయలు | 03-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 గం. వరకు (అపరిమితంగా 5 నిమిషాల పొడిగింపుతో) | 01-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: డోర్ నం. 18/04/3/4, 1వ అంతస్తు, జయసాయి ఆర్కేడ్, ఒంగోలు న్యూ బైపాస్ రోడ్, ఒంగోలు - 523001 | బి.చంద్రమౌళి శశిధర్ 9182682325 - auctions@aubank.in 02-ఆగస్టు-26 |
| **ఆస్తి వివరాలు:** ప్రకాశం జిల్లా, ఒంగోలు రెవెన్యూ డివిజన్ దర్శి సబ్-డివిజన్ తల్లూరు మండలం, నాగంబోట్లపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని నాగంబోట్లపాలెం గ్రామంలో గల ఆస్తి. సర్వే నం. 381/2, డోర్ నం. 2-274-1 వద్ద ఉన్న 0-03 1/2 సెంట్లు లేదా 169.4 చదరపు గజాల స్థలం మరియు అందులోని RCC ఇల్లు. ఈ సరిహద్దుల మధ్య 0-03 1/2 సెంట్లు లేదా 169.4 చదరపు గజాల స్థలంలో 299 చదరపు అడుగుల విస్తీర్ణంతో కూడిన RCC ఇల్లు, అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో సహా. **కొలత: 169.40 చదరపు గజాలు.** | | | | | | | | |
| (లోన్ ఖాతా నం.) 23660001291543, పోట్లూరి చిన్న బాలకృష్ణ (రుణగ్రహీత), పోట్లూరి రాజ్యలక్ష్మి (సహ-రుణగ్రహీత) | 18-జులై-24 రూ. 10,52,114/- (పది లక్షల యాభై రెండు వేల నూట పద్నాలుగు రూపాయలు మాత్రమే 17-జులై-24 నాటికి | 20-ఏప్రిల్-26 | రూ. 9,00,000/- తొమ్మిది లక్షల రూపాయలు మాత్రమే | రూ. 90,000/- తొంభై వేలు రూపాయలు మాత్రమే | 03-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 గం. వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 01-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: డోర్ నం. 18/04/3/4, 1వ అంతస్తు, జయసాయి ఆర్కేడ్, ఒంగోలు న్యూ బైపాస్ రోడ్, ఒంగోలు - 523001 | బి.చంద్రమౌళి శశిధర్ 9182682325 - auctions@aubank.in 27-ఆగస్టు-26 |
| **ఆస్తి వివరాలు:** ప్రకాశం జిల్లా, అమ్మనబ్రోలు సబ్-డివిజన్, నాగులుప్పలపాడు మండలం, మట్టిగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని మట్టిగుంట గ్రామంలో గల ఆస్తి. సర్వే నం. 151/3, బ్లాక్ నం. 1, డోర్ నం. 1-52, అసెస్‌మెంట్ నం. 321 వద్ద ఉన్న RCC ఇల్లు మరియు స్థలం. ఈ సరిహద్దుల మధ్య 138.25 చదరపు గజాల లేదా 16.13 చదరపు మీటర్ల స్థలం మరియు అందులో 619 1/2 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న RCC భవనం అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో సహా ఉన్నాయి. **కొలత: 138 చదరపు గజాలు.** | | | | | | | | |
| (లోన్ ఖాతా నం.) 22660001212935, ఆంద్రాజుపల్లి సురేష్ (రుణగ్రహీత), ఆంద్రాజుపల్లి మనోహరి (సహ-రుణగ్రహీత) | 18-జులై-24 రూ. 4,82,043/- (రూ. నాలుగు లక్షల ఎనభై రెండు వేల నలభై మూడు మాత్రమే 17-జులై-24 నాటికి | 05-మే-26 | రూ. 5,50,000/- రూ. ఐదు లక్షల యాభై వేలు మాత్రమే | రూ. 55,000/- యాభై ఐదు వేలు మాత్రమే | 03-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 గంటల వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 01-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: డోర్ నం. 18/04/3/4, 1వ అంతస్తు, జయసాయి ఆర్కేడ్, ఒంగోలు న్యూ బైపాస్ రోడ్, ఒంగోలు - 523001 | బి.చంద్రమౌళి శశిధర్ 9182682325 - auctions@aubank.in 27-ఆగస్టు-26 |
| **ఆస్తి వివరాలు:** ప్రకాశం జిల్లా - ఒంగోలు రిజిస్ట్రేషన్ డివిజన్ - పొదిలి సబ్-రిజిస్ట్రేషన్ కార్యాలయ పరిధి - పొదిలి మండలం - ఉప్పలపాడు గ్రామ పంచాయతీ - ఉప్పలపాడు గ్రామం - సర్వే నం. 56/1 లోని స్థలం; అసెస్‌మెంట్ నం. 661. **విస్తీర్ణం 96.66 చదరపు గజాలు** | | | | | | | | |
| (లోన్ ఖాతా నం.) 23660000268544, రావినూతల కిషోర్ (రుణగ్రహీత), రావినూతల నరసమ్మ (సహ-రుణగ్రహీత) | 27-ఆగస్టు-24; రూ. 7,43,656/- ఏడు లక్షల నలభై మూడు వేల ఆరు వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే 19-ఆగస్టు-24 నాటిక | 08-మే-26 | రూ. 9,90,000/- తొమ్మిది లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే | రూ. 99,000/- తొంభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే | 03-సెప్టెంబర్-26, మ.2:00 నుండి సా.4:00 గం. వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 01-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: డోర్ నం. 18/04/3/4, 1వ అంతస్తు, జయసాయి ఆర్కేడ్, ఒంగోలు న్యూ బైపాస్ రోడ్, ఒంగోలు - 523001 | బి.చంద్రమౌళి శశిధర్ 9182682325 - auctions@aubank.in 27-ఆగస్టు-26 |
| **ఆస్తి వివరాలు:** ప్రకాశం జిల్లా, సింగరాయకొండ సబ్-డివిజన్, కొండపి రెవెన్యూ మండలం, నెన్నూరుపాడు గ్రామ పంచాయతీ పరిధి, నెన్నూరుపాడు గ్రామకంఠం, సర్వే నం. 406లో ఉన్న మొత్తం 15 ఎకరాల 83 సెంట్ల విస్తీర్ణంలో; డోర్ నం. 2-18 అసెస్‌మెంట్ నం. 515 కలిగిన ఇల్లు మరియు స్థలం. ఈ సరిహద్దుల మధ్య 145.2 చదరపు గజాల లేదా 121.968 చదరపు మీటర్ల స్థలంలో, 390 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న RCC భవనం అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో సహా. **కొలత: 145 చదరపు గజాలు.** | | | | | | | | |
| (లోన్ ఖాతా నం.) 22660001283790, సకినాల ఎర్రక్క (రుణగ్రహీత), కుక్కల కీర్తన (సహ-రుణగ్రహీత), మాసపోగు చంటి (సహ-రుణగ్రహీత) | 28-మే-25; రూ. 5,07,780/- ఐదు లక్షల ఏడు వేల ఏడు వందల ఎనభై రూపాయలు మాత్రమే 27-మే-25 నాటికి | 10-జూన్-26 | రూ. 8,60,000/- ఎనిమిది లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే | రూ. 86,000/- ఎనభై ఆరు వేల రూపాయలు మాత్రమే | 09-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 గం.వరకు (5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో) | 07-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: నం. 8/150, 1వ అంతస్తు, పార్వతీ నగర్, కల్లూరు, కర్నూలు - 518002 | తోగట విజయ్ - 9182357270 auctions@aubank.in - 02-సెప్టెంబర్-26 |
| **ఆస్తి వివరాలు:** డాక్యుమెంట్ నం. 1-102-A ప్రకారం ఉన్న ఇంటి ఆస్తి - SC కాలనీ, వార్డు నం. 1, ABM పాలెం, గూడూరు గ్రామం & మండలం, కర్నూలు జిల్లా (AP) 518466; గూడూరు సబ్-రిజిస్ట్రేషన్ మరియు కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా పరిధి. వివరాలు: (గ్రౌండ్ ఫ్లోర్ డాక్యుమెంట్ నం. 1-102-A ప్రకారం), SC కాలనీ, వార్డు నం. 1, ABM పాలెం, సర్వే నం. 777/B, వార్డు నం. 1. మొత్తం విస్తీర్ణం 57.00 చదరపు గజాలు. కొలతలు (ఇంటి ఆస్తి - గ్రౌండ్ ఫ్లోర్): తూర్పు వైపు 19 అడుగులు, పడమర వైపు 19 అడుగులు, ఉత్తర వైపు 27 అడుగులు, దక్షిణ వైపు 27 అడుగులు. మొత్తం వైశాల్యం 57.00 చదరపు గజాలు మరియు 513 చ.అ. **కొలత: 513 చదరపు అడుగులు.** | | | | | | | | |

| రుణ ఖాతా నం. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, తనఖాదారులు, హామీదారుడి పేరు | డిమాండ్ నోటీసు 13(2) యొక్క తేదీ & మొత్తం | స్వాధీనతా తేదీ | ఆస్తి కొరకు రిజర్వ్ ధర | ఆస్తి కొరకు బయానా | వేలం తేదీ & సమయం | బిడ్ సమర్పణ తేదీ | టెండర్ దాఖలు యొక్క ఇ-వేలం ప్రదేశం | సంప్రదించు వ్యక్తి & ఆస్తి దర్శించు తేదీ |
|---|---|---|---|---|---|---|---|---|
| (లోన్ ఖాతా నం.) 23660000468108, బిడుగు భాస్కర్ (రుణగ్రహీత), బిడుగు అనిత (సహ-రుణగ్రహీత) | 15-మే-24 రూ. 9,26,645/- తొమ్మిది లక్షల ఇరవై ఆరు వేల ఆరు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే 02-మే-24 నాటికి | 22-జనవరి-26 | రూ. 4,50,000/- నాలుగు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే | రూ. 45,000/- నలభై ఐదు వేల రూపాయల మాత్రమే | 09-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 గం.వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 07-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: వార్డు నం. 25, డోర్ నం. 25/684/223/1A, 1వ అంతస్తు, ప్లాట్ నం. 81, పద్మావతి నగర్, నంద్యాల, ఆంధ్రప్రదేశ్ 518501 | తోగట విజయ్ - 9182357270 auctions@aubank.in - 02-సెప్టెంబర్-26 |
| **ఆస్తి వివరాలు:** స్థిరాస్తికి సంబంధించిన పూర్తి వివరాలు: సర్వే నం. 400/A, ఇంటి నం. 7-99, అసెస్‌మెంట్ నం. 738, 7వ వార్డు, చిందుకూరు గ్రామ పంచాయతీ & గ్రామం, గడివేముల మండలం, నంద్యాల జిల్లా, బండిఆత్మకూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఉంది. విస్తీర్ణం: 72 చదరపు గజాలు, నిర్మిత ప్రాంతం: 324 చదరపు అడుగులు. కొలతలు: తూర్పు-పడమర వైపు: 36 అడుగులు, ఉత్తర-దక్షిణ వైపు: 18 అడుగులు. **విస్తీర్ణం: 72 చదరపు గజాలు.** | | | | | | | | |
| (లోన్ ఖాతా నం.) 23660000275711, ఈడిగ పుల్లయ్య గౌడు (రుణగ్రహీత), ఈడిగ భరతమ్మ (సహ-రుణగ్రహీత) | 15-మే-24 రూ. 7,38,389/- ఏడు లక్షల ముప్పై ఎనిమిది వేల మూడు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే 02-మే-24 నాటికి | 23-జనవరి-26 | రూ. 4,00,000/- నాలుగు లక్షల రూపాయలు మాత్రమే | రూ. 40,000/- నలభై వేల రూపాయలు మాత్రమే | 09-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 గం.వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 07-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: వార్డు నం. 4, 1వ అంతస్తు, రాజా వీధి, పగిద్యాల రోడ్, నందికొట్కూరు, కర్నూలు - 518401 | తోగట విజయ్ - 9182357270 auctions@aubank.in - 02-సెప్టెంబర్-26 |
| **ఆస్తి వివరాలు:** షెడ్యూల్-1 లోని ఆస్తి (నమోదిత సెటిల్మెంట్ డీడ్ డాక్యుమెంట్ నం. 252/2023, తేదీ 23-01-2023 ప్రకారం) - గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగిన గృహ ఆస్తి. సర్వే నం. 790, ఇంటి నం. 3-52 K, చబోలు గణపురం మజరా కె. చబోలు గ్రామం, జూపాడు బంగ్లా మండలం, బండి ఆత్మకూరు సబ్-డివిజన్, నంద్యాల జిల్లా, నందికొట్కూరు సబ్-రిజిస్ట్రేషన్ పరిధి, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా. షెడ్యూల్ విస్తీర్ణం: 171.61 చదరపు గజాలు. కొలతలు: గ్రౌండ్ ఫ్లోర్ - తూర్పు వైపు 15.5, పడమర వైపు 15.5, ఉత్తర వైపు 23.0, దక్షిణ వైపు 23.0; మొత్తం విస్తీర్ణం 58.33 చదరపు గజాలు; ప్లాట్ విస్తీర్ణం: 365.49 చదరపు అడుగులు. (RCC) **విస్తీర్ణం: 171.61 చదరపు గజాలు** | | | | | | | | |
| (లోన్ ఖాతా నం.) 23660000830947, యలమంచిల సత్యనారాయణ (రుణగ్రహీత), యలమంచిల కనకదుర్గ (సహ-రుణగ్రహీత) | 25-జూన్-24 రూ. 16,69,119/- (పదహారు లక్షల అరవై తొమ్మిది వేల నూట పందొమ్మిది రూపాయలు మాత్రమే 20-జూన్-24 నాటికి | 07-ఫిబ్రవరి-26 | రూ. 10,50,000/- పది లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే | రూ. 1,05,000/- ఒక లక్షా ఐదు వేల రూపాయలు మాత్రమే | 09-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 గం, వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 07-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: శ్యామల సెంటర్, డోర్ నం. 7/30/28, పలివేల ప్లాజా, మెయిన్ రోడ్, టాకీస్ రోడ్, ఆకృతి షోరూమ్ దగ్గర, త్యాగరాజ నగర్, రాజమహేంద్రవరం, ఆంధ్రప్రదేశ్ 533101 | అప్పనపల్లి సూర్య ప్రకాష్ -9491829022 auctions@aubank.in - 02-సెప్టెంబర్-26 |
| **ఆస్తి వివరాలు:** మొత్తం 0-03 ఎకరాల 145.2 చదరపు గజాలకు సమానం ఖాళీ స్థలం మరియు దానిపై ఉన్న RCC భవనం డోర్ నం. 5-49/1, అసెస్‌మెంట్ నం. 2713, RS నం. 163+. ఇది I. పోలవరం సబ్-రిజిస్ట్రీ, I. పోలవరం మండలం, కేశనకూరు గ్రామ పంచాయతీ పరిధి, కేశనకూరు గ్రామం గ్రామకంఠం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా గతంలో తూర్పు గోదావరి జిల్లాలో ఉంది. 145.2 చదరపు గజాల స్థలం మరియు RCC భవనంతో పాటు సాధారణ దారి హక్కులు మరియు ఇతర అనుబంధ హక్కులు దీనికి వర్తిస్తాయి. **విస్తీర్ణం: 145 చదరపు గజాలు.** | | | | | | | | |
| (లోన్ ఖాతా నం.) 22660000884446, మున్నంగి ఉష (రుణగ్రహీత), మున్నంగి సామ్యేలు (సహ-రుణగ్రహీత) | 06-ఫిబ్రవరి-24 రూ. 8,55,803/- రూ. ఎనిమిది లక్షల యాభై ఐదు వేల ఎనిమిది వందల మూడు మాత్రమే 29-జనవరి-24 నాటికి | 23-మార్చి-26 | రూ. 8,30,000/- రూ. ఎనిమిది లక్షల ముప్పై వేలు మాత్రమే | రూ. 83,000/- రూ. ఎనభై మూడు వేలు మాత్రమే | 03-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 గం. వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 01-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: డోర్ నం. 18/04/3/4, 1వ అంతస్తు, జయసాయి ఆర్కేడ్, ఒంగోలు న్యూ బైపాస్ రోడ్, ఒంగోలు - 523001 | బి.చంద్రమౌళి శశిధర్ 9182682325 - auctions@aubank.in 27-ఆగస్టు-26 |
| **ఆస్తి వివరాలు:** ప్రకాశం జిల్లా, అమ్మనబ్రోలు సబ్-డివిజన్, నాగులుప్పలపాడు మండలం, రాపరాల గ్రామ పంచాయతీ పరిధి చవటపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోనిది), సర్వే నం. 233, డోర్ నం. 5-125 వద్ద ఉన్న ఇల్లు మరియు స్థలం. దీని సరిహద్దుల మధ్య 194.2 చదరపు గజాల స్థలం మరియు అందులో 460 చదరపు అడుగుల RCC భవనం (అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో సహా ఉన్నాయి. **మొత్తం విస్తీర్ణం: 194.20 చదరపు గజాలు.** | | | | | | | | |
| (లోన్ ఖాతా నం.) 22660000704147, వేల్పూరి రవితేజ (రుణగ్రహీత), వేల్పూరి పద్మ (సహ-రుణగ్రహీత) | 06-ఫిబ్రవరి-24 రూ. 6,35,011/- రూ. ఆరు లక్షల ముప్పై ఐదు వేల పదకొండు మాత్రమే 29-జనవరి-24 నాటికి | 23-సెప్టెంబర్-25 | రూ. 5,60,000/- రూ. ఐదు లక్షల అరవై వేలు మాత్రమే | రూ. 56,000/- రూ. యాభై ఆరు వేలు మాత్రమే | 09-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 గం. వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 07-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: D No 31/4/363, GB Prime, 4వ లేన్, అరుండల్‌పేట, గుంటూరు - 522002 | నాగిరెడ్డి శివకుమార్-9966729111 - auctions@aubank.in 02-సెప్టెంబర్-26 |
| **ఆస్తి వివరాలు:** గుంటూరు జిల్లా, పొన్నూరు సబ్-డిస్ట్రిక్ట్, ఉప్పరపాలెం గ్రామం, సర్వే నం. 70/9, ఇంటి నం. 3-121, అసెస్‌మెంట్ నం. 559 పరిధిలోని ఆస్తి; 750 చదరపు అడుగులు, RCC ధాబా నిర్మాణం కలిగి ఉంది. **విస్తీర్ణం 66.41 చదరపు గజాలు** | | | | | | | | |
| (లోన్ ఖాతా నం.) 23660000857756, బల్లాని నారాయణ (రుణగ్రహీత), బల్లాని పోలమ్మ (సహ-రుణగ్రహీత) | 19-నవంబర్-24 రూ. 7,28,430/- రూ. ఏడు లక్షల ఇరవై ఎనిమిది వేల నాలుగు వందల ముప్పై మాత్రమే 23-అక్టోబర్-24 నాటికి | 18-ఏప్రిల్-26 | రూ. 6,20,000/- రూ. ఆరు లక్షల ఇరవై వేలు మాత్రమే | రూ. 62,000/- అరవై రెండు వేలు మాత్రమే | 03-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 01-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: డోర్ నం. 18/04/3/4, 1వ అంతస్తు, జయసాయి ఆర్కేడ్, ఒంగోలు న్యూ బైపాస్ రోడ్, ఒంగోలు - 523001 | బి.చంద్రమౌళి శశిధర్ 9182682325 - auctions@aubank.in 27-ఆగస్టు-26 |
| **ఆస్తి వివరాలు:** ప్రకాశం జిల్లా, చీమకుర్తి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, చీమకుర్తి మండలం, పల్లమల్లి గ్రామ పంచాయతీ పరిధి, పల్లమల్లి గ్రామం, సర్వే నం. 207/1, వార్డు నం. 6, డోర్ నం. 6-34 సమీపంలో స్థలం లేదా 0-02 1/2 సెంట్లు లేదా 15 గడీలు లేదా 100.35 చదరపు మీటర్లు. విస్తీర్ణం-120 చ.గ. దీనికి రాకపోకల మరియు అనుబంధ హక్కులు వర్తిస్తాయి. **దీని విస్తీర్ణం 120 చదరపు గజాలు** | | | | | | | | |
| (లోన్ ఖాతా నం.) 23660000866039, మక్కెన మోజెస్ (రుణగ్రహీత), మక్కెన ఎలిజబెత్ (సహ-రుణగ్రహీత), మక్కెన బాల కోటయ్య (సహ-రుణగ్రహీత) | 18-జులై-24 రూ. 7,39,638/- (ఏడు లక్షల ముప్పై తొమ్మిది వేల ఆరు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే 17-జులై-24 నాటికి | 21-ఏప్రిల్-26 | రూ. 6,10,000/- ఆరు లక్షల పది వేల రూపాయలు మాత్రమే | రూ. 61,000/- అరవై ఒక వేయి మాత్రమే | 09-సెప్టెంబర్-26 మ.2.00 గం. నుండి సా.4.00 గం. వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 07-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: డోర్ నం. 18/04/3/4, 1వ అంతస్తు, జయసాయి ఆర్కేడ్, ఒంగోలు న్యూ బైపాస్ రోడ్, ఒంగోలు - 523001 | నాగిరెడ్డి శివకుమార్-9966729111 - auctions@aubank.in 02-సెప్టెంబర్-26 |
| **ఆస్తి వివరాలు:** ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ డివిజన్ సింగరాయకొండ సబ్-డివిజన్, కొండపి రెవెన్యూ మండలం, గుర్రప్పడియ గ్రామ పంచాయతీ, వార్డు నం. 2, గుర్రప్పడియ గ్రామం, సర్వే నం. 83 పరిధిలోని 109.88 చదరపు గజాల స్థలం. ఇందులో డోర్ నం. 2-123 అసెస్‌మెంట్ నం. 14 కలిగిన ఇంటి స్థలం ఉంది. ఈ 109.88 చదరపు గజాల లేదా 92.29 చదరపు మీటర్ల స్థలంలో 200 చదరపు అడుగుల RCC భవనం, అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులు ఉన్నాయి. **విస్తీర్ణం: 109.88 చదరపు గజాలు.** | | | | | | | | |
| (లోన్ ఖాతా నం.) 23660001385706, రేపూరి పేతురు (రుణగ్రహీత), రేపూరి నిర్మల (సహ-రుణగ్రహీత) | 19-నవంబర్-24; రూ. 8,07,510/- (రూ. ఎనిమిది లక్షల ఏడు వేల ఐదు వందల పది రూపాయలు మాత్రమే) 23-అక్టోబర్-24 నాటికి | 18-మే-26 | రూ. 7,60,000/- రూ. ఏడు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే | రూ. 76,000/- డెబ్బై ఆరు వేలు మాత్రమే | 03-సెప్టెంబర్-26 మ.2:00 గం. నుండి సా. 4:00 గం. వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 01-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: డోర్ నం. 18/04/3/4, 1వ అంతస్తు, జయసాయి ఆర్కేడ్, ఒంగోలు న్యూ బైపాస్ రోడ్, ఒంగోలు - 523001 | బి.చంద్రమౌళి శశిధర్ 9182682325 - auctions@aubank.in 27-ఆగస్టు-26 |
| **ఆస్తి వివరణ:** ప్రకాశం జిల్లా-ఒంగోలు గ్రామ పంచాయతీ- కొత్తపట్నం మండలం- మోటుమల గ్రామ పంచాయతీ ప్రాంతం- పదార్తి గ్రామకంఠం సర్వే నెం.428-లోని 145.2 చదరపు గజాల స్థలం, దాని సరిహద్దుల లోపల 1307 చదరపు అడుగులు లేదా 18.11 గడీలు లేదా 145.2 చదరపు గజాలు లేదా 121.405 చదరపు మీటర్ల స్థలం అన్ని మార్గాలతో సహా ఉన్నది. మరియు సులభతర హక్కులు. **కొలత:-145.2 చదరపు గజాలు** | | | | | | | | |

**ఇ-వేలం అమ్మకం నిబంధనలు మరియు షరతులు:-**

1). సెక్యూర్డ్ ఆస్తి యొక్క E-వేలం అమ్మకం "ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగానే", "ఏది ఉందో అలాగే", "ఏది ఉందో అలాగే" మరియు "అక్కడ ఏదీ" ఆధారంగా సెక్యూర్డ్ క్రెడిటర్ అంటే AUSFB తరఫున జరుగుతుంది మరియు పేర్కొన్న ఆస్తిపై ఎటువంటి తెలిసిన చిక్కులు లేవు.

2). ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి, బిడ్ డాక్యుమెంట్, పాన్ కార్డ్ కాపీలు, కంపెనీ విషయంలో బోర్డు రిజల్యూషన్ మరియు ఫోటో ఐడీ, చిరునామా రుజువును బయానాతో పాటు సమర్పించాలి, దీనిని MSME AUCTION POOL ACCOUNT OF AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, కరెంట్ ఖాతా నం. 1921201121711599 AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ఐదవ మరియు ఆరవ అంతస్తు సన్నీ బిగ్ జంక్షన్ STC ఖస్రా నం. 64 నుండి 67, గ్రామ్ సుల్తానపురా న్యూ అతిష్ మార్కెట్ జైపూర్ 302020, IFSC కోడ్: AUBL0002011. ఆన్‌లైన్ బిడ్ సమర్పించిన తర్వాత, దానిని ఉపసంహరించుకోలేరు. ఇంకా బిడ్డర్ సమర్పించిన ఏదైనా EMD రద్దు చేయబడిన చెక్కు కాపీతో RTGS/NEFT యొక్క UTR/రిఫరెన్స్ నంబర్‌ను ఈ క్రింది ఇమెయిల్ IDలకు అంటే auction@aubank.in కు పంపాలి.

(3) ఆసక్తిగల పాల్గొనేవారు / బిడ్డర్లు అందరూ మరిన్ని వివరాల కోసం https://sarfaesi.auctiontiger.net & https://www.aubank.in/bank-auction వెబ్‌సైట్‌ను సందర్శించాలని అభ్యర్థించారు. ఇ-వేలం అమ్మకాల ప్రక్రియలో పాల్గొనడానికి నిబంధనలు & షరతులు మరియు auctions@aubank.in ఇమెయిల్ ద్వారా కూడా సంప్రదించవచ్చు.

**దయచేసి గమనించండి:** పైన పేర్కొన్న తేదీన టెండర్/ఇంటర్ సే బిడ్డింగ్ ద్వారా అమ్మకం గురించి పైన పేర్కొన్న రుణ ఖాతా యొక్క రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/తనఖాదారులకు నియమం 8(6) తో కలిపి చదవబడిన నియమం 9(1) కింద ఇది 15 రోజులు మరియు 30 రోజుల నోటీసు కూడా. ఇచ్చిన నోటీసు వ్యవధిలో రుణగ్రహీత వారి బకాయిలను పూర్తిగా తిరిగి చెల్లించకపోతే ఆస్తి అమ్మబడుతుంది.

తేదీ : 24/07/2026
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్

అధీకృత అధికారి
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

27-7pg4_27-7pg4.qxd 26/Jul/26 10:52 PM Page 1



వార్త

దుఃఖం అనేది శిక్ష కాదు, సంతోషం అనేది వరమూకాదు. రెండూ ఫలితాలే. అవి మన చర్యలననుసరించి మాత్రమే!

న- ఆర్‌జి ఇంగర్సాల్

# తగ్గేదేలే.. తగ్గకేంచేస్తాం!

'యువతకు ఉజ్వల భవితే మా సంకల్పం' అని చెప్తున్న కేంద్ర ప్రభుత్వం కాస్త ఆలస్యంగానైనా 'లీకు' వీరుల పని పట్టేందుకు నడుం కట్టిందనే చెప్పాలి. యువత భవిష్యత్‌ను కాలరాసిన 'నీట్' ప్రశ్న పత్రాల లీకుల నాడే ప్రభుత్వం స్పందించి ఉంటే'కాక్రోచ్ జనతాపార్టీ' ఉద్భవించేదే కాదు. 'జెన్‌జీ' ఉద్యమానికి మొగ్గ తొడిగేదే కాదు. పేపరు లీకు కేసుల్లో నిందితులకు వేగంగా శిక్షలు పడేలా ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ ప్రకటించడాన్ని స్వాగతిద్దాం. కానీ దొంగల పడ్డ ఆరు నెలలకు తస్మాత్ జాగ్రత్త! అంటూ మేమున్నామంటూ పోలీసులు బాధితులకు భరోసా ఇస్తే ఏంలాభం? అన్న చందాన ఈ వ్యవహారం సాగిన తీరే ఏమాత్రం బాగోలేదు. ఇంత ఆలస్యంగా నిర్ణయం తీసుకుని కూడా కేంద్ర ప్రభుత్వం ఇదితమ నిబద్ధతకు నిదర్శనం అని సోషల్ మీడియాలో చెప్పుకున్న సంగతులు వినేవారికి ఎబ్బెట్టుగా ఉన్నాయి. ఒక పక్కన కాక్రోచ్ విద్యార్థి సంఘాల ఆగ్రహంకట్టలు తెంచుకుని ఢిల్లీ పుర వీధుల్లో వీరంగమాడుతుంటే వారిని అణచివేయడానికి ఢిల్లీ పోలీసులు చేసారని వైరల్ అవుతున్న దమనకాండను కూడా దేశ ప్రజలంతా చూసారు. ఇలా జరుగుతోందేమిటి? అని బాధపడ్డారు కూడా. తలవని తలంపుగా అభిజిత్ దీప్‌కే అనే నిరుద్యోగి 'కాక్రోచ్' జనతాపార్టీకి ప్రాణం పోసినా వారి ఆశలు, ఆశయాలు రాజకీయాలు కాదు గనుకనే ఇప్పటికీ 'నీట్' లీక్‌కు బాధ్యులైనవారిని శిక్షించాలని కోరుతున్నారు. అందుకే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలనే ఏకైక డిమాండ్ మీదనే నిలబడి పట్టుపట్టి సాధించుకున్నారు. ఈ డిమాండ్ ఉభయ వర్గాల్లో 'కాక' రేపిందన్నది ఎవరూ కాదనలేని వాస్తవం. కేంద్ర ప్రభుత్వ ఎన్‌డిఎ పేరు మీద ఉన్నా పట్టువిడుపుల్లేకుండా సిజెపినా, బిజెపియా అనే ధోరణిలో వ్యవహారం నానింది. ఢిల్లీ ప్రధాన వీధుల్లో తమతోపాటు గళమెత్తిన ఏ రాజకీయ పార్టీతోనూ తమకు సంబంధం లేదని నిర్ద్వంద్వంగా ప్రకటించింది. 'నీట్-యుజీ' ప్రశ్నాపత్రం లీక్ అంశంపై కొనసాగుతున్న ఆందోళనలతో సిజెపి మూడు డిమాండ్లను ప్రభుత్వం ముందుపెట్టింది. 'నీట్' లీకులతో భంగపడిన విద్యార్థుల భవితవ్యాన్ని వారికి నష్టపరిహారాన్ని చెల్లించడం వంటి ప్రధాన విద్యార్థులకు సంబంధించిన డిమాండ్‌లున్నాయి. విద్యార్థులకు పరిహారం, కేసుల ఎత్తివేతకు కేంద్ర ప్రభుత్వం తరపున చర్చలలో కూర్చున్న మంత్రులు అంగీకరించారు. మరో పక్క'నీట్ తప్పిదాలకు ముగింపు పలకాలని తనముందు కొచ్చిన పిటీషన్‌లపై సుప్రీంకోర్టు కూడా ప్రభుత్వాన్ని ఆదేశించింది. అసలు 'నీట్' పరీక్షను అన్ని రాష్ట్రాల విద్యార్థులపై రుద్దుతున్న తీరునే విద్యార్థిలోకం తప్పు పడుతోంది. కాగా 'నీట్' పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వ ప్రతిసారీ గతి తప్పుతోంది. చెప్పాలంటే పకడ్బందీగా పరీక్షల నిర్వహణ చేపట్టలేకపోతోంది. తొలిసారి 2013లో నిర్వహించిన 'నీట్'పరీక్ష న్యాయపరమైనచిక్కులతో రద్దయ్యింది. 2015లో 'లీక్' అయి మళ్లీ నిర్వహించారు. 'లీక్'ల వ్యవహారం ఇదే మొదటిసారి కాదు. ప్రస్తుతమున్న వ్యవస్థలో ఇదే ఆఖరుసారి అని చెప్పలేని పరిస్థితులున్నాయి. ఢిల్లీలో విద్యార్థుల 'జెన్‌జీ' ఉద్యమం తీవ్రస్థాయిలో మొదలై అన్ని రాష్ట్రాల విద్యార్థులో చైతన్యం కలిగించాక, ప్రభుత్వంలో కదలిక మొదలైనట్లుంది. తాజాగా 'లీకేజ్ బాధ్యులకు పదేళ్ల జైలుశిక్ష, రూ.10కోట్ల జరిమానా అనే విధంగా గరిష్ట జరిమానా విధించే స్థాయిలో చట్టసవరణ చేస్తామంటోంది. అందుకు ప్రతిపాదనలు చేసింది. లీక్‌లపై విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ)లో భారీ ప్రక్షాళన చేపట్టింది. ఇదిలా ఉండగా మరోపక్క ఎన్‌టిఏ ఘనకీర్తిని రాజ్యసభలో విద్యాశాఖ సహాయ మంత్రి సుకాంతమజుందార్ వివరిస్తూ 24 మంది శాశ్వత సిబ్బంది, 124 మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులతో 'ఎన్టీఏ' నిర్వహిస్తున్నట్లు వివరించారు. కేవలం సిబ్బంది లేకపోవడం వల్లనే 'లీకు'లు అవుతున్నాయా? అనే సందేహం ఎవరికీ రాదు కానీ 'ప్రశ్నాపత్రాల రూపకల్పన, వాటి ప్రింటింగ్‌లోనూ భాగస్వాములైన వారిలో నిబద్ధత, నిజాయితీలు లేకనే అలా జరుగుతుండడం సహజం. కాగా ఎన్టీఏ ప్రక్షాళనలో భాగంగా ప్రభుత్వం మరో విధమైన లెక్కలకు ఆస్కారమిస్తోంది. అందులో విధులు నిర్వహిస్తోన్న 47మంది అధికారులపై వేటు వేసినట్లు ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. వారిలో ఎంతో నిబద్ధత కూడిన ప్రక్రియలో నిర్లక్ష్యం వహించిన ఆ ఉద్యోగులను బర్తరఫ్ చేసింది. ఈ చర్యలన్నీ జాతీయ స్థాయి పరీక్షలపై ప్రజలకున్న విశ్వాసాన్ని పునరుద్ధరిస్తాయా? లేదా?తెలుసుకోవాల్సిందే. ఇకపేపరు లీకుల నివారణ చట్టసవరణ ముసాయిదా బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదంతెలిపింది. దోషులకు ప్రస్తుతమూడు సంవత్సరాల కనిష్ట జైలుశిక్షను ఐదేండ్లకు పెంచాలన్నది ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. నీట్ ప్రశ్నపత్రాల లీకేజి జరిగి దాదాపు నాలుగుమాసాల తర్వాత మేల్కొని 'లీక్' వీరులకోసం పెంచిన శిక్షతో కొత్తచట్టం ఆమోదించబోవడం ఏలినవారి నిబద్ధతను ప్రశ్నిస్తోంది. పార్లమెంటులో ఐదు రోజులపాటు ఇదే అంశంపై విపక్షాలు పట్టుబట్టాయి. ఎట్టిపరిస్థితుల్లోనూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా వినా వేరే మార్గం లేదన్నాయి. పట్టువీడేది చెప్పకనే చెప్పారు. సిజెపి తాజా చర్చలు కూడా అదే డిమాండ్‌వల్లిస్తున్నాయి. ప్రధాన్ లేక ప్రధాని ఎవరు రాజీనామాచేస్తారో ఆలోచించుకోండని కాక్రోచ్ జనతా పార్టీ అల్టిమేటమ్ ఇచ్చింది. ఏదిఏమైనా ప్రభుత్వ విశ్వసనీయత ప్రస్తుతం ప్రశ్నార్థకమైంది. కేంద్ర మంత్రి రాజీనామా సిజెపి ఉద్యమాన్ని ఎటువైపు పరుగులు పెట్టిస్తుందో చూడాలి.



ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంత వరకూ విజయం సాధించలేడు.

ఎమర్సన్



ఎన్నో కష్టనష్టాలు అనుభవించిన తరువాత కాని, మనిషికి వినయం, వివేకంరాదు.

ఫ్రాంక్లిన్

# విద్య నాణ్యత పేరుతో అనుభవానికి పరీక్ష?

**ఉపాధ్యాయుల ఆత్మగౌరవం దెబ్బతింటే దాని ప్రభావం నేరుగా విద్యార్థులపై పడుతుంది. గురువును అనుమానంతో చూడడం కాదు, విశ్వాసంతో బలోపేతం చేయడం ప్రభుత్వాల బాధ్యత. విద్యా నాణ్యత పేరుతో తీసుకునే ప్రతి నిర్ణయం ఉపాధ్యాయుల మనోధైర్యాన్ని పెంచేదిగా ఉండాలి. దశాబ్దాల సేవ చేసిన గురువును మళ్లీ పరీక్షల ముందు నిలబెట్టడం కంటే, ఆధునిక బోధనా పద్ధతులపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం, డిజిటల్ విద్యలో ప్రావీణ్యం కల్పించడం, కృత్రిమ మేధస్సు ఆధారిత బోధనా సాధనాల వినియోగంపై అవగాహన కల్పించడం వంటి చర్యలు విద్యార్థులకు కూడా ఎక్కువ ప్రయోజనం చేకూరుస్తాయి.**



రామ కిష్టయ్య సంగన భట్ల

దేశ నిర్మాణంలో ఉపాధ్యాయుడి పాత్రకు ప్రత్యామ్నాయం లేదు. రాజ్యాంగం కల్పించిన విద్యా హక్కు సాకారం కావాలంటే పాఠశాలలుండాలి, పాఠ్యపుస్తకాలు ఉండాలి, మౌలిక సదుపాయాలు ఉండాలి. కానీ ఇవన్నింటికంటే ముఖ్యంగా నిబద్ధత, నైపుణ్యం, అనుభవం కలిగినఉపాధ్యాయుడు ఉండాలి. అందుకే ఉపాధ్యాయ నియామకాల్లో నాణ్యతా ప్రమాణాలను తీసుకురావాలనే ఉద్దేశంతో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)ను ప్రవేశపెట్టారు. ప్రారంభంలో ఈ నిర్ణయం విద్యా సంస్కరణగా ప్రశంసలు అందుకున్నప్పటికీ, కాలక్రమేణా అదే టెట్ ఇప్పటికే ఉద్యోగాల్లో కొనసాగుతున్న ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు కూడా తప్పనిసరిగా మారిన సందర్భాల్లో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. దశాబ్దాలుగా బోధనలో విశిష్ట సేవలందిస్తున్న ఉపాధ్యాయుడు మరోసారి పరీక్ష రాసి తన అర్హతను నిరూపించుకోవాల్సి రావడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్న ఇప్పుడు విద్యారంగంలో ప్రధాన చర్చగా మారింది. 2009లో విద్యా హక్కు చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్‌సీటీఈ) ఉపాధ్యాయ అర్హతకు దేశవ్యాప్తంగా కనీస ప్రమాణాలను నిర్దేశించింది. ఆ మార్గదర్శకాల ప్రకారం టెట్‌ను ప్రవేశపెట్టారు. కొత్తగా నియమితులయ్యే ఉపాధ్యాయులకు ఇది అవసరమనే విషయంలో పెద్దగా అభ్యంతరాలు వ్యక్తం కాలేదు. అయితే టెట్ అమలుకు ముందు నియమితులై, ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల పైనా ఈ నిబంధనలను వర్తింప జేయడం వివాదాస్పదమైంది. ఒకవైపు ఉపాధ్యాయులపై రోజురోజుకూ బాధ్యతలు పెరుగుతున్నాయి. తరగతి బోధనతో పాటు మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణ, విద్యార్థుల హాజరు నమోదు, వివిధ ప్రభుత్వ సర్వేలు, ఓటరు జాబితాల సవరణ, ఎన్నికల విధులు, జనగణన, సంక్షేమ పథకాల అమలు, డిజిటల్ డేటా నమోదు, తల్లిదండ్రుల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, పాఠశాల పరిపాలన ఇలా అనేక పనులు నిర్వహిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మరోసారి టెట్ పరీక్షకు సిద్ధం కావడం వారికి అదనపు భారం అవుతోంది. ముఖ్యంగా 45 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు గల ఉపాధ్యాయులు ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ మళ్లీ పోటీ పరీక్షలకు సిద్ధమవ్వాల్సి రావడం తీవ్ర ఒత్తిడిని కలిగిస్తోంది. ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులలో చాలామంది పదిహేను, ఇరవై, ముప్పై సంవత్సరాలకు పైగా సేవలందిస్తున్నారు. వేలాది మంది విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చారు. వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, పరిపాలనా అధికారులు, న్యాయమూర్తులు, ప్రజాప్రతినిధులను తీర్చిదిద్దిన గురువులే నేడు మరోసారి అర్హతను నిరూపించుకోవాల్సి రావడం సహజంగానే బాధను కలిగిస్తోంది. ఒక ఉపాధ్యాయుడి సామర్థ్యాన్ని అతని విద్యార్థుల విజయాలు, సేవా చరిత్ర, తరగతి గది నిర్వహణ, సామాజిక బాధ్యతలు తెలియజేస్తే, వాటిని పక్కనబెట్టి కేవలం ఒక ప్రశ్నాపత్రం ఆధారంగా అంచనా వేయడం న్యాయమా అనే ప్రశ్నకు విద్యాశాఖ సమాధానం చెప్పాల్సి ఉంది. టెట్‌పరీక్ష ప్రధానంగా బహుళైచ్ఛిక ప్రశ్నల రూపంలో నిర్వహించబడుతుంది. బాల మనోవిజ్ఞానం, బోధనా పద్ధతులు, భాష, గణితం, విజ్ఞానశాస్త్రం, సామాజికశాస్త్రం వంటి అంశాలపై ప్రశ్నలు ఉంటాయి. ఇవి సిద్ధాంతపరమైన అవగాహనను పరీక్షి ంచ గలవు. కానీ ఒక ఉపాధ్యాయుడి బోధనా నైపుణ్యం, విద్యార్థులను ప్రేరేపించే సామర్థ్యం, సమస్యలను పరిష్కరించే చాతుర్యం, విలువల




బోధన, తరగతి గది నిర్వహణ వంటి లక్షణాలను పూర్తిగా కొల వలేవు. అనుభవం ద్వారా వచ్చిన ప్రజ్ఞను ప్రశ్నాపత్రంతో కొలవడం సాధ్యం కాదని అనేక మంది విద్యావేత్తలు స్పష్టం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా పాఠశాల విద్యావ్యవస్థలో సుమా రు 95 లక్షలకు పైగా ఉపాధ్యాయులు సేవలందిస్తున్నట్లు కేంద్ర విద్యాశాఖ గణాంకాలు సూచిస్తున్నాయి. వీరిలో గణ నీయమైన సంఖ్యలో టెట్ అమలుకు ముందే నియమితులై నవారే. కొన్ని రాష్ట్రాలు వారికి మినహాయింపులు ఇచ్చాయి. మరికొన్ని రాష్ట్రాలు మాత్రం టెట్ ఉత్తీర్ణతను తప్పనిసరి చేశాయి. ఒకే దేశంలో ఒకే విధానానికి వేర్వేరు అమలు విధానాలు ఉండటం వల్ల ఉపాధ్యాయుల్లో అయోమయం నెలకొంది. ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి నిర్దేశిత ప్రమాణాలకు చేరని పాఠశాలలు కూడా ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో విధుల్లో ఉన్న ఉపాధ్యాయుల శక్తిని పరీక్షలకే పరిమితం చేయడం కంటే, పాఠశాలల విద్యా ప్రమాణాల పెంపుపై దృష్టి సారించడం అవసరమనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. పరీక్షలు నిర్వహించడం కన్నా తరగతి గదిలో బోధనా నాణ్యతను పెంచేకార్యక్రమాలు చేపట్టడం మరింత ప్రయోజనకరమని నిపుణులు సూచిస్తున్నారు. జాతీయ విద్యా విధానం-2020 ఉపాధ్యాయుడిని విద్యా వ్యవస్థకు కేంద్రబిందువుగా పేర్కొంది. ఉపాధ్యాయుడు జీవితాంతం నేర్చుకుంటూ ఉండాలని, సేవలో ఉన్న సమయంలోనూ నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించింది. అయితే ఆ విధానం కూడా పరీక్షలకే పరిమితం కాలేదు. శిక్షణ, పరిశోధన, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, తరగతి గది పరిశీలన, నూతన బోధనా విధానాల అవలంబన వంటి అంశాలకు ప్రాధాన్యంఇచ్చింది. అందువల్ల ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల విషయంలో కూడా అదే దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలోని అనేక దేశాల్లో సేవలో ఉన్న ఉపాధ్యాయులకు నిరంతర శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తారు. వారి తరగతులను పరిశీలించి సూచనలుఇస్తారు. బోధనా పద్ధతులను నవీకరించే కార్యశాలలు నిర్వహిస్తారు. విద్యార్థుల అభ్యాస ఫలితాలు, తల్లిదండ్రుల అభిప్రాయాలు, పాఠశాల పరిశీలన నివేదికలు వంటి అనేకఅంశాల ఆధారంగా వారి పనితీరును అంచనా వేస్తారు. ప్రతి కొన్నేళ్లకోసారి అర్హత పరీక్షలు నిర్వహించడం సాధారణ పద్ధతి కాదు. భారతదేశం కూడా పరీక్షా సంస్కృతికి బదులుగా నైపుణ్యాభివృద్ధి సంస్కృతిని పెంపొందించాల్సిన అవసరం ఉంది. ఉపాధ్యాయుల ఆత్మగౌరవం దెబ్బతింటే దాని ప్రభావం నేరుగా విద్యార్థులపై పడుతుంది. గురువును అనుమానంతో చూడడం కాదు, విశ్వాసంతో బలోపేతం చేయడం ప్రభుత్వాల బాధ్యత. విద్యా నాణ్యత పేరుతో తీసుకునే ప్రతి నిర్ణయం ఉపాధ్యాయుల మనోధైర్యాన్ని పెంచేదిగా ఉండాలి. దశాబ్దాల సేవ చేసిన గురువును మళ్లీ పరీక్షల ముందు నిలబెట్టడం కంటే, ఆధునిక బోధనా పద్ధతులపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం, డిజిటల్ విద్యలో ప్రావీణ్యం కల్పించడం, కృత్రిమ మేధస్సు ఆధారిత బోధనా సాధనాల వినియోగంపై అవగాహన కల్పించడం వంటి చర్యలు విద్యార్థులకు కూడా ఎక్కువ ప్రయోజనం చేకూరుస్తాయి. విద్యా నాణ్యత అనేది కేవలం పరీక్షలతో పెరగదు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, తగిన సంఖ్యలో ఉపాధ్యాయులు, ఆధునిక బోధనా సామగ్రి, నిరంతర శిక్షణ, సమర్థవంతమైన పర్యవేక్షణ, విద్యార్థి కేంద్రిత బోధన ఇవి అన్నీ కలిసివచ్చినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయి. టెట్ ఒక్కటే విద్యా ప్రమాణాలకు కొలమానం కాదనే విషయాన్ని పాలకులు గుర్తించాలి. ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల విషయంలో అనుభవానికి తగిన గౌరవం ఇవ్వాలి. ఇప్పటికే సేవలో ఉన్న ఉపాధ్యాయులను పదేపదే పరీక్షల బాట పట్టించడం వల్ల వారి సమయం, శ్రమ, మానసిక ప్రశాంతత దెబ్బతింటాయి. అదే సమయాన్ని వారు విద్యార్థుల అభ్యాసాభివృద్ధికి వినియోగిస్తే సమాజానికి ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది. ఉపాధ్యాయుడు పరీక్ష రాసే అభ్యర్థి కాదు పరీక్షలకు తరాలను సిద్ధం చేసే మహోన్నత గురువు. ఆయన జ్ఞానాన్ని, అనుభవాన్ని, సేవాస్ఫూర్తిని గౌరవించడం నాగరిక సమాజ లక్షణం. విద్యా నాణ్యతను పెంపొందించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని ఎవరూ వ్యతిరేకించరు. కానీ ఆ లక్ష్యం సాధించే మార్గం ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడేదిగా, వారి అనుభవాన్ని సద్వినియోగం చేసేదిగా, విద్యార్థి ప్రయోజనాలను ముందుంచేదిగా ఉండాలి. టెట్ పరీక్షలు విద్యా వ్యవస్థను బలోపేతం చేసే సాధనంగా నిలవాలి గానీ, ఇన్‌సర్వీస్

# 'అసమానతల అత్యవసర పరిస్థితి'లో ప్రపంచ మానవాళి

బుర్ర మధుసూదన్ రెడ్డి

నేడు ప్రపంచం అనేక సంక్షోభాలతో అతలాకుతలం అవుతున్నది. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను 2030 నాటికి సాధించడానికి అనేక నూతన ఆలోచనలకు పదును పెట్టాల్సి ఉన్నది. నేటిడిజిటల్ ప్రపంచం వాతావరణ ప్రతికూల మార్పులు, అభివృద్ధి కుంటుపడడం, అసమానతలు, పేదరికం, ఆకలి కేకలు, నిరుద్యోగం, సాంకేతిక తికమకలు, భౌగోళిక రాజకీయ అస్థిరతలు, సాయుధ సంక్షోభాలు, యుద్ధాల మోతలు లాంటి పలు సంక్లిష్ట సమస్యలతో సంసారం చేస్తున్నది. వీటిలో ప్రపంచ జనాభా నేడు అసమానతల విషవలయంలో చిక్కి విలవిలలాడుతున్నట్లుపలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఆర్థికశాస్త్ర నోబెల్ పురస్కార గ్రహీత 'జోసెఫ్ స్టిట్‌లిడ్జ్' అభిప్రాయం ప్రకారం నేటి డిజిటల్ ప్రపంచం 'అసమానతల అత్యవసర పరిస్థితి' లేదా ఇన్‌ఈక్వాలిటీ ఎమర్జన్సీ లో ఉందని హెచ్చరికలు చేశారు. ఇటీవల సౌత్ ఆఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రాంఫోసా ఏర్పాటు చేసిన జీ20 ఎక్స్‌ట్రార్డినరీ కమిటీ తయారు చేసిన నివేదికను విడుదల చేశారు. ఈ కమిటీకి నోబెల్ పురస్కార గ్రహీత జోసెఫ్ స్టిట్‌లిడ్జ్ చైర్మన్‌గా సేవలు అందించారు. నేటి విపరీత పరిస్థితుల్లో వెంటనే ఇంటర్నేషనల్ ప్యానెల్ ఆన్ ఇన్‌ఈక్వాలిటీని ఏర్పాటు చేసి అసమానతల విష వలయాలను తొలగించే ప్రయత్నాలను చేస్తూ, ప్రపంచ దేశాలకు మార్గ నిర్దేశనం చేయాలని సూచించడం కూడా జరిగింది. జీ20 ఎక్స్‌ట్రార్డినరీ కమిటీ అధ్యయనంలో పలు ఆసక్తికరమైన, ఆందోళనకరమైన అంశాలు బయటపడడం జరిగింది. 2000-04 మధ్య కాలంలో 1శాతం ప్రపంచ సంపన్నులు 41శాతం నూతన సంపదలను సొంతం చేసుకున్నారని, 50 శాతం ప్రపంచ పేద జనాభా



కేవలం 1శాతం సంపదను మాత్రమే పొందారని తెలుస్తున్నది. ఈఅసమానతలను తగ్గించడానికి ప్రభుత్వాలచొరవ, పాలసీల తయారీ, అంతర్జాతీయ సమాజ ఏకీకరణ జరగాలని కూడా సూచించారు. సంపన్నుల ఆదాయంతో పాటు సంపద కూడా అనేక రెట్లు పెరుగుతున్నట్లు, అట్టడుగు పేదలకు బతుకు వెతలు, జీవనోపాధ సంఘర్షణలు కొనసాగుతున్నట్లు స్పష్టం అవుతున్నట్లు నివేదిక సూచిస్తున్నది. 83శాతం ప్రపంచ దేశాల్లో 90శాతం ప్రపంచ జనాభా ఉన్నదని, అసమానతలు పెరిగినపుడు ప్రజాస్వామ్యస్ఫూర్తి పూర్తిగా పలుచబడుతుందని, అశాంతి పురుడు పోసుకుంటుందని తెలిపారు. ఒక శాతం సంపన్నుల సగటుసంపద పెరుగుదల 1.3 మిలియన్ డాలర్లు ఉండగా, 50 శాతం పేద జనాభా సగటు ఆదాయం/సంపద కేవలం 585 డాలర్లు పెరిగిందనే సంచలన విషయాలను బహిర్గత పరిచింది. ప్రపంచ స్థాయిలో ఆదాయ మార్గాలు పెరగడంతో ప్రజల్లో అసమానతలు కొంత తగ్గుతున్నట్లు తెలియజేస్తున్నారు. ఎన్నిజరిగిన ఉత్తర దేశాలకు, దక్షిణదేశాలకుమధ్య ఆదాయ వ్యత్యాసాలు అధికంగా ఉన్నట్లు తేల్చారు. అధ్య యన సంస్థ సూచనల ప్రకారం సంపన్నులు, బహుళజాతి కంపెనీలపై తగు రీతిలో పన్నులను పెంచడం, దేశాలు స్థానిక ప్రజల కేంద్రంగా అభివృద్ధి పథంలో నడవడంతో పాటు ఆయా దేశాల్లోని సంపన్నులపై పన్నులను పెంచ డం జరగాలని సూచించింది. వివిధ దేశాల మధ్య సాను కూల సంబంధాలు బలపడడం, అంతర్జాతీయ వాణిజ్యం పెరగడం, పర్యావరణహిత అభివృద్ధికి బాటలు వేయడం నిరంతరం జరగాలని అభిప్రాయపడింది. నేను బాగుండాలంటే నా చుట్టు ఉన్న జనులు, పర్యావరణం కూడా బాగుండాల్సిందే' అనే సరికొత్త భావనలను చిగురింపజేయాలి. ప్రజల మధ్య సంఘీభావం, సమానత్వం, సుస్థి

# అవినీతి జాతరను కట్టడి చేయలేమా!



మేకిరి దామోదర్

మన దేశం, రాష్ట్రాలలో అవినీతికి పాల్పడుతున్న అధికారులకు అడ్డు అదుపు లేకుండాపోతోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవినీతి నిరోధక(ఏసీబీ)శాఖ దాడులు జరపడం అభినందనీయమే, కానీ శిక్షలు పడడంలో జాప్యం జరగడంతో అవినీతి బట్టబయలవుతోంది. కానీ ఆ అధికారులు భయపడటంలేదు. స్వతంత్ర తక్షణ విచారణ, కఠిన శిక్షలు అమలుచేసే వ్యవస్థ కా(రా)వాలి? అప్పుడే పాలన వ్యవస్థలో వేళ్లానుకపోయినా అవినీతి కూకటివేళ్లతో పెకిలించవచ్చు. ఒకప్పుడు ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి ఉందనే ఆరోపణలు వినిపించేవి. ఇప్పుడు మన రాష్ట్రంలో ఇటీవల వరుసగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) నిర్వహిస్తున్న దాడులు ప్రజలను విస్మయానికి గురిచేస్తున్నాయి. ఒక్కోఅధికారి ఇంటిపై దాడి చేస్తే గుట్టల కొద్దీ నగదు, కిలోల కొద్దీ బంగారం, వెండి, ఖరీదైన విల్లాలు, లగ్జరీ కార్లు, విలువైన ప్లాట్లు, ఎకరాల కొద్దీ భూములు, బినామీ పెట్టుబడులు, భారీ బ్యాంకు డిపాజిట్లు వెలుగులోకి వస్తున్నాయి. రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్, రోడ్లుభవనాలు, హెచ్‌ఎండీఏ, మెట్రోవాటర్ వర్క్స్, రవాణా వంటి కీలక శాఖల్లో బయటపడుతున్న ఈ అక్రమ ఆస్తులు ప్రభుత్వ వ్యవస్థల్లో అవినీతి ఎంతలోతుగా వేళ్లానుకుపోయిందో తెలియజేస్తున్నాయి. అయితే ప్రజలను వేధిస్తున్న అసలు ప్రశ్న మాత్రం ఒక్కటే. దాడులు, అరెస్టులు జరుగుతున్నాయి. కానీ ఆ తర్వాత ఏమవుతోంది? కేసులు ఏళ్ల తరబడి కోర్టుల్లో నత్తనడకన సాగుతుండగా, అక్రమంగా కూడబెట్టిన ఆస్తులు ప్రభుత్వ ఖజానాకు ఎందుకు చేరడం లేదు? ఈ ప్రశ్నకు సమాజం సమాధానం కోరుతోంది. అంతర్జాతీయ పారదర్శకత సంస్థ అవినీతి అభివృద్ధికి అతిపెద్ద అడ్డంకిగా పేర్కొంటోంది. ప్రపంచ బ్యాంకు అంచనాల ప్రకారం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రతి సంవత్సరం ట్రిలియన్ల డాలర్ల మేర అవినీతి, లంచాల రూపంలో నష్టం జరుగుతోంది. భారతదేశంలో కూడా కేంద్ర విజిలెన్స్ కమిషన్, సీబీఐ, రాష్ట్ర ఏసీబీలు ప్రతి సంవత్సరం వందలాది కేసులు నమోదు చేస్తున్నప్పటికీ, శిక్షలశాతం ఆశించిన స్థాయిలో ఉండడం లేదు. రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో అధికారులు పట్టుబడుతున్నా, విచారణలు పూర్తవ్వడానికి ఐదునుంచి పది సంవత్సరాలు పట్టే సందర్భాలు ఉన్నాయి. కొందరు పదవీ విరమణ పొందేవరకు కూడా కేసులు తేలడం లేదు. ఈజాప్యమే అవినీతి అధికారుల్లో భయాన్ని తగ్గిస్తోంది. మరోవైపు అవినీతికి, రాజకీయ అవినీతి తోడవడం



ఒక కారణమే!. ప్రభుత్వ ఉద్యోగి సంపాదించే ప్రతిరూపాయి ప్రజల పన్నుల ద్వారానే వస్తుంది. అలాంటి వ్యక్తి చట్టవిరుద్ధంగా వేల కోట్ల విలువైన ఆస్తులు కూడబెడితే, ఆ సంపద అసలు యజమానులు ప్రజలే. అయినప్పటికీ కేసులు పెండింగ్‌లో ఉన్నాయనే కారణంతో ఆస్తులు సంవత్సరాల తరబడి అలాగే ఉండిపోతున్నాయి. న్యాయపరమైన ప్రక్రియ పూర్తయ్యాక మాత్రమే శాశ్వత స్వాధీనం సాధ్యమైనా, విచారణలను వేగవంతం చేసి అక్రమ ఆస్తులను ప్రభుత్వానికి జమ చేసే వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. స్వాధీనం చేసుకున్న నిధులను విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, సాగునీటి ప్రాజెక్టులు వంటి ప్రజా ప్రయోజనాల కోసం వినియోగిస్తే సమాజానికిప్రత్యక్ష లాభం చేకూరుతుంది. అవినీతిని అరికట్టేందుకు కేవలం దాడులుసరిపోవు. అవినీతి చేయాలనే ఆలోచన వచ్చినప్పుడే భయం కలిగించే పాలనా వ్యవస్థ అవసరం. అందుకోసం కొన్ని కీలక సంస్కరణలు అత్యవసరం. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల కోసం ప్రత్యేక వేగవంతమైన కోర్టులు ఏర్పాటు చేయాలి. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఆస్తుల వివరాలను డిజిటల్ రూపంలో ప్రజలకు అందుబాటులోఉంచాలి. బినామీ ఆస్తుల గుర్తింపుకు కృత్రిమ మేధ, డేటా అనలిటిక్స్, డిజిటల్ లావాదేవీల సమగ్ర విశ్లేషణను వినియోగించాలి. ప్రభుత్వ కొనుగోళ్లు, టెండర్లు పూర్తిగా పారదర్శక ఈ గవర్నెన్స్ విధానంలో నిర్వహించాలి. అవినీతిని బయటపెట్టే విజిల్‌బ్లోయర్లకు సమగ్ర రక్షణ కల్పించాలి. శిక్షలు ఖరారైన అధికారులకు జీవితకాలం ప్రభుత్వ ఉద్యోగాలు, కాంట్రాక్టులు, ప్రజాప్రతినిధి పదవులకు అనర్హత వంటి కఠిన నిబంధనలు అమలు చేయాలి. సింగపూర్, హాంకాంగ్ వంటి దేశాలు స్వతంత్ర అవినీతి నిరోధక సంస్థలు, వేగవంతమైన విచారణలు, కఠిన శిక్షల ద్వారా ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని పెంచిన వాస్తవం గ్రహించి మన దగ్గర అమలు చేయాలి. భారతదేశం కూడా అదే దిశగా మరింత దృఢమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. నిజాయితీకి గౌరవం పెరిగితేనే ప్రజాస్వామ్యానికి బలం. 'అవినీతి వటవృక్షానికి తల్లి వేరు రాజకీయ అవినీతే' దాన్ని సమూలంగా నిర్మూలించినప్పుడే అభివృద్ధి సుసాధ్యం. అవినీతి అధికారి ఇంటి నుంచి కోట్ల రూపాయలు బయట పడటం వార్త మాత్రమే. కానీ ఆ కేసులో త్వరగా తీర్పు రావడం, అక్రమ ఆస్తులు ప్రభుత్వ ఖజానాకు చేరడం, నేరస్థుడికి కఠిన శిక్ష పడటం అదే నిజమైన ప్రజా న్యాయం. అరెస్టులు సంచలనం సృష్టిస్తాయి. శిక్షలే మార్పు తీసుకొస్తాయి. దాడులు అవినీతిపై తొలి అడుగు మాత్రమే. చివరి అడుగు మాత్రం వేగవంతమైన విచారణ, నిష్పాక్షిక న్యాయం, అక్రమ ఆస్తుల స్వాధీనం, నిజాయితీకి గౌరవం కల్పించే పాలనా వ్యవస్థ. ప్రజల కష్టార్జిత పన్నులతోనడిచే ప్రభుత్వ వ్యవస్థలో రాజకీయ నాయకుల కుంభకోణాలైనా, అధికారు ల అవినీతి అయినా జాతర కారాదు? నిజాయితీకి పరీక్ష అనే పరిస్థితి కొనసాగ కూడదు. చట్టం, న్యాయం ముందు ప్రతి ఒక్కరూ సమానమే అనే నమ్మకం ప్రజల్లో బలపడా లంటే అవినీతికి తావులేని పాలన, ఆలస్యం లేని న్యాయం, రాజీ లేని శిక్షలు తప్పనిసరి. అదే నిజమైన సుపరిపాలనకు పునాది. అదే ప్రజాస్వామ్యానికి అసలైన

## ప్రజావాక్కు



### విరాళాల చోరీ చిన్న విషయం కాదు

**అయోధ్య** రామాలయంలో భక్తుల విరాళాలు చోరీ సంఘటన చిన్న విషయం ఏం కాదు! పటిష్ట నిఘా వ్యవస్థ ఉన్నా దేవుని సొమ్ము దొంగిలించటానికి ఒడిగట్టారంటే వారికి కించిత్తు కూడా దైవచింతన, పాపభీతి లేదని అర్థమవుతోంది. శతాబ్దాలుగా పోరాడి నిర్మించుకున్న ఈ భవ్య శ్రీరామ ఆలయంలో ఇలాంటి తుచ్ఛ సభ్యులు, ఉద్యోగులు ఉండటానికి వీలులేదు. ఒకప్రక్క హిందువులందరూ దేవాలయాలను ప్రభుత్వ అజమాయిషీ నుంచి విముక్తం చేయాలని కోరుకుంటుంటే, ప్రైవేట్ ట్రస్టులు ఈ విధంగా వ్యవహరిస్తే ఇక దిక్కేది. దేవుడి సొమ్ము మీద చెయ్యేసిన వాడికి మన పూర్వపు రాజులు విధించిన శిరచ్ఛేదన వంటి శిక్షలు అమలు చేయాలి.

- కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

### పెరుగుతున్న మూఢనమ్మకాలు

**టీవీలు** ప్రజలకు చైతన్యంచెయ్యవలసిన బాధ్యత ఉంది. అసలు టీవీలు పత్రికలు, రేడియోలు అన్ని కూడా ప్రజలను జ్ఞానవంతులుగా చెయ్యటానికి, ప్రపంచంలో జరిగే రకరకాల సంఘటనలు తెలియచేయటానికి ఏర్పడ్డాయి. మరి అలా చెయ్యకుండా ప్రజలను మూఢులుగా చేసే కార్యక్రమాలు చూపిస్తున్నాయి. అందువలన అవి అన్నీ నిజమేననుకొని ప్రజలు మూఢనమ్మకాలవైపు పరుగెడుతున్నారు. ఈమధ్య వశీకరణం అంటూ కొంతమంది ప్రజలను దోచుకుంటున్నారు. మేము కొండజాతివారం, ఈ మంత్రం మావంశ పారంపర్యంగా నేర్చుకున్నాను, అన్నీ రకాల సమస్యలు తీరుస్తాను, ఉద్యోగం ,ఆరోగ్యం కోర్టు సమస్యలు ఇట్టేతీరుస్తాము. ఈకనపడే నంబర్లకు ముందుగా డబ్బు పంపండి, సమస్య తీరకపోతే డబ్బు వాపసు అంటూ మోసం చేస్తున్నారు. ఇలా ఎంతకాలం మోసపోవాలి. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి.

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### అంతా రాజకీయమే

**ఆప్తులు** అర్థాంతరంగా మరణిస్తే రాజకీయాలకు స్వస్తి పలికినవారు పదవులను తృణప్రాయంగా భావించి వాటిని వదులుకున్నవారు చాలా తక్కువగా ఉంటారు. కానీ వారి వారసులమంటూ రాజకీయాల్లోకి వస్తున్న వారు ఎన్నికల్లో పోటీచేస్తున్నవారు గెలిచినమూడోరోజు మంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్నవారు, పదవుల కోసం ఆప్తులైన వారికివెన్నుపోటు పొడుస్తున్న వారు కోకొల్లలు.

- కె.రామారావు, హైదరాబాద్

### పీ.ఎఫ్ నిబంధనలు సక్రమంగా అమలవుతాయా?

**గతంలో** ప్రావిడెంట్ ఫండ్ (పీ.ఎఫ్) డబ్బు తీసుకోవడం చాలా శ్రమతో కూడుకున్న పని. 'చెప్పులు అరిగినా పీఎఫ్ డబ్బులు దొరకడం కష్టం' అనే నానుడి అప్పట్లో ప్రచారం ఉద్యోగుల్లో ప్రబలంగా ఉండేది. సాంకేతిక యుగంలో, పీఎఫ్ డబ్బులు తీసుకునే ప్రక్రియ మెరుగుపడింది. పీ.ఎఫ్ క్లెయిమ్ దరఖాస్తులు, పెన్షన్, బీమా ప్రయోజనాలను ఇరవై రోజుల్లోగా పరిష్కరించేందుకు కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ కొన్ని నిబంధనలను అమలులోకి తీసుకుని రావడం మంచి పరిణామం. ఈవ్యవధిలో క్లెయిమ్ ఆలస్యమైతే, దానికి 'ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్' కార్యాలయ మే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఆ డబ్బుపై 12 శాతం వడ్డీ చెల్లించాలని ఆదేశించడం జరిగింది. ఈ కొత్త నిబంధనలను ప్రకటనల వరకే పరిమితం కాకుండా సరిగ్గా అమలు చేస్తే, అది దేశవ్యాప్తంగా ఉన్న ఈ.పీ.ఎఫ్ ఓ చందాదారులకు ఇదో ప్రయోజనం.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### గొప్పలు చెప్పకుంటున్న ఎమ్మెల్సీలు

**ప్రస్తుతం** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమిగా ఏర్పడిన ప్రభుత్వం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిర్ణయాలకు లోబడి పని చేస్తూ ఉన్నది అన్నది చర్విత చరణం. ఇలాంటి ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సూచనలతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని నిర్ణయాలను మాసిఫార్సులతోనే, విజ్ఞప్తితోనే చేస్తున్నారని ప్రచారం చేసుకునే అత్యంత అదృష్టవంతులైన ఎమ్మెల్సీలు, కొన్ని ఉపాధ్యాయసంఘాల నేతలునిస్సిగ్గుగా ప్రకటించుకోవడం విచారించదగ్గ విషయం. నిజంగా ఉపాధ్యాయుల సాధకబధకాలను, సమస్యలను ఒక వాణిగా చేసి వినిపించాల్సినబాధ్యత ఉపాధ్యాయులు ఎన్నుకున్నఎమ్మెల్సీలపై ఉన్నది. ఉపాధ్యాయులు తెలియజేసిన సమస్యలను ఏవైతే ప్రభుత్వం పరిష్కరిస్తుందో వాటిని మేము చెప్పడంవల్ల పరిష్కరించారని గొప్పలు చెప్పుకుంటున్నారు.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### దివ్యాంగులైన టీచర్ల ఇబ్బందులు

**రాష్ట్రంలో** ఉన్న వివిధ గురుకులాల్లో విద్యాబోధన చేస్తున్న వైకల్యం కలిగిన వికలాంగుల లెక్చరర్స్, టీచర్స్, సమస్యలు పరిష్కారంచేయాలి. వైకల్యం గురువులను విద్యార్థులు హేళన చేస్తున్నారు. లెసన్స్ వినడంలేదు. దృష్టిలోపం కలిగిన అంధులు రాత్రిపూట నైట్ స్టడీ డ్యూటీలో ఇబ్బంది పెడుతున్నారు. వివిధ రాకలైన వైకల్యం కలిగిన వికలాంగుల గురువులను నైట్ స్టడీ డ్యూటీ నుండి మినహాయించాలి.

-కదురు శ్రీనివాస్, వరంగల్

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి | ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

27MN 5 PG-GNT_27MN 5 PG-GNT.qxd 26-07-2026 PM 11:32 Page 1



# గుంటూరులో ఆగస్టు 7-9 వరకు బి2 బిజినెస్ ఎక్స్‌పో-2026

### 150 స్టాల్స్‌తో భారీ ప్రదర్శన

### యువ పారిశ్రామికవేత్తలకు కొత్త అవకాశాల వేదిక

గుంటూరు మెడికల్ , జూలై 26(ప్రభాతవార్త): గుంటూరు నగరంలోని బండ్లమూడి గార్డెన్స్‌లో ఆగస్టు 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న బి2 బిజినెస్ ఎక్స్‌పో-2026 పోస్టర్‌ను ప్రముఖ రాజకీయవేత్త జూపూడి రంగరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒకప్పుడు కుటీర పరిశ్రమలు దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని, ప్రస్తుతం యువత ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని కొత్త వ్యాపార అవకాశాలను సృష్టిస్తూ పారిశ్రామిక రంగంలో ముందుకు సాగడం అభినందనీయమని అన్నారు.మహిళా పారిశ్రామికవేత్తలు కూడా ఈ ఎక్స్‌పోల్లో పాల్గొని తమ ఉత్పత్తులు, సేవలను ప్రదర్శించాలని ఆయన కోరారు. ప్రభుత్వం స్వయం ఉపాధి, పారిశ్రామిక ప్రోత్సాహక పథకాల ద్వారా అర్హులైన పారిశ్రామికవేత్తలకు తక్కువ హామీలతో రూ.20 లక్షల వరకు రుణాలు అందిస్తున్న నేపథ్యంలో, వాటిని సద్వినియోగం చేసుకుని కొత్త వ్యాపారాలు ప్రారంభించాలని సూచించారు.ఈ సందర్భంలో బి2 బిజినెస్ ఎక్స్‌పో అధ్యక్షులు కుమ్మమూరి శ్రీధర్ బాబు, కార్యదర్శి కె. హేమంత్, కోశాధికారి కె. బాలకృష్ణ, ధృతి హాస్పిటల్స్ సీఈవో డాక్టర్ రేపూరి హరికృష్ణ మాట్లాడుతూ యువతను వ్యాపార, పారిశ్రామిక రంగాల వైపు ప్రోత్సహించడమే ఎక్స్‌పో ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ స్వయం ఉపాధి, పారిశ్రామిక ప్రోత్సాహక పథకాలను వినియోగించుకుని యువత విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు.గుంటూరు-విజయవాడ ప్రాంతం వేగంగా వాణిజ్య, వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని, కొత్త పరిశ్రమలు, స్టార్టప్‌ల ఏర్పాటుకు ప్రస్తుతం అనుకూల పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఎక్స్‌పోలో సుమారు 150 ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖ సంస్థలు, పారిశ్రామికవేత్తలు, స్టార్టప్‌లు, సేవా సంస్థలు పాల్గొంటాయని వెల్లడించారు. స్టాల్ ఏర్పాటు చేసుకోవాలనుకునే వారు ముందస్తుగా నిర్వాహకులను సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎక్స్‌పో కన్వీనర్ ఎం. రవికుమార్, కోకన్వీనర్ కె. బద్రి, ఏపీబీఎస్ఎస్ఎస్ అధ్యక్షులు కోనూరు సతీష్ శర్మ, కోకన్వీనర్ ఎ. రమణమూర్తి, జీఎస్టీ న్యాయవాది సుందర రామశర్మ, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, హనుమప్రసాద్, రామకృష్ణ పరమహంస తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో ఘనంగా రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు

మంగళగిరి, జూలై 26, ప్రభాతవార్త : న్యూ నవ్యాంధ్ర ఫిట్‌నెస్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అనుబంధంగా గుంటూరు జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. మంగళగిరి పట్టణంలోని గౌతమ్ బుద్ధ రోడ్డు




వెంబడి గల ఈద్గా ఫంక్షన్ హాల్ వేదికగా ఈ పోటీలు నిర్వహించారు. పోటీలోని విజేతలకు మెడల్, సర్టిఫికెట్, మెడల్స్ ను జనసేన నాయకులు, ఆప్కో, మున్సిపల్ మాజీ చైర్మన్ గంజి చిరంజీవి అందజేశారు

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

గుంటూరు క్రైమ్, జులై26, ప్రభాతవార్త: గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ చర్యల్లో భాగంగా ఆదివారం అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, చెడు నడత కలిగిన వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు వారికి చట్టాలను గౌరవిస్తూ సత్ప్రవర్తనతో



జీవించాలని, నేరప్రవృత్తిని పూర్తిగా విడనాడాలని, ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని సూచించారు. సమాజంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని స్పష్టం చేశారు. అలాగే రౌడీ షీటర్లు, నేరప్రవృత్తి కలిగిన వ్యక్తుల కదలికలపై జిల్లా వ్యాప్తంగా పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతున్నారని, ప్రజల భద్రతకు విఘాతం కలిగించే వారిపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు కొనసాగిస్తామని తెలిపారు. ప్రజల సహకారంతో జిల్లాలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయడానికి గుంటూరు జిల్లా పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు..

## బాధితురాలు ఫిర్యాదు

గుంటూరు క్రైమ్, జులై26, ప్రభాతవార్త: దుకాణం కూల్చివేసిన ఘటనలో పట్టాభిపురం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం విజయవాడకు చెందిన షేక్ జాహిరా కు గుంటూరు దేవాపురం 5/2 లైన్ ప్రాంతంలో ఇల్లు, షాపులు ఉన్నాయి. షాపులను అద్దెకు ఇచ్చింది. జూన్ 26వ తేదీన ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు షాపులను కూల్చి వేస్తున్నారని అద్దెకు వుండేవారు ఫోన్ చేశారు. జాహిరా తన భర్తను తీసుకుని ఘటనా స్థలానికి చేరుకుంది. అక్కడ ఉన్న వ్యక్తులను షాపులు ఎందుకు కూల్చివేస్తున్నారని ప్రశ్నించింది. తాము షాపుల్ని కొనుగోలు చేశామని దుర్భాషలాడుతూ అవమానకరంగా ప్రవర్తించారు. దింతో బాధితురాలు పట్టాభిపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పలువురిపై కేసు నమోదు

గుంటూరు క్రైమ్, జూలై26, ప్రభాతవార్త: పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్‌లో యువకుడిపై దాడి జరిగిన ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఫిర్యాదుదారు మక్కెన భర్గవ్, విద్యానగర్ నివాసి, ప్రస్తుతం యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)లో ఎంబీఏ చదువుతున్నాడు. సెలవుల నిమిత్తం గుంటూరుకు వచ్చిన ఆయన ఫిర్యాదు మేరకు, ఈ నెల21వ తేదీన సాయి చౌదరి తన కారును నిర్లక్ష్యంగా నడిపి ఫిర్యాదుదారి వాహనాన్ని ఢీకొట్టే పరిస్థితి తీసుకురాగా, ప్రశ్నించడంతో దుర్భాషలాడినట్లు పేర్కొన్నారు. అనంతరం శుక్రవారం సాయంత్రం సుమారు 4.00 గంటలకు విద్యానగర్‌లోని అంబికా మోటార్స్ వద్ద ఫిర్యాదుదారు ఉండగా, సాయి చౌదరి, అజీజ్, వినయ్ నాయుడు, మరికొందరు కలిసి అతనిని దుర్భాషలాడి, చేతులు, కాళ్లతో దాడి చేసినట్లు, వినయ్ నాయుడు చెక్క కర్రతో తలపై కొట్టడంతో గాయాలయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. గాయపడిన భర్గవ్‌ను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, గుంటూరుకు తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనపై ఫిర్యాదు స్వీకరించి సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## .అమ్మవారికి సారే సమర్పించిన మహిళలు..

ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), జూలై 26, ప్రభాతవార్త : మండలంలోని మేజర్ పంచాయతీ ముట్లూరు గ్రామానికి చెందిన మహిళలు ఆషాఢ మాసం సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామంలో గల అద్దంకమ్మ, పాలమ్మ, లక్ష్మీ తిరుపతమ్మ తల్లి అమ్మవార్లకు ఊరేగింపుగా వెళ్లి ఆదివారం సారే సమర్పించారు. అర్చకుడు రమేష్ ఆధ్వర్యంలో కనుల పండుగగా కార్యక్రమం జరిగింది.



ముందుగా గుమ్మడికాయ కొట్టి అమ్మవారి సారే ఊరేగింపును ప్రారంభించారు. 108 మంది మహిళలు కనక తప్పెట్లు మూతలతో బాణా సంచారం కళ్ళు పూతలతో అంగరంగ వైభవంగా ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా భక్తిశ్రద్ధలతో స్థానిక మహిళ భక్తుల సహకారంతో గ్రామంలోని అన్ని దేవస్థానాల సంబంధించిన అమ్మవార్లకు సారే సమర్పించటం జరుగుతుందన్నారు. ఆషాడమాసంలో సారే సమర్పించడం వల్ల అద్దంకమ్మ తల్లి, లక్ష్మీ తిరుపతమ్మ తల్లి, మహాలక్ష్మమ్మ తల్లి, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి, పట్టాభి రామస్వామి దేవస్థానంలోని అమ్మవార్ల కృపాకటాక్షాలతో నిండు నూరేళ్లు, సుఖ సంతోషాలతో జీవిస్తారన్నారు. కార్యక్రమానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

# గుంటూరు వార్త

## తీసుకొనే ఆహారం వల్లే యుక్త వయస్కులలో గుండెజబ్బులు

### డాక్టర్ దాసరి అనూష

గుంటూరు మెడికల్, జూలై 26(ప్రభాత వార్త)నేడు యుక్త వయస్కులలో గుండె జబ్బులకు, తీసుకునే ఆహారమే జీర్ణాశయంలో కీలకపాత్ర పోషిస్తుందని హైదరాబాద్ ఏఐజీ హాస్పిటల్స్ ఫిజిషియన్ డాక్టర్ దాసరి అనూష అన్నారు. శనివారం రాత్రి జీఎంఏ హాల్లో ఐఎంఏ గుంటూరు శాఖ ఆధ్వర్యంలో వైద్యులకు నిర్వహించిన నిరంతర వైద్య విద్యా కార్యక్రమంలో డాక్టర్ అనూష ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు .సమావేశానికి ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ టి. సేవ కుమార్ అధ్యక్షత వహించారు .డాక్టర్ అనూష జీర్ణవ్యవస్థ పరిరక్షణలో ఆహారం బయో మార్కర్స్ అనే అంశంపై



వైద్యుల నిరంతర వైద్య విద్యా కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ టి .సేవ కుమార్, వక్తలు డాక్టర్ దాసరి అనూష, డాక్టర్ కె.లావణ్య, డాక్టర్ సి.హెచ్ .శ్రీనివాసరెడ్డి..

ప్రసంగిస్తూ మన తీసుకునే ఆహారంపైనే మన ఆరోగ్యం పూర్తిగా ఆధారపడి ఉంటుందన్నారు. ప్రోటీన్స్ ఫ్యాట్స్, కార్బోహైడ్రేట్స్ మినరల్స్, విటమిన్స్ శరీర అవసరాలకు సరిపడా తీసుకున్నప్పుడే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమవుతుందన్నారు. ఆహారంలో శాఖాహారం ఎక్కువగా ఉండే జీర్ణాశయం ఆరోగ్య పరిరక్షణకు దోహదపడే బ్యాక్టీరియా ఉత్పత్తి అవుతుందన్నారు. మాంసాహారులలో ఆరోగ్యానికి హాని కలిగించే బ్యాక్టీరియా ఉత్పత్తి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఎలాంటి ఆహారం తీసుకున్న జీర్ణాశయంలో ఆహారం మార్పు చెందే మార్పులపైనే ఆరోగ్యం ఆధారపడి ఉంటుందన్నారు .ఆహారంతో పాటు శారీరక వ్యాయామం, సరిపడా సరైన నిద్ర ఉన్నప్పుడే శరీర అవయవాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. వయస్సును బట్టి అవసరమైన నిద్రకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరిలో నేడుమానసిక ఒత్తిడి ఆందోళనలు ఎక్కువయ్యాఅని, ఇవన్నీ కలిసి చివరకు అధిక బరువుకు, మధుమేహంకు, అధిక రక్తపోటుకు చివరగా గుండెపోటుకు యుక్త వయసులోనే కారణమవుతున్నాయి అన్నారు . ప్రజలందరూ పౌష్టికాహారం, శారీరక వ్యాయామం ,సరైన నిద్ర ,మానసిక ఒత్తిడి ఆందోళనకు దూరంగా ఉండే పరిస్థితులను ఏర్పరచుకున్నప్పుడే సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. సభలో పాల్గొన్న ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ కె .లావణ్య మాట్లాడుతూ వివిధ రకాల డయాబెటిక్ మందులు ,వాటి కాంప్లికేషన్స్, ఇన్సులిన్ వాడిన, షుగర్ నియంత్రణలోకి రానివారికి, ఒబెసిటీ గల వారికి సెమ గ్లూటైడ్ ఎంతగానో మేలు చేస్తుందన్నారు. అంతేకాక మూత్రపిండాలు ,గుండె సంబంధ సమస్యలను తగ్గిస్తుందన్నారు .అయితే మందుమాత్రం వైద్యుని పర్యవేక్షణలోనే వాడాలన్నారు , మందు ప్రారంభించే ముందు కంటిలోని రెటినో పతినీ ,ప్యాంక్రియా టైటిస్, గా ల్ బ్లాడర్ స్టోన్స్, థైరాయిడ్ క్యాన్సర్ తదితర సమస్యలున్నవారు వాడకుండా ఉండడమే మంచిది అన్నారు .ఏది ఏమైనా మధుమేహ బాధితులకు ,అధిక బరువు గల వారికి సెమా గ్లూటైడ్ ఒక వరమన్నారు. సభాధ్యక్షులు డాక్టర్ టి.సేవ కుమార్ మాట్లాడుతూ పూర్తి చికిత్స కలిగిన క్షయ వ్యాధి ఇంకా వ్యాప్తి చెందుతూనే ఉందని, ప్రైవేటు వైద్యులు అందరూ వారి దగ్గరకు వచ్చిన క్షయ వ్యాధిగ్రస్తుల సమాచారాన్ని ప్రభుత్వ పోర్టల్లో నమోదు చేయడం ద్వారా వ్యాధి నిరోధకతకు సహకరించాలని కోరారు. వైద్యరంగంలో రోజురోజుకీ వస్తున్న ఆధునిక వైద్య విధానాలు , వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఎప్పటికప్పుడువైద్యులకు తెలియజేసేందుకు ఈ సీఎం ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. వైద్యులు ప్రతి ఒక్కరు సీఎం ఈ కార్యక్రమంలలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ప్రముఖసీనియర్ సర్జన్ డాక్టర్ మద్దినేని గోపాలకృష్ణ, ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ బి. సాయికృష్ణ ,సంయుక్త కార్యదర్శి సి.హెచ్. శ్రీనివాసరెడ్డి, ఐఎంఏ వైద్యులు పాల్గొన్నారు.

## ఓపెన్ డ్రింకింగ్‌పై స్పెషల్ డ్రైవ్


గుంటూరు క్రైమ్, జులై26, ప్రభాతవార్త: గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో దాడులు నిర్వహించి 17 ఎఫ్ ఐ ఆర్ లు, 147 పెట్టి కేసులు పలువురిపై నమోదు చేశారు. గుంటూరు జిల్లా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, బహిరంగ ప్రదేశాల్లో మందుబాబుల వేధింపుల నుంచి మహిళలు, సాధారణ పౌరులకు రక్షణ కల్పించడమే ధ్యేయంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఓపెన్ డ్రింకింగ్ పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగింది. జిల్లా పోలీసు యంత్రాంగం చేపట్టిన ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ముఖ్యమైన కూడళ్లు, వైన్ షాపుల సమీప ప్రాంగణాలు, ఖాళీ స్థలాలు, పార్కులు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, నిర్మానుష్య రహదారులలో తనిఖీలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న పలువురిని అదుపులోకి తీసుకుని, సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగింది. బహిరంగంగా మద్యం సేవించడం నేరమని, దీనివల్ల సమాజంలో శాంతిభద్రతలకు భంగం వాటిల్లుతుందని అదుపులోకి తీసుకున్న వ్యక్తులకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలనూ సహించేది లేదుని, ముఖ్యంగా రాత్రి వేళల్లో మహిళలు, చిన్నపిల్లలు ధైర్యంగా రోడ్లపై తిరిగే వాతావరణం కల్పించడమే మా ప్రాధాన్యత. మద్యం షాపుల యజమానులు కూడా తమ షాపుల వద్ద లేదా పరిసరాల్లో బహిరంగంగా మద్యం తాగేందుకు అనుమతిస్తే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ స్పెషల్ డ్రైవ్స్ ఇకపై కూడా నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

**జిల్లా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి:**

మీ ప్రాంతంలో ఎక్కడైనా బహిరంగంగా మద్యం సేవించడం, గొడవలు చేయడం లేదా మహిళలకు ఇబ్బంది కలిగించే సంఘటనలు మీ దృష్టికి వస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు గానీ, లేదా 100 / 112 నంబర్లకు సమాచారం అందించగలరు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచబడతాయి.

## ..ఇంటింటి తెలుగుదేశం ...కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), జూలై 26, ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 27వ తేదీ నుండి చేపట్టనున్న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని మండలంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నార్నె బాబు ఆదివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వింజనంపాడు గ్రామంలో వార్త ప్రతినిధితో మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల



మంత్రి నారా లోకేష్ పిలుపు మేరకు ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించడం ద్వారా ప్రభుత్వ పనితీరును ప్రజలకు చేరవేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో తీసుకొచ్చిన మార్పులను వివరించి వారి ఆశీర్వాదం పొందాలన్నారు. ముఖ్యంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు నాయకత్వంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల సమర్థ అమలుతో ప్రత్తిపాడు రాష్ట్రానికే ఆదర్శ నియోజకవర్గంగా నిలువనుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన విజయాలను ప్రజలకు చేరవేయడం ప్రతి కార్యకర్త బాధ్యతన్నారు. నేటి నుంచి ప్రారంభమయ్యే ఇంటింటి ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఫిజియోథెరపీపై అవగాహన పెరగాలి: ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, జూలై 26, ప్రభాతవార్త :గుంటూరు అమరావతి రోడ్ మల్లికార్జునపేట 5వ లైన్‌లోని రిలీఫ్ ఫిజియోథెరపీ క్లినిక్ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ నేటి కాలంలో ఫిజియోథెరపీ, ఆర్థోపెడిక్ వైద్య సేవల అవసరం మరింత పెరిగిందని అన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు వైద్య సేవలను అందించేందుకు రిలీఫ్ ఫిజియోథెరపీ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. కీళ్ల నొప్పులు, వెన్నునొప్పులు తదితర సమస్యలతో బాధపడుతున్న వారు ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న గ్రేస్ వారి బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.



## తూర్పు నియోజకవర్గ కార్యకర్తల సంక్షేమ నిధికి రూ.15 లక్షలు

### పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా వెన్నంటే నిలుస్తాను

### గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్


గుంటూరు, జూలై 26, ప్రభాతవార్త :తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ తోడునీడగా నిలిచే గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ మరోసారి ముందడుగు వేశారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి తన సొంత నిధులతో 15 లక్షల పండ్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఆదివారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో పార్టీ నేతలతో ఎమ్మెల్యే మెసేజ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం అనునిత్యం అండగా నిలుస్తానని తెలిపారు. నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు సామాజికంగానూ, ఆర్థికంగానూ,




వ్యక్తిగతంగానూ వారి ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు ఎల్లప్పుడూ ముందుంటానన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ స్ఫూర్తితో గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటానన్నారు. ఈ నెల 27వ తేదీ నుంచి ప్రారంభం కానున్న రెండేళ్ల పాలన.. ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో పార్టీ క్యాడర్ ప్రతి ఒక్కరూ భాగస్వాములమై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గడపకూ వెళ్లి పార్టీ అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించాలన్నారు. తెలుగుదేశం పార్టీలో ప్రజల జీవనోభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలు, రాష్ట్ర ప్రగతికి తీసుకున్న నిర్ణయాలు, ప్రతి ఇంటికీ చేరుతున్న సంక్షేమ ఫలాలు గురించి తెలియజేస్తూనే ప్రజల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గడపలోనూ జరిగిన మంచి గురించి అర్థమయ్యేలా చెప్పాల్సిన బాధ్యత తెలుగుదేశం పార్టీ కేడర్ దేనని స్పష్టం చేశారు.

## భక్తి మార్గం సమాజాన్ని సన్మార్గంలో నడిపిస్తుంది: ఎమ్మెల్యే గళ్ళా

గుంటూరు, జూలై 26, ప్రభాతవార్త :గుంటూరు బ్రాడిపేట మెయిన్ రోడ్ లాడ్జి సెంటర్ వద్ద నార్త్ పారిష్ చర్చి పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా



హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ భక్తి, ఆధ్యాత్మికత మనిషిని సన్మార్గంలో నడిపించే గొప్ప శక్తులని అన్నారు. దేవాలయాలు, చర్చిలు, మసీదులు వంటి ప్రార్థనా మందిరాలు సమా జంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. బిషప్ గారు, బాబూరావు గారు మరియు విశ్వాసుల సహకారంతో చేపడుతున్న చర్చి పునర్నిర్మాణ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని పేర్కొంటూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిరాల మ్యానీ, జొన్నలగడ్డ భాను మరియు చర్చి పాస్టర్లు పాల్గొన్నారు

## ఇంటింటికి తెలుగుదేశం... కార్యక్రమం ప్రారంభం

మంగళగిరి, జూలై 26, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు నారా లోకేష్ ఆదేశాల మేరకు జూలై 27 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం పేరుతో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం 45 రోజుల పాటు కొనసాగనుండగా, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు ఇంటింటికీ వెళ్లి



వివరించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, వార్డుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం డాక్టర్ ఎంఎస్ఎస్ భవన్లో ప్రచార కరపత్రాలను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి చేపట్టిన కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై ప్రభుత్వ పనితీరును వివరించి, వారి అభిప్రాయాలను తెలుసుకుంటామని పేర్కొన్నారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయరావు, రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షులు కేశంనేని శ్రీ అనిత, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ కార్యకర్తలు పాల్గొన్నారు.




అమృతమూర్తికి అశ్రుతాంజలి

నిగర్వి, నిస్వార్థపరులు, ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పనిచేసే మహా మనిషి, వెల్లలూరు గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తిత్వం గల రాజనీతిజ్ఞుడు అయిన శ్రీ బండి వెంకటేశ్వర్లు గారి మరణం మాకు తీరని లోటు..

వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ..

కుటుంబ సభ్యులు

కీ॥శే॥ బండి వెంకటేశ్వర్లు గారు

మాజీ సర్పంచ్ వెల్లలూరు, సహస్రలింగేశ్వరస్వామి వారి దేవస్థాన మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

జననం:29-11-1929 మరణం:13-07-2026

సంస్కరణ సభ : ది.27-07-2026 సోమవారం గుంటూరు సిటీ, అమరావతి రోడ్డు, హిందూ ఫార్మసి కాలేజీ ఎదురుగా గల ఏ -కన్వెన్షన్ నందు జరుగును

27MN 6 PG-GNT_27MN 6 PG-GNT.qxd 27-07-2026 AM 01:21 Page 1





## హరనాధబాబు మృతికి నివాళి

చిలకలూరిపేట,జూలై 26, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తొండేపు హరనాధబాబు ఇటీవల స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొని పట్టణంలోని వారి స్వగృహం నందు ఉన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు .

## రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో పసుమర్రు గ్రామంలో 100 మొక్కల నాటడం

చిలకలూరిపేట,జూలై 26, ప్రభాతవార్త: రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో పసుమర్రు గ్రామంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా 100 మొక్కలను నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ గవర్నర్ కాపు వెంకట్రావు మాట్లాడుతూ, రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఈ నెలలో మొత్తం 1,000 మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతను కూడా స్వీకరించిందని, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బి. రామ సుబ్బారావు, కార్యదర్శి మానం శ్రీనివాసరావు, ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు తోటకూర రామసీత, రోటరీ సభ్యులు టి. వెంకటనారాయణ, మద్ది సురేష్ బాబు, ఓబూరి సాంబశివరావు, కరణం వెంకటశివ, పఠాన్ ముక్తార్ అహ్మద్, పసుమర్రు గ్రామ ప్రజలు దేవినేని బంగారు బాబు, దొడ్డ చైతన్య, పసుమర్రు గ్రామ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జరీనా, శంకరరావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమంలో పాల్గొని సహకరించిన ప్రతి ఒక్కరికీ క్లబ్ అధ్యక్షులు బి. రామ సుబ్బారావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## విజయ బ్యాంక్ సెంటర్ వద్ద రోడ్డు ప్రమాదం: ఇద్దరికి గాయాలు

చిలకలూరిపేట,జూలై 26, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోని విజయ బ్యాంక్ సెంటర్ సమీప హైవేపై రాత్రి 9:30 గంటల ప్రాంతంలో రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్న రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో భూక్యా శ్రీసాయి (18)తో పాటు మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద తీవ్రతకు శ్రీసాయి తలకు బలమైన గాయమై చెవుల్లోంచి రక్తం కారడంతో పరిస్థితి అత్యంత విషమంగా మారింది. స్థానికులు వెంటనే స్పందించి బాధితులను ఒక ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం గుంటూరు ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని, ట్రాఫిక్ అంతరాయాన్ని తొలగించి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు.

## కాలుజారి చెరువులో పడి వ్యక్తి మృతి

చిలకలూరిపేట,జూలై 26, ప్రభాతవార్త: నాదెండ్ల మండలం కనపర్రులో చెరువు గట్టు మీదకు వెళ్లిన దార్ల కిరణ్ అనే వ్యక్తి ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలో పడిపోయాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెంటనే చెరువు వద్దకు చేరుకుని గాలించి అతడిని ప్రాణాలతో బయటకు తీశారు. మెరుగైన వైద్యం కోసం హుటాహుటిన నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే కిరణ్ ప్రాణాలు విడిచాడు. మృతదేహాన్ని ఆసుపత్రికి చేర్చగా, కిరణ్ అకాల మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## హోమియో క్లినిక్‌లో రూ.27 లక్షల విలువైన 190 గ్రాముల బంగారం, రూ.3.20 లక్షల నగదు అపహరణ

చిలకలూరిపేట,జూలై 26, ప్రభాతవార్త: చిలకలూరిపేట: చిలకలూరిపేట పట్టణంలో ఆదివారం తెల్లవారుజామున భారీ చోరీ చోటుచేసుకుంది. కళామందిర్ సెంటర్ సమీపంలోని హోమియో క్లినిక్‌ను లక్ష్యంగా చేసుకున్న దుండగులు తాళాలు పగులగొట్టి లోనికి ప్రవేశించి, రూ.27 లక్షల విలువైన 190 గ్రాముల బంగారంతో పాటు రూ.3.20 లక్షల నగదును అపహరించారు. దీంతో పట్టణంలో ఒక్కసారిగా కలకలం రేగింది.చోరీతో ఆగని దుండగులు పక్కనే ఉన్న ఫేర్‌వెల్ క్లినిక్‌లోకి కూడా చొరబడి అక్కడ ఉన్న సుమారు రూ.30 వేల నగదును దోచుకెళ్లారు. ఒకే ప్రాంతంలో వరుసగా రెండు క్లినిక్‌లను లక్ష్యంగా చేసుకుని చోరీకి పాల్పడటం స్థానికులను ఆందోళనకు గురిచేసింది. ఈ ఘటనపై హోమియో వైద్యుడు డాక్టర్ బేతపూడి నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిలకలూరిపేట పోలీసులు కేసు నమోదు చేశారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు ఆధారాలు సేకరించి, సమీప ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తున్నారు.చోరీకి పాల్పడిన దుండగులను గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. వరుస చోరీల నేపథ్యంలో పట్టణ ప్రజలు భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తుండగా, నిందితులను త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.

## ముఖం చాటేస్తున్న వరుణుడు

కారంపూడి ,జూలై 26, ప్రభాతవార్త: ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా సరైన వర్షాలు లేక రైతన్నలు ఆకాశం వైపు చూస్తున్నారు. మండలంలో 12,500 హెక్టార్ల సాగు భూమి ఉండగా రైతులు ఇప్పటికే 2000 హెక్టార్లలో తమ పొలాల్లోనే బోర్ల కింద సాగు చేశారు. మండలంలో ఎక్కువగా వరి, మిర్చి, పత్తి, మొక్కజొన్న, కంది, ఒరిగా వంటి పంటలు సాగు చేస్తున్నారు. వర్షాలు కురిస్తే ఆరుతడి పంటలు సాగు చేసేందుకు రైతులు ఇప్పటికే పొలాలను సిద్ధం చేసుకుని సిద్ధం చేసుకుని వరుణుడు కోసం ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. వరుణుడు మురిపిస్తూ ఉండటం రైతులను నిరాశ పరుస్తూ ముఖం చాటేస్తున్నాడు. ఇప్పటికే పత్తి పంట సాగు చేసిన రైతులు మండుతున్న ఎండలకు బోర్ లో ఉన్న భూగర్భ జలాలు కూడా అడుగంటి పోవటంతో సాగు చేసిన పత్తి పంట చేతికి వస్తుందా .. లేదా అని సతమతమవుతున్నారు. జూన్ నెలలోనే రుతుపవనాలు రాష్ట్రానికి తాకిన వర్షాలు మాత్రం పల్నాడు ప్రాంతంలో కురవయ్యాయి. అక్కడక్కడ కొస్తంత వర్షం పడిన అది ఏ మాత్రం సాగు కు ఉపయోగపడటం లేదు. జూన్ నెలలో సకటున 68.2 మిల్లీమీటర్ల వర్షపాతం కురవాల్సి ఉండగా కేవలం35.9 బిల్లీ మీటర్లు మాత్రమే నమోదయింది. అలాగే జూలై నెలలో 96.7 మిల్లీమీటర్లు, ఆగస్టులో 114 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. వర్షం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు.. ఆకాశం వైపు ఆశగా చూస్తున్నారు. సాగర్ జలాశయంలో కూడా సరిపడ నీరు లేకపోవడంతో కుడి కాలువ ఆయకట్టు రైతులు సాగునీరు కోసం తమ పంట పొలాలు సిద్ధం చేసుకున్నారు. ఆయకట్టు పరిధిలో సుమారు లక్ష 25 వేల ఎకరాలు భూమి సాగులో ఉంది. పల్నాడు, బాపట్ల, గుంటూరు, ప్రకాశం ..జిల్లాల వరకు సాగర్ కుడికాలువ నీరు చేరుతుంది. ఎగువన కురుస్తున్న వర్షాలు (శ్రీశైలం) జలాశయాలు వరకు వచ్చిన నీటిని దిగువకు విడుదల చేస్తే కానీ సాగర్ జలాశయం నిండుకుండలా మారదు. ప్రతి ఏటా జూలై, ఆగస్టు మాసాలలో సాగర్ జలాశయానికి నీరు రావడం జలవనరుల శాఖ అధికారులు కుడి కాలువకు నీరు విడుదల చేయటం జరుగుతుంది..

## ఏడుగురి పిల్లలకు తల్లికి వందనం లబ్ధి

వెల్దుర్తి, జూలై 26, ప్రభాతవార్త: పాఠశాలలు తెరిచే సమయానికి తమ బిడ్డల చదువులకు తల్లికి వందనం పథకం కొండంత వెన్నుదన్నుగా నిలుస్తోందని మండల పరిధిలోని పాపిరెడ్డికుంట తండాకు చెందిన దంపతులు కాండ్లావత్ సామ్లా నాయక్, నాగేశ్వర బాయి ఆదివారం ఆనందం వ్యక్తం చేశారు. తమ కుటుంబంలోని ఏడుగురి పిల్లలకూ కూటమి ప్రభుత్వం పథకం కింద నగదు జమ చేసిందని వారు తెలిపారు. గత ఏడాది ఆరుగురు కుమార్తెలకు ఈ పథకం లబ్ధి దక్కగా, ఈ ఏడాది తమ కుమారుడికి కూడా ఈ పథకం వర్తించిందని చెప్పారు. పెద్ద కుమార్తె రూపాబాయి విజయపురిసౌత్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుండగా, రెండో, మూడో సంతానం కీర్తన బాయి, నవ్య బాయి అదే గురుకుల పాఠశాలలో 9వ, 7వ తరగతులు, నాలుగో సంతానం ఆశా బాయి శిరిగిపాడు శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో 6వ తరగతి, ఐదో, ఆరో సంతానం హరిత బాయి, సరిత బాయి పాపిరెడ్డికుంట తండా ప్రాథమిక పాఠశాలలో 3వ తరగతి, ఏడో సంతానం అభిషేక్ నాయక్ అదే ప్రాథమికోన్నత పాఠశాలలో 1వ తరగతి చదువుతున్నారు. "ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం ఇస్తాం అని చెప్పిన మాటను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలబెట్టుకున్నారు" అని దంపతులు పేర్కొన్నారు. ఏడుగురి పిల్లలకు సంబంధించిన నగదు తమ భార్య ఖాతాలో జమ కావడం పట్ల కూటమి ప్రభుత్వంపై తమకు నమ్మకం మరింత పెరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. సకాలంలో తమ పిల్లల చదువులకు ఆర్థిక సాయం అందించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి లకు ఈ సందర్భంగా వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

దుర్గి, జూలై 26, ప్రభాతవార్త: దుర్గి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు ఆదివారం కౌన్సెలింగ్ నిర్వహించినట్లు ఎస్.ఐ. బి. గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని, చట్టాలను గౌరవించాలని, ఎలాంటి నేర కార్యకలాపాలకు పాల్పడరాదని సూచించారు. రాబోయే ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా దుర్గి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లందరినీ బైండోవర్ చేస్తున్నామని చెప్పారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలు, గొడవలు, బెదిరింపులు, అక్రమ కార్యకలాపాలకు పూర్తిగా దూరంగా ఉండాలని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ మంచి పౌరులుగా సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని, నేరాలకు పాల్పడినట్లయితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రౌడీషీటర్లు తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకుని, ఉత్తమ మార్గాలను ఎంచుకుని కుటుంబ సభ్యులతో సంతోషంగా ప్రశాంతమైన జీవితం గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుర్గి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



## నరసరావుపేటలో 5000 మందికి తల్లికి వందనం ఎగ్గొట్టారు వైసీపీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డా. గోపిరెడ్డి

నరసరావుపేట, జూలై 26 ప్రభాతవార్త : నరసరావుపేటకు ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంచేస్తే స్థానిక ఎమ్మెల్యే నరసరావుపేట అభివృద్ధి కోసం నిధులు కావాలని అడగలేకపోవటం చాలా బాధాకరం అని వైసీపీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సభ ప్రాంగణం పైనుంచి కనీసం ఒక్క అభివృద్ధి గురించి అడగకుండా మీటింగ్ అయిపోయిన తర్వాత ప్రెస్ మీట్ పెట్టి మేము అది అడిగాము, ఇది అడిగాము అని ప్రజల్ని మభ్య పెట్టే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఆదివారం డాక్టర్ గోపిరెడ్డి గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 20వ వార్డులో పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక రామిరెడ్డిపేటలో పారిశుద్ధం అధ్వానంగా తయారైందన్నారు. డ్రైనేజీ కాలువలు పూడిపోయి అక్కడ డ్రైనేజీ కాలువలు ఉన్నాయి అనే ఆనవాళ్లే కూడా లేవన్నారు. 45 నెలలుగా కాలువలు క్లీన్ చేయడం లేదని ఆలోచించారు. చెట్లు మెయిన్ రోడ్లు మీదనే పడిపోయి ఉన్నా, వాటిని కొట్టి తీసే పరిస్థితి లేదని కనీసం దానిని పట్టించుకునే నాధుడే లేదన్నారు. గతంలో శానిటేషన్ సెక్రటరీ, వాలంటీర్లు ఇంటింటికి తిరిగి వార్డుల్లో సమస్యలు ఉంటే పరిష్కరించే వారని గుర్తుచేశారు. ఎమ్మెల్యే మాత్రం మెయిన్ రోడ్డు మీద దుమ్ము లేని చోట చీపుర్లు పట్టుకొని ఉడుస్తూ ఫోటోలకు ఫోజులు ఇస్తారని ఏద్దేవా చేశారు. గత సంవత్సరం తల్లికి వందనం నిధులు వచ్చిన విద్యార్థుల్లో నరసరావుపేట పట్టణంలో 5000 మందికి తల్లికి వందనం నిధులు ఎగ్గొట్టారని ఆరోపించారు. ప్రతి వార్డులో ఎంతమందికి తల్లికి వందనం రాలేదో వారి పేర్లతో సహా తెలుసుకొని లిస్ట్ తయారుచేసి కలెక్టర్ కి ఇస్తామని చెప్పారు. గత సంవత్సరం తీసుకున్న వారికి ఈ సంవత్సరం ఖచ్చితంగా ఇవ్వాలని వైసీపీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తల్లికి వందనం నిధులు వచ్చేవరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జీవో నెంబర్ 396 తో రాష్ట్రం అల్లకల్లోలం అవుతుంది..

నరసరావుపేట, జూలై 26 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 396 వల్ల దస్తావేజు లేఖరులకే కాక ప్రజలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని నరసరావుపేట దస్తావేజుల లేఖరుల సంక్షేమ సంఘం నాయకులు సింగం యోగాంజనేయ శర్మ, జీవీ. నాగభూషణం, పివి. రమణ మూర్తి పేర్కొన్నారు. ఈ జీవో వల్ల లా అండ్ ఆర్డర్, ఆస్తి గొడవలు, రాజకీయ నాయకుల ఇన్వాల్వ్ తదితర సమస్యలతో రాష్ట్రం అల్లకల్లోలంగా మారే పరిస్థితి నెలకుంటుందని అన్నారు. నరసరావుపేట దస్తావేజుల లేఖరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన పెన్ డౌన్ కార్యక్రమం సందర్భంగా ఆదివారం సంఘ సభ్యులతో సమావేశంలో వారు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంఘం పిలుపుమేరకు మేరకు ఈనెల 20వ తేదీన చేపట్టిన సమ్మె 31వ వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఎటువంటి క్లాజులు లేకుండా జీవో నెంబర్ 396 వల్ల కలిగే పరిణామాల గురించి ప్రజలకు తాము వివరిస్తామన్నారు. అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాల పరిధిలోని ఎమ్మెల్యేలను సంఘ సభ్యులు కలిసి వినతిపత్రాలు అందజేస్తామని, తాము ఎందుకు ఆందోళన చేస్తున్నామో వివరిస్తామని తెలిపారు. నరసరావుపేట దస్తావేజుల లేఖరుల సంక్షేమ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన ఏ.ఎం.రెడ్డి విద్యార్థి

రొంపిచర్ల, జూలై 26 ప్రభాతవార్త : పెట్లూరివారి పాలెంలోని ఏఎం.రెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీకి చెందిన షేక్. రాహుల్ బాషా జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యాడు. అద్దంకి నియోజకవర్గ ఖోఖో జట్టుకు ఎంపికయ్యారు. త్వరలో జరగనున్న అమరావతి ఛాంపియన్ కప్ జిల్లా స్థాయి ఖోఖో టోర్నమెంట్ కు రాహుల్ బాషా అద్దంకి నియోజకవర్గం తరుపున ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ బాషా ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపడం ద్వారా విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని అభిప్రాయపడ్డారు. క్రీడా సౌకర్యాల అభివృద్ధి, విద్యార్థులలో క్రీడా ఆసక్తి పెంపొందించడం కోసం కళాశాల నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పి. భార్గవ భూషణ్ రావు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పి.ఎన్. తిరుపతయ్య, అధ్యాపకులు రాహుల్ బాషాను అభినందించారు.

## మెగా డీఎస్సీ నియామకాలపై వైకాపా అసత్య ప్రచారాలు:: టిడిపి

రొంపిచర్ల, జూలై 26 ప్రభాతవార్త : మెగా డీఎస్సీ నియామకాలపై నిరాధార ఆరోపణలు చేసి రాష్ట్రంలోని వేలాది మంది నిరుద్యోగ యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసిన వైయస్సార్సీపి ఎమ్మెల్యేలు తమ వ్యాఖ్యలకు నైతిక బాధ్యత వహిస్తూ పదవులకు వెంటనే రాజీనామా చేయాలని పల్నాడు జిల్లా టీడీపీ మీడియా కోఆర్డినేటర్ గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదివారం డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీ ద్వారా 16,347 మంది అర్హులైన అభ్యర్థులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించిందన్నారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షా విధానం, బహుళ స్థాయి భద్రతా వ్యవస్థలు, డిజిటల్ ఆడిట్ ట్రైల్ వంటి పటిష్టమైన విధానాల కారణంగా ప్రశ్నాపత్రాల లీకేజీ, ఫలితాల తారుమారు, రాజకీయ జోక్యానికి ఎలాంటి అవకాశం లేదని అధికారులు ఇప్పటికే స్పష్టం చేశారన్నారు. మెరిట్, రోస్టర్, హారిజాంటల్ రిజర్వేషన్లు తదితర అన్ని ప్రక్రియలు చట్టబద్ధమైన నిబంధనల ప్రకారమే అమలు చేశారని అన్నారు. ప్రతి అభ్యర్థి ఎంపికకు సంబంధించిన పూర్తి వివరాలు డిజిటల్ రూపంలో నమోదై ఉన్నాయన్నారు.



## త్రికోటేశ్వర దేవాలయానికి ఐఎస్ఓ సర్టిఫికేట్..

నరసరావుపేట, జూలై 26 ప్రభాతవార్త :: మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండ పై వేంచేసియున్న త్రికోటేశ్వర స్వామి ఆలయాని కి ఐ.ఎస్. ఓ సర్టిఫికెట్ లభించింది. హైమ్ ఇంటర్నేషనల్ సర్టిఫికెట్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ ప్రతినిధులు సర్టిఫికెట్లను అందించారు. ఆలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సంస్థ ప్రతి నిధులు సహాయ కమిషనర్ డి. చంద్రశేఖరకు సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. హిందూ సంస్కృతి, ధర్మాన్ని ప్రోత్సహించేందుకు చేస్తున్న కృషికి సర్టిఫికెట్ను అందించారు. అదేవిధంగా ఆలయాలలో నాణ్యత ప్రమాణాలు,మౌలిక వసతులు పెంచేందుకు త్రికోటేశ్వర స్వామి దేవాలయంలో అధికారులు సిబ్బంది మెరుగైన కృషి చేస్తున్నారని తెలియజేశారు. కమిషనర్ డి.చంద్రశేఖర్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బందితో పాటు ప్రజాప్రతినిధులుఅందిస్తున్నసహకారం,ప్రోత్సాహంతో సర్టిఫికెట్ ఆలయానికి లభించినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో మేనేజర్ చల్లా శ్రీనివాస్, అర్చకులు పాల్గొన్నారు.



## ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట, జూలై 26 ప్రభాతవార్త : ఈనెల 27 నుంచి నరసరావుపేట నియోజకవర్గంలో ప్రారంభం కానున్న 45 రోజుల "ఇంటింటికీ తెలుగుదేశం డోర్ టు డోర్" ప్రచార కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులందరూ ఉద్యమ స్ఫూర్తితో విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు తీరును ప్రతి ఇంటికి చేర్చే లక్ష్యంతో పని చేయాలన్నారు. 45 రోజులపాటు జరిగే ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకమైనదని, పార్టీలో ఏ స్థాయిలో ఉన్న నాయకుడు, కార్యకర్త అయినా ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని ప్రతి ఇంటిని సందర్శించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలని, ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలను మరింత బలోపేతం చేయాలన్నారు. ప్రజల సమస్యలు, సూచనలను నమోదు చేసి పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు. అదేవిధంగా పార్టీ క్యాలెండర్ లో నిర్దేశించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి వాటి వివరాలను తప్పనిసరిగా "మై టీడీపీ" యాప్ లో నమోదు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు సూచించారు .

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

**కృష్ణా గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎస్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి జోసెఫ్ సుధీర్ బాబు**

సత్తెనపల్లి, జూలై 26, ప్రభాతవార్త: రానున్న శాసనమండలి ఎన్నికలలో కృష్ణా గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి ఎస్టీయూ తరఫున ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఎస్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి సీ.హెచ్. జోసెఫ్ సుధీర్ బాబు పేర్కొన్నారు.శనివారం రాత్రి స్థానిక ప్రజ్ఞ కాన్సెప్ట్ స్కూల్ ఆవరణలో జరిగిన ఎస్టీయూ ప్రాంతీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడిగా, ఫ్యాప్టో రాష్ట్ర చైర్మన్ గా, రాష్ట్ర ఏపీజేఏసీ సెక్రటరీ జనరల్ గా వివిధ హోదాల్లో మూడు దశాబ్దాల పాటు ఉద్యోగ ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారం కోసం ఐదుగురు ముఖ్యమంత్రులకు ప్రాతినిధ్యాలు చేయడమే కాకుండా ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశానని తెలిపారు. ఎస్టీయూ పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎల్. వి.రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ఉద్యమ నేపథ్యం, విద్యారంగ సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న సుధీర్ బాబును గెలిపిస్తే శాసనమండలిలో సైతం ఉపాధ్యాయ వాణిని వినిపించి ఉద్యోగుల హక్కులను పరిరక్షించగలరని పేర్కొన్నారు.సుధీర్ బాబు గెలుపుకోసం ప్రతి ఒక్క ఎస్టీయూ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి ఎస్టీయూ సత్తెనపల్లి ఏరియా కార్యదర్శి వల్లూరి నాగరాజు అధ్యక్షత వహించారు. ఎస్టీయూ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.ఏమండి, ఆర్థిక కార్యదర్శి షేక్ మహబూబ్ సుభాని, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్. ఎం.సుభానీ, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి కుంభా రామలింగయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు కోలా యేసయ్య, పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి కె. బి. ఆర్. జె.ప్రసాద్ , ఎస్టీయూ మాజీ నాయకులు ఎస్.మృత్యుంజయ రావు, ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె.సురేష్,జిల్లా కార్యదర్శి తురకా రాజు,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జె.వెంకటేశ్వరరావు,రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు షేక్ కరిముల్లా, సత్తెనపల్లి, ముప్పాళ్ళ , రాజుపాలెం, బెల్లంకొండ మండల అధ్యక్షులు పి.వెంకయ్య, పి.రామారావు, కె.పురుషోత్తం, బి .స్వాతి, మహిళా కార్యదర్శి కె.భాగ్యలక్ష్మి, నాయకులు ఎన్. పి. ప్రసాదరాజు, ఎ.సుధీర్ పీటర్ పాల్, షేక్ జాకీర్ హుస్సేన్, టి.అచ్చయ్య తదితరులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు .




## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భట్రాజు కులస్తుల సమావేశం


సత్తెనపల్లి, జూలై 26, ప్రభాతవార్త: విజయవాడలో ని సత్యవతి ఫంక్షన్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భట్రాజు కులస్తుల సమావేశం గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భట్రాజు కార్పొరేషన్ అండ్ డెవలప్మెంట్ చైర్మన్ మరియు వేమూరు నియోజకవర్గం పరిశీలకులు శ్రీ సరికొండ వెంకటేశ్వరరాజు గారి అధ్యక్షతన జరిగినది.ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని భట్రాజు కులస్తులందరూ ఏకతాటిపై నడవాలని సంఘ సభ్యులు తీర్మానం చేసినారు. ఈ సమావేశ ప్రారంభంలో ఇటీవల అకాల మరణం పొందిన పల్నాడు జిల్లా నకరికల్లు మండలం కుంకలగుంట వాస్తవ్యుడు శ్రీ రాళ్ల బండి పుల్లం రాజు గారికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియచేయడమైనది. ఈ కార్యక్రమంలో సరికొండ వెంకటేశ్వరరాజు గారు శ్రీశైలంలో భట్రాజు కులస్తులకు సత్రం నిమిత్తం స్థలం కేటాయింపు పరిశీలనలో ఉందని, రాజధాని ప్రాంతంలో భట్రాజు కులస్తులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం నిమిత్తం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన విషయం సంఘ కులస్తులకు తెలియపరచడమైనది.ఈ ఆత్మీయ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భట్రాజు కులానికి రాబోవు మూడు నెలల కాలంలో కొత్త కార్యవర్గాన్ని నియమించే విధంగా అందరూ ఏక నిర్ణయం తీసుకోవడమైనది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భట్రాజు కుల గౌరవ అధ్యక్షుడు చక్రాల ఫకీర్ రాజు గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రామరాజు , రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి , పేర్ని పాటి శ్రీరామరాజు , రిటైర్డ్ జడ్జి ప్రసాద్ రాజు ,కోటప్పకొండ సత్రం చైర్మన్ రమాదేవి , మనోహర్ రాజు , వంగిపురం పిచ్చిరాజు మరియు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన భట్రాజు కులస్తులు పాల్గొనడం జరిగింది.



## కారు ఢీకొని వ్యక్తి మృతి

సత్తెనపల్లి, జూలై 26, ప్రభాతవార్త: సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల సమీపంలో పెట్రోల్ బంక్‌కు వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా బైక్‌ను గుర్తుతెలియని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పొన్నేకంటి సీతారామయ్య (58) తీవ్రంగా గాయపడగా, స్థానికులు హుటాహుటిన సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రమాదానికి కారణమైన కారు ఆగకుండా పరారవగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుతో పాటు కారు కోసం గాలింపు చేపట్టారు.

## నిమ్మగడ్డ రామకృష్ణారావుకు ఘననివాళి



సత్తెనపల్లి, జూలై 26, ప్రభాతవార్త:పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం ఫణిదం గ్రామంలోని పీవీపీ గ్రాండ్ లో ఆదివారం హైకోర్టు జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు తండ్రి నిమ్మగడ్డ రామకృష్ణారావు పెద్ద కర్మ కార్యక్రమం. ఈ సందర్భంగా పాల్గొని నిమ్మగడ్డ రామకృష్ణారావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్.

## లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తనపల్లి టౌన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

సత్తెనపల్లి, జూలై 26, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ సతైనపల్లి టౌన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బండ్లమూడి వీరాంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా 316 డిస్ట్రిక్ట్ గవర్నర్ పి ఎం జె ఎఫ్ లయన్ రాయపూడి లక్ష్మీనారాయణ, ప్రత్యేక అతిథిగా డిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు దరువూరి నాగేశ్వరరావు లు పాల్గొన్నారు. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పి డి జి పి.విజయకుమార్ రెడ్డి ఇన్స్టలేషన్ ఆఫీసరుగా




. ఇండక్షన్ ఆఫీసర్ గా కంబాల వెంకటేశ్వరరావు లు వ్యవహరించారు. ఈ సందర్భంగా 316 గవర్నర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ లయన్ క్లబ్ ప్రపంచ వ్యాప్తంగా చేస్తున్న సేవలను గుర్తు చేస్తూ సభికులను కూడా ఈ బృహత్తర సేవా కార్యక్రమంలో భాగం కావాలని పిలుపునిచ్చారు. మరో అతిథి దరువూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాల్లో డిఎన్ఆర్ ఫౌండేషన్ సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. నూతన అధ్యక్షునిగా లయన్ పెద్దింటి వెంకటేశ్వర్లు, కార్యదర్శి గా ముద్దా రమేష కోశాధికారిగా వి వి ఆర్ కె ఆచార్యులు లతో పాటు ఉపాధ్యక్షులు గా 1.గుర్రం మహేశ్వరరావు, 2.కె.రాజశేఖర్, 3. బత్తుల రోశయ్య, సహాయ కార్యదర్శి గా తోట పద్మ, డైరెక్టర్లు గా యం వెంకటేశ్వర రావు,కర్నాటి వెంకటరెడ్డి, పి.రామకోటయ్య, టి.భావన్నారాయణ, వై.పి మురళీకృష్ణ, డి.శ్రీనివాస రావు,,కొండవీటి రాజు ప్రమాణం చేశారు. అనంతరం సేవా కార్యక్రమాలలో భాగం గా దాతల ఆర్థిక సహాయంతో పేదవారికి కుట్టుమిషను, వెట్ గ్రైండర్, పేద మహిళలకు చీరెలు, వృద్ధులకు దుప్పట్లు, విద్యార్థులకు నోట్ పుస్తకాలు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పెద్దింటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 15 మంది నూతన సభ్యులను చేర్పించారు. గవర్నర్ ఆర్.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సభ్యత్వాన్ని గణనీయంగా పెంచినందుకు నూతన అధ్యక్షునికి అభినందనలు మరియు నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమ సంధానకర్తలుగా వై.పి.మురళీకృష్ణ, మంచికంటి వెంకటేశ్వరరావు లు వ్యవహరించారు. కార్యక్రమంలో సభ్యులు, పట్టణ ప్రముఖులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. 316బీజిల్లా కాబినెట్ లో 2026..27సం. పదవులు పొందిన జీఎస్ టి జిల్లా కోఆర్డినేటర్, కంబాల వెంకటేశ్వర్ రావ్ పొన్నేకంటి కిశోర్ కుమార్ రీజినల్ చైర్మన్, బండ్లమూడి వీరాంజనేయులు జోన్ చైర్మన్, జిల్లా చైర్మన్ లు గా కోట వెంకటేశ్వర్లు, , తోట చిన సాంబశివయ్య, కొండవీటి రాజు, పొత్తూరు కోటయ్య లను క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## వాహనదారునికి "హెల్మెట్ రక్షణ కవచం"

కొల్లిపర,జూలై 26 ప్రభాతవార్త: త్రిబుల్‌రౌడింగ్..డ్రైవింగ్ లెసెన్స్ లేకుండా వాహనాలు నడిపినా..మైనర్లు వాహనాలు నడిపినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కొల్లిపర ఎస్ఐ ఎన్‌సి ప్రసాద్ హెచ్చరించారు.ఆదివారం మండలంలోని కుంచవరం,అత్తోట, శిరిపురం,కొల్లిపర,దావులూరు,తూములూరు గ్రామాల్లో ఎస్ఐ తన సిబ్బందితో కలసి వాహనాలను తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఎస్ ఐ ప్రసాద్ మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని..హెల్మెట్ ధరించకపోవటం వలన రోడ్డు ప్రమాదాలకు గురైనప్పుడు తలకు బలమైన గాయం తగలటం వలన చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన అన్నారు.

27MN 7PG-GNT_27MN 7PG-GNT.qxd 27-07-2026 AM 12:36 Page 1



## చేనేత బంధు ప్రగడకోటయ్య సేవలు చిరస్మరణీయం.

గుంటూరు విద్య జూలై 26 ప్రభాతవార్త: రాజ్యసభ సభ్యులుగా శాసనమండలి సభ్యులుగా, జాతీయ చేనేత ఉద్యమ నేతగా చేనేత కార్మికుల జీవితాలలో వెలుగులు నింపేందుకు జీవితకాలం పోరాటం చేసిన చేనేత బంధు శ్రీ ప్రగడ కోటయ్య సేవలు చిరస్మరణీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నా మాస్టర్ పేర్కొన్నారు. స్థానిక గుజ్జనగుండ్ల చేనేత భవన్ కళ్యాణ మండపంలో కీర్తిశేషులు ప్రగడ కోటయ్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం



అధికారికంగా జరుగుతుందని ప్రకటించటం పట్ల తమ సంతోషాన్ని ఆనందాన్ని వ్యక్తం చేస్తూ సమావేశం నిర్వహించారు. దివంగత నేత కోటయ్య చిత్రపటానికి జ్యోతి వెలిగించి అంజలి ఘటించారు అనంతరం ఆయన షెక్టీ కి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు కన్నా మాస్టారు మాట్లాడుతూ చేనేత కార్మికులకు బీమా ప్రకటించటం, 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా అందజేయటం, సహకార సంఘాలకు రుణాలు అందజేయటం చేనేత కుటుంబాలకు, కార్మికులకు కొంత స్వాంతన కలుగుతుందన్నారు. నూలుపై జీఎస్టీ పూర్తిగా తీసివేయాలని విదేశీ ఎగుమతులు ప్రోత్సహించాలని, చేనేత కార్మికులకు 10 లక్షల జీవిత, ఆరోగ్యబీమా ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు. కీర్తిశేషులు ప్రగడ కోటయ్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేసేందుకు నిర్ణయం తీసుకోవడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నారా లోకేష్, చేనేత జౌళి శాఖ మాత్యులు సవితకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కోట సత్యం, గుర్రం చిన్న వీరయ్య, ఉడత కృష్ణ, మునసం దామోదర్, నగర చేనేత సంఘం నాయకులు కస్తూరి రామయ్య, ఉడతా నాగేశ్వరరావు, వంగర ఏడుకొండలు, నాగలేఖ, సూరే పల్లి ఈశ్వరరావు, గంజి లోకేశ్వరి, చంద్ర తదితరులు పాల్గొన్నారు

## పూనా షెటిల్ క్లబ్ పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ టీడీపీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోనూరు సతీష్ శర్మ

గుంటూరు విద్య జూలై 26 ప్రభాతవార్త : ఆదివారం ఇన్నర్ రింగ్ రోడ్ లో పూనా షెటిల్ క్లబ్ ను ప్రారంభించారు,నేటి సమాజంలో యువత,మహిళలు ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కోసం నడక కు ప్రాధాన్యత ఇస్తున్నట్లే ,షెటిల్ గేమ్ ను కూడా ప్రామాణికంగా తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని,కేంద్ర



రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పార్కులు అభివృద్ధి,యోగ సాధన కోసం ఎంతో కృషి చేస్తున్నాయని,యువతను ఆకర్షితులను చేయాలనే సంకల్పంతో పూనా షెటిల్ క్లబ్ ను మద్దసాని నవీన్ కుమార్,పాములపాటి శ్రీనివాసరావు, అల్లడి సాంబశివరావు,పులివర్తి స్వాతి,కోనూరు రోహన్ చంద్ర సాయి సాత్విక్ లు ఐదుగురు ఫౌండర్స్ గా కలిసి ఏర్పాటు చేశారని కోనూరు సతీష్ శర్మ తెలిపారు.

## ఎక్స్‌పో పోస్టర్ను ఆవిష్కరించిన హిందూ ఫార్మసీ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు

గుంటూరు విద్య జూలై 26 ప్రభాతవార్త: గుంటూరు నగరంలోని బండ్లమూడి గార్డెన్స్ లో ఆగస్టు 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న బి2 బిజినెస్ ఎక్స్ పో 2026 పోస్టర్ను ..ప్రముఖ రాజకీయవేత్త జూపూడి రంగరాజు గారు ఆవిష్కరిస్తూ ఈ విధంగా తెలియ జేశారు. గతంలో కుటీర పరిశ్రమలు



ప్రధాన పాత్ర పోషించగా, నేడు యువత ఆధునిక సాంకేతికతతో కొత్త వ్యాపార అవకాశాలను సృష్టిస్తూ పారిశ్రామికవేత్తల రంగంలో ముందుకు సాగుతోందన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలు కూడా ఈ ఎక్స్ పోలో పాల్గొని తమ ఉత్పత్తులు, సేవలను ప్రదర్శించాలని కోరారు. ప్రభుత్వం పలు స్వయం ఉపాధి పథకాల ద్వారా అర్హులైన పారిశ్రామికవేత్తలకు తక్కువ వడ్డీకే రూ.20 లక్షల వరకు రుణాలు అందిస్తున్న నేపథ్యంలో, వాటిని వినియోగించుకుని కొత్త వ్యాపారాలు ప్రారంభించాలని సూచించారు . ఈసందర్భంగా బి2 ఎక్స్ పో అధ్యక్షులు కుమ్మమూరి శ్రీధర్ బాబు, కార్యదర్శి బి. హేమంత్, కోశాధికారి కె. బాలకృష్ణ, ధృతి హాస్పిటల్స్ సీఈవో డాక్టర్ రేపూరి హరికృష్ణ మాట్లాడుతూ.. యువత వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో ముందుకు రావాలనే లక్ష్యంతో ఈ ఎక్స్ పోను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ స్వయం ఉపాధి, పారిశ్రామిక ప్రోత్సాహక పథకాలను సద్వినియోగం చేసుకుని యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. గుంటూరు-విజయవాడ ప్రాంతం వాణిజ్య, వ్యాపార రంగాలకు ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నందున, ఈ ప్రాంతంలో కొత్త పరిశ్రమలు, స్టార్టప్‌లు స్థాపించేందుకు ఇది అనుకూల సమయమని పేర్కొన్నారు. ఈ ఎక్స్ పోలో సుమారు 150 ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖ సంస్థలు, పారిశ్రామికవేత్తలు, స్టార్టప్‌లు, సేవా సంస్థలు పాల్గొంటాయని వెల్లడించారు. స్టాల్ ఏర్పాటు చేసుకోవాలనుకునే వారు నిర్వాహకుల ద్వారా ముందస్తు నమోదు చేసుకోవాలని సూచించారు. ..ఈకార్యక్రమంలో.. ఎక్స్ పో కన్వీనర్ ఎం. రవిశంకర్, కోకన్వీనర్ కె. బద్రి, ఏపీబీసీఎస్ఎస్ఎస్ అధ్యక్షులు కోనూరు సతీష్ శర్మ, కో కన్వీనర్ తి రమణ మూర్తి, ప్రముఖ జీఎస్టీ అడ్వకేట్ సుందర రామశర్మ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, హనుమప్రసాద్, రామకృష్ణ పరమహంస తదితరులు పాల్గొన్నారు.

## సమాఖ్య అధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు

ఎడ్లపాడు, జూలై 26, ప్రభాతవార్త : యడ్లపాడు మండల రవళీరాంజనేయ బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల సమాఖ్య అధ్యక్షులు పై శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గురువుల సేవలను స్మరించుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజానికి విశిష్ట సేవలు



అందించిన పెద్దలను శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. గురువుల మార్గదర్శకత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, వారి ఆశీస్సులతో సమాజం అభివృద్ధి చెందాలని పలువురు వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సమాఖ్య నాయకులు వైబి రమేష్, వంకాయలపాటి అనంద్‌కుమార్, వంకాయలపాటి ప్రేమ్‌కుమార్, వంకాయలపాటి సాయి, బ్రాహ్మణ పెద్దలు, మహిళలు, యువకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని గురుపూజోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం సేవలు ప్రశంసనీయం:ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

రేపల్లె, జూలై 26, ప్రభాతవార్త: నీతి నిజాయితీకి మారుపేరైన స్వర్గీయ ముద్రగడ పద్మనాభం సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు.ఆదివారం స్థానిక మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ హాలులో జరిగిన స్వర్గీయ ముద్రగడ పద్మనాభం,స్వర్గీయ వంగవీటి మోహన్‌రంగాల సంస్మరణ సభకు రాజకీయవేత్త గూడపాటి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.ముద్రగడ,వంగవీటి



చిత్రపటాలకు పూలమాలలు వేసిన ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తోట త్రిమూర్తులు మాట్లాడుతూ వ్యక్తిగా ముద్రగడ ఉన్నత స్థానంలో నిలిచారని వ్యక్తిగతంగా ఆయన చాలా నష్టపోయారని ఆవేదన వెలుబుచ్చారు.ఆగస్టు 1వ తేదీ మిత్రబృందం ఆధ్వర్యంలో కిర్లంపూడిలో జరిగే సంతాప సభ నిర్వహిస్తున్నందున అందరూ తరలిరావాలని కోరారు.ఎంపిగా,ఎమ్మెల్యేగా,మంత్రిగా ప్రజలకు సేవలందించిన ముద్రగడ పద్మనాభం కాపు సామాజికవర్గం,మిగిలిన వర్గాల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేశారని చెప్పారు.1977లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశించిన ముద్రగడ పద్మనాభం 1978,1983,1985,1989లలో ఎమ్మెల్యేగా,1999లో కాకినాడ ఎంపిగా గెలుపొందారని వివరించారు.ఎవరి వద్దా చేయిచాచని వ్యక్తిగా రాణించిన ముద్రగడ పద మ్మనాభం విమర్శలకతీతంగా అందరికీ అనుకూలంగా నిస్వార్ధంతో ఉండేవారన్నారు.ముద్రగడ ఉద్యమం చేసారంటే ఆయన కోసం కాదని కాపు సామాజిక వర్గంలో అట్టడుగు స్థాయిలో ఉండి విద్యాభివృద్ధి,ఉద్యోగాలకు నోచుకోని వారికోసం ఉద్యమించి న్యాయం జరిగేలా చూశారని త్రిమూర్తులు వెల్లడించారు.కాపు యువత



వాస్తవాలను గుర్తించాలని చెప్పారు.మృతి చెందిన ముద్రగడపై ఆరోపణలు చేయవద్దని ఆయన కోరారు.మాట కోసం ముద్రగడ పద్మనాభ రెడ్డిగా గెజిట్‌లో పేరు మార్చుకున్న మహోన్నత వ్యక్తిగా పద్మనాభం రాణించారని పేర్కొన్నారు.కాపు రిజర్వేషన్,కాపు కార్పొరేషన్ ఏర్పాటు కోసం ఉద్యమాన్ని ప్రారంభించిన ఘనత ముద్రగడకే దక్కిందన్నారు.చంద్రబాబునాయుడు తన మామను వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి అయ్యాక కాపు సామాజిక వర్గం సమస్యలపై ముద్రగడ లేఖాస్త్రాలను సంధించారన్నారు.ముద్రగడ ఆశయాలను సాధించినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని ఆయన సూచించారు.గుంటూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ స్వర్గీయ ముద్రగడ పద్మనాభం జీవితం అనేక మలుపులు తిరిగిందన్నారు.ఒకానొక సందర్భంలో వంగవీటి మోహనరంగాను కోల్పోయామేమో కాని ము ద్రగడ పద్మనాభాన్ని కోల్పోయే పరిస్థితిలో తాము లేమని ఆనాడు దాసరి నారాయణరావు,మెగాస్టార్ చిరంజీవి,కాపు సామాజికవర్గ ప్రముఖులు ఆనాటి ప్రభుత్వాన్ని హెచ్చరించారని ఆయన గుర్తుచేశారు.ముద్రగడ ఉద్యమాలు చేస్తున్నారంటే ప్రభుతా ్వలు దిగిరావాల్సిందేనని చెప్పారు.మాటకోసం నిలబడి పేరు మార్చుకున్న ముద్రగడ కాపుకులంలో జన్మించినందుకు గర్వపడాలని అంబటి స్పష్టం చేశారు.వివాదాస్పదమైన జీవితం ముద్రగడకే సొంతమని అంబటి చెప్పారు.వైద్యశాలలో చికిత్సపొందుతుంటే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరామర్శకు వస్తున్నారని చెబితే అలా కాదని ఆయన వద్దకు తానే వస్తా అని చెప్పిన గొప్ప వ్యక్తి ముద్రగడ పద్మనాభం అని అంబటి కొనియాడారు.ప్రముఖ వ్యాపారవేత్త,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మోపిదేవి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా కాపులు సంఘటితంగా వ్యవహరించినప్పుడే రాజకీయ ప్రగతి సాధించగలరని చెప్పారు.కమ్మ,రెడ్డి సామాజిక వర్గాల మాదిరిగా కాపు సామాజిక వర్గం ముఖ్యమంత్రి స్థాయికి ఎదగలేకపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇలా ఎందుకు జరుగుతుందో ప్రతి కాపు సామాజిక వర్గీయుడు ఆలోచన చేయాలని సూచించారు.కాపు కులం సంక్షేమంతో పాటు మిగిలిన కులాల సంక్షేమం కోసం తుది శ్వాస విడిచేవరకూ పోరాడిన ముద్రగడ పద్మనాభం ఆశయాలను ఆదర్శవంతంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ముద్రగడ పేరు మార్చుకున్నారంటే పవన్‌కళ్యాణ్ కోసమో జనసేన పార్టీ కోసమో కాదని మోపిదేవి స్పష్టం చేశారు.ముద్రగడపై విమర్శనాస్త్రాలు సరికాదని ఆయన హితవుపలికారు.దేశ,రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసిన వంగవీటి మోహన్‌రంగా,ముద్రగడ పద్మనాభంల ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత కాపుసామాజిక వర్గంపై ఉందని ఆయన చెప్పారు.ముద్రగడ పద్మనాభం విగ్రహాలను ఏర్పాటు చేయాలనుకునే వ్యక్తులు తనను,గూడపాటి శ్రీనివాసరావులను సంప్రదించాలని కోరారు.కాపు మహిళా నాయకురాలు రజని మాట్లాడుతూ కొన్ని వందల ఎకరాలను అమ్ముకుని కాపు సామాజిక వర్గం అభివృద్ధికి పాటుపడిన మహనీయుడు ముద్రగడ పద్మనాభం అని అన్నారు.తన పదవుల కోసం ఏనాడూ ప్రాకులాడలేదని ఆమె చెప్పారు.ఊపిరి ఉన్నంత వరకు కాపుల సంక్షేమం కోసం పోరాడిన ముద్రగడ అడుగుజాడల్లో నడవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు.ఈ సభలో చందు సాంబశివరావు,చందు జనార్ధనరావు,హుస్సేన్,అడుసుమల్లి ఝాన్సీలక్ష్మి,బి.హనుమంతరావు,గడ్డం రాధాకృష్ణమూర్తి,మీసాల శ్రీనివాసరావు,కమతం సాంబశివరావు తదితరులు ప్రసంగించారు.సభలో ముద్రగడ మృతికి రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు.

## ఘనంగా ప్రగడ కోటయ్య 111 జయంతి వేడుకలు

రేపల్లె, జూలై 26, ప్రభాతవార్త:రేపల్లె,భట్టి ప్రోలు,ఐలవరం,పేటేరు ప్రాంతాలలో ఆదివారం చేనేత పరిశ్రమ,కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన దివంగత ప్రగడ కోటయ్య 111వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ప్రగడ కోటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి



నివాళులర్పించారు.కోటయ్య సేవలను వక్తలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో రేపలె్ల తాలూకా ఎస్సీ,ఎస్టీ,బీసి,మైనార్టీ సమైక్య నాయకులు డి.సాంబశివరావు,పట్టెం శ్రీనివాసరావు,ఆర్.శ్రీనివాసరావు, దాసరి అమర్నాథ్,చెరుకూరి లక్ష్మణరావు,సిహెచ్.నాగమల్లేశ్వరరావు,దర్శి భాస్కరరావు,వాగోలు బాబూరావు,కంచర్ల వెంకటరావు,జూలకంటి బుజ్జి,తెనాలి చిన్న,ఎ.చాముండేశ్వరి ప్రసాద్,సయ్యద్ తాహిర్ అహ్మద్,ఎండి సాజిద్ పాషా,ఆర్.వి.కాళేశ్వరరావు,కె.వీరమోహనరావు,ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం(ఎఐటియుసి) రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ,రా ష్ట్ర చేనేత కార్మిక సంఘం(సిఐటియు) జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ,దీపాల సాంబశివరావు,తాడిపర్తి సత్యనారాయణ,కె.బాపయ్య,డి.నాగరాజు,ఎస్.గోపాలస్వామి,బి.కోటేశ్వరరావు,జి.ధనలక్ష్మి,జి.వి.లక్ష్మి, డి.దార్శిక్,మాచర్ల నాగరాజు,పి.శివకుమార్, డి.శివప్రసాద్, తిరువెంగళరావు,యశోదకృష్ణ, వి.కోటేశ్వరరావు జె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వరి పంట సాగుచేయవద్దు

రేపల్లె, జూలై 26, ప్రభాతవార్త:కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ కె.నరసింహామూర్తి ఆదేశాల ప్రకారం డెల్టా పరిధిలో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున రైతులు వరి పంట సాగు చేయవద్దని రేపల్లె మండల వ్యవసాయ శాఖ అధికారి ఎ.మహేష్‌బాబు ఆదివారం తెలిపారు.ప్రస్తుతం కాల్వల్లో సరఫరా అవుతున్న నీరు తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించు కోవాలని సూచించారు.నారుమళ్ళు పోయడం,నాట్లు వేయడం,నూతనంగా వరి సాగు ప్రారంభించే విధానాలకు రైతులు పూనుకోరాదని ఆయన విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే వర్షాల ఆధారంగా నేరుగా విత్తనం వేసిన రైతులు విధిగా పంట నమోదు చేయించుకోవాలని



సూచించారు.ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద బీమా కోసం నేరుగా రైతులు ఎకరానికి రూ.800 ప్రీమియం చెల్లించి బీమా నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.వరిసాగుకు అనుకూలమైన పరిస్థితులు లేనందున రైతులు సహకరించాలని ఆయన కోరారు.

## వర్షాలు కురవాలని అద్దంకమ్మ అమ్మవారికి జలాభిషేకం

ఎడ్లపాడు, జూలై 26, ప్రభాతవార్త : మండలంలోని ఎడ్లపాడు గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని గ్రామస్థులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గ్రామ దేవత అద్దంకమ్మ అమ్మవారికి ఆదివారం మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో జలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా గ్రామ



ప్రజలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వ్యవసాయానికి అనుకూలంగా వర్షాలు కురవాలని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, రైతులు, యువకులు పాల్గొని భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు.

## నందిపాడు మేజర్ కాల్వ దుస్తితి అధ్యాన్నం

యడ్లపాడు, జులై 26, ప్రభాతవార్త : ఎడ్లపాడు మండల పరిధిలోని నందిపాడు మెజర్ కాల్వ, దాని పరిధిలోని మైనర్లు, ఎంజీలు (కాల్వ గేట్లు), కాల్వవలు, కరకట్టలు అధ్వాన్నంగా మారడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాగునీటి ప్రధాన ఆధారమైన ఈ కాల్వకు సకాలంలో మరమ్మతులు చేపట్టకపోవడంతో నీటి సరఫరాపై ప్రభావం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా పలు ప్రాంతాల్లో కాల్వ గట్లు కుంగిపోవడం, కాల్వలో పూడిక పేరుకుపోవడం, ముళ్లపొదలు, కలుపు మొక్కలు విస్తరించడం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతోంది. మైనర్ కాల్వలు, ఎంజీలు కూడా శిథిలావస్థకు చేరడంతో నీరు చివరి ఆయకట్టు భూములకు సక్రమంగా చేరడం లేదని రైతులు చెబుతున్నారు.కాల్వకు ఆనుకుని ఉన్న కరకట్టలు అనేక చోట్ల దెబ్బతిన్నాయి. వర్షాలు కురిసే సమయంలో కరకట్టలు తెగిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల కాల్వపై ఉన్న చిన్న వంతెనలు, కాల్వవలు కూడా పాడై ప్రమాదకరంగా మారినట్లు





చెబుతున్నారు.ప్రతి ఏడాది సాగునీటి విడుదలకు ముందు కాల్వలను శుభ్రం చేసి మరమ్మతులు చేపట్టాల్సి ఉన్నప్పటికీ, ఈసారి ఆ పనులు పూర్తిస్థాయిలో జరగలేదని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో నీటి వృథా పెరగడంతో పాటు సాగు ఖర్చులు కూడా అధికమవుతున్నాయని పేర్కొంటున్నారు. నందిపాడు మెజర్ కాల్వపై ఆధారపడిన వేలాది ఎకరాల వ్యవసాయ భూములకు ఈ కాల్వే జీవనాడి. కాల్వ వ్యవస్థ సక్రమంగా ఉంటేనే వరి, పత్తి, మిర్చి తదితర పంటలకు సాగునీరు అందుతుందని రైతులు చెబుతున్నారు.రైతులు సంబంధిత సాగునీటి శాఖ అధికారులు వెంటనే కాల్వలను పరిశీలించి, పూడిక తొలగింపు, కాల్వ గట్లు బలోపేతం, దెబ్బతిన్న ఎంజీలు, కాల్వతలు, కరకట్టలకు అత్యవసర మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే నీటి వృథాను అరికట్టి చివరి ఆయకట్టుకు కూడా సమానంగా సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## చారిత్రక కొండవీడుకోట కొండలపై వెలసిన పురాతన హజరత్ సయ్యద్ షా ఔలియా రహమతుల్లా బాబా దర్గా

యడ్లపాడు, జులై 26, ప్రభాతవార్త : ఆదివారం భక్తజన సందోహంతో కళకళలాడింది. కొండపైకి సరైన మార్గం లేక దాదాపు మూడు దశాబ్దాలుగా నిలిచిపోయిన ఉరుసు ఉత్సవాలు, ఘాట్‌రోడ్ల నిర్మాణంతో మళ్లీ అత్యంత వైభవంగా పునఃప్రారంభం కావడం భక్తుల్లో ఆనందోత్సాహాలను నింపింది. చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యమున్న ఈ ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలిచాయి. ఉదయం నుంచే ఉత్సవాలు.. ఉదయం నుంచే వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో కొండపైకి చేరుకుని బాబావారిని దర్శించుకున్నారు. ఫకీర్లు ఇస్లామీయ భక్తిగీతాలు ఆలపిస్తూ, మేళతాళాల నడుమ పూల చాదర్లతో నిర్వహించిన ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం దర్గా వద్దకు చేరుకుని బాబావారి సమాధిపై పూల చాదర్ కప్పి, గంధం సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు తమ గ్రామాల తరఫున చాదర్లను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. జుమ్మా మసీదు ఇమాంగా బాబావారి సేవలు... ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మోలానా ముస్తాఖ్ అహ్మద్ స్థానిక మతపెద్దలతో కలిసి ఖురాన్ పఠనం, దువా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సయ్యద్ షా ఔలియా రహమతుల్లా బాబా జుమ్మా మసీదులో ఇమాంగా విశిష్ట ఆధ్యాత్మిక సేవలు అందించారని గుర్తు చేశారు. ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ జుమ్మా మసీదు నుంచి సర్వాంగసుందరంగా అలంకరించిన గుర్రంపై గంధాన్ని ఊరేగింపుగా



తీసుకువచ్చి దర్గాలో సమర్పించినట్లు వివరించారు. ఉరుసు ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గుంటూరుకు చెందిన నౌ అవర్ హిస్టరీ సంఘం అధ్యక్షుడు సూఫీ ఇమ్రాన్ ఆధ్వర్యంలో దర్గా కమిటీ సభ్యులు షేక్ గౌస్, షేక్ అల్లాబక్షు, నూర్ అహ్మద్, అజ్‌హర్ తదితరులు ఉత్సవాల నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.

## కార్గిల్ యుద్ధ అమరవీరులకు నివాళులు.. వీర్‌పరివార్ సహాయత యోజన స్కీమ్‌పై సైనికులకు అవగాహన

గుంటూరు లీగల్, జులై 26, ప్రభాతవార్త: కార్గిల్ యుద్ధం ఆపరేషన్ విజయ్‌లో మన దేశ సైనికులు చూపిన ధైర్యం, త్యాగం దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందని గుంటూరు జిల్లా న్యాయసేవాధికార సంస్థ (డిఎల్ఎస్ఎ) కార్యదర్శి, న్యాయమూర్తి సయ్యద్ జియాఉద్దీన్ గుర్తు చేశారు. కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా యుద్ధంలో పాల్గొన్న వీరజవాన్ల సంస్మరణ కార్యక్రమాన్ని స్థానిక జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా సైనిక సంక్షేమాధికారి గుణశీల అధ్యక్షత వహించారు. 1999లో జరిగిన ఈ యుద్ధంలో, ఎత్తయిన కొండలపై మైనస్ 20




డిగ్రీల చలిలో పోరాడి విజయపతాకం ఎగురవేసిన మన దేశ సైన్యం రుణం తీర్చుకోలేనిదని చెప్పారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ప్రవేశపెట్టిన వీర్ పరివార్ సహాయత యోజన పథకం ద్వారా కార్గిల్ యుద్ధ వీరులకు, వారి కుటుంబాలకు, అమరవీరుల కుటుంబాలకు, మాజీ సైనికులకు ఉచిత న్యాయ సహాయం, చట్టపరమైన సలహాలు, పెన్షన్, సంక్షేమ సదుపాయాల విషయంలో సహాయం అందుతుందని న్యాయమూర్తి వివరించారు. ఈ పథకం అమలు కోసం జిల్లా సైనిక కార్యాలయంలో లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను ఏర్పాటు చేసి అవసరమైన వారికి సహాయసహకారాలు అందించేందుకు ఒక న్యాయవాదిని, పారా లీగల్ వాలంటీర్‌ను నియమించినట్లు తెలిపారు. సైనిక సంక్షేమాధికారి గుణశీల మాట్లాడుతూ డిఎల్ఎస్ఎ కార్యదర్శి, న్యాయమూర్తి సయ్యద్ జియాఉద్దీన్ సహకారంతో ఇప్పటి వరకు 40 మందికి పైగా సైనిక కుటుంబాల సమస్యలను పరిష్కరించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కార్గిల్ యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొన్న 14 మంది సైనికులను న్యాయమూర్తి సయ్యద్ జియాఉద్దీన్ సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయం సూపరింటెండెంట్ ఆనందరావు, డిఎల్ఎస్ఎ ప్యానల్ న్యాయవాది కట్టా కాళిదాసు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ జె.సురేష్‌బాబు, ఇల్లా మధుబాబు, ఎల్.సుబ్బయ్య, లీగల్ ఎయిడ్ క్లినిక్ న్యాయవాది పి.రాజేష్ లింగం, డిఎల్ఎస్ఎ ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ వాణి, యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులు, ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా సైనికుల కుటుంబ సభ్యులు, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## నిరుపేదలకు దుస్తులు,వంట సామగ్రి పంపిణీ




రేపల్లె, జూలై 26, ప్రభాతవార్త:మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం అరవపల్లి పంటకాల్వ గట్టుపై నివసిస్తున్న 60 మంది నిరుపేదలకు దుస్తులు,వంట సామగ్రిని పంపిణీ చేశారు.సురక్ష హాస్పిటల్ డాక్టర్ వేముల దినేష్‌కుమార్‌ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు కోడె గౌరీశంకర్,మల్లెల రామచంద్రరావు,కుదరవల్లి వెంకటేశ్వరరావు,పిన్ని సాంబశివరావు,యార్లగడ్డ బుచ్చిరావు,చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ రజనీ బాబు,వి.మస్తాన్‌రావు,కె.శివశంకర రాజు,సిహెచ్.బాబావలిరావు,తుమ్మల వీణ,పడమటి శ్రీనివాసరావు,వి.కోటేశ్వరరావు,పి.వి.కె.సాంబశివరావు,వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

27MN 8 PG-GNT_27MN 8 PG-GNT.qxd 27-07-2026 AM 12:05 Page 1



## చేనేత సూరీడు ప్రజా బంధు ప్రగడ కోటయ్య జయంతి

తాడేపల్లి, జూలై 26, ప్రభాతవార్త : తను పుట్టి పెరిగిన చేనేత కుటుంబాలను పేదరికం నుండి పైకి తెచ్చేందుకు,నిరంతరం చేనేత కార్మికుల సంక్షేమంఅభివృద్ధి కోసం అహరహం కృషి చేసిన గొప్ప ప్రజా నాయకుడు చేనేత సూరీడు ప్రజాబంధు ప్రగడ కోటయ్య అంటూ,ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు పోతేపల్లి మహేష్ కొనియాడారు. ఈరోజు స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో జూలై 26, ప్రగడ కోటయ్య జయంతి సందర్భంగా పలువురు బీసీ నాయకులతో కలిసి కోటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, మిఠాయిలు పంచుకుంటూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోతేపల్లి మీడియాతో మాట్లాడుతూ ప్రగడ కోటయ్య 1915లో ఇదే రోజున గుంటూరు జిల్లా నిడుబ్రోలు గ్రామం లో చేనేతలకు చెందిన పద్మశాలి కులంలో జన్మించారన్నారు. హై స్కూలు విద్య పూర్తి చేసిన తరువాత మద్రాసు ఆపై లండన్ లో టెక్స్టైల్ ఇన్స్టిట్యూట్ లలో నేత విద్యా కోర్సులలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారన్నారు. వీరు పేదలు బడుగు వర్గాల పక్షాన పలు సత్యాగ్రహ ఉద్యమాలకు నాయకత్వం వహించి మద్రాసులో 75 రోజులపాటు,ఆంధ్రాలో 20 రోజులపాటు నిరసనలు చేపట్టినందుకు పలుమార్లు అరెస్టులు,జైలు శిక్షలు



అనుభవించారన్నారు. దేశవ్యాప్తంగా చేనేతలకు సంబంధించిన అనేక సంస్థలకు నాయకత్వం వహించి,వాటి అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు.ఆంధ్ర రాష్ట్ర చేనేత కార్మికుల కాంగ్రెస్ కు మరియు అఖిలభారత చేనేత కార్మిక కాంగ్రెస్ లకు ప్రధాన కార్యదర్శిగా పనిచేశారన్నారు. మూడుసార్లు శాసనసభ్యునిగా,ఒకసారి శాసనమండలి సభ్యునిగా, మరోసారి రాజ్యసభ సభ్యునిగా ప్రజలకు ఎనలేని సేవలు అందించారన్నారు. 1954 లో వీరాల ప్రాంతంలో అభివృద్ధి కమిటీ ఏర్పడి,17 వేల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేయించి,ఆపై ప్రభుత్వాల భూముల పంపిణీకి మార్గదర్శకులు అయ్యారన్నారు. సంఘసంస్కర్తగా,రాజకీయ వేత్తగా పలు కీలక రంగాలలో కృషి సల్పిన కోటయ్యకు,ప్రజాబంధు బిరుదునిచ్చి ప్రజలు ఆనాటి ప్రభుత్వం గౌరవించిందన్నారు. ప్రగడ కోటయ్య జయంతి ని రాష్ట్ర పండుగగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలన్నారు. ఆ మహనీయుని జయంతి సందర్భంగా వారి ఆశయాలు లక్ష్యాల సాధనకు ప్రజలందరూ ముఖ్యంగా యువత పునరంకితం కావాలని మహేష్ ఉద్బోధించారు. ఇంకా జయంతి వేడుకలలో గుంటూరు జిల్లా బీసీ నాయకులు ఇసునూరి నగేష్, ఉద్దంటి నరేంద్ర, పట్టణ అధ్యక్షులు వెంకటకృష్ణ, మహిళా అధ్యక్షురాలు జి. జయలక్ష్మి, దానా గౌడ్ పలువురు బీసీ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

## వైభవంగా బుద్ధుని ధర్మచక్ర ప్రవర్తన సభ

తాడేపల్లి, జూలై 26, ప్రభాతవార్త : గౌతమ బుద్ధుడు జ్ఞానదయం పొందిన తరువాత తన ఐదుగురు శిష్యులకు జ్ఞానబోధ చేసినది ఆషాఢ పౌర్ణమి రోజున. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంగళగిరిలోని స్వేచ్ఛా బుద్ధవిహార్ లో ఆషాఢ పౌర్ణమి వేడుక ఘనంగా జరిగింది. మంగళగిరి బుద్ధవిహార వ్యవస్థాపకులు రేకా కృష్ణార్జున రావు సభకు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఆచార్య నాగార్జున యూనివర్సిటి బుద్ధిజం డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి చల్లపల్లి స్వరూపరాణి , అతిథిగా



మైండ్ ఫిట్ నెస్ టీచర్ కట్టా కళాధర్ రెడ్డి హాజరు అయ్యారు. 27 మంది బౌద్ధ భిక్షవులు పాల్గొనడంతో కార్యక్రమం బౌద్ధం ఆవశ్యకతను తెలిపేదిగానూ నిర్వహించారు.

స్వేచ్ఛా బుద్ధవిహార వ్యవస్థాపకులు తాటిపాముల లక్ష్మి పెరుమాళ్ళు దంపతులు, మానవతా వేదిక కన్వీనర్ గోలి మధు, ప్రముఖ న్యాయవాది చిలకా శ్రీధర్ నిర్వహణలో భాగస్వామ్యులు కాగా బుద్ధ భూమి పత్రిక వర్కింగ్ ఎడిటర్ గోలి సీతారామయ్య, విశ్వాశాంతి కళాపరిషత్ కన్వీనర్ పొట్లాబత్తుని లక్ష్మణరావు, ఎయిమ్స్ వైద్యాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్స్ గా చేయుచున్న డా : సతీష్ బోక్రె, డా : సంతోష్ బోక్రె, గాయకులు కంచర్ల కాశయ్య, కౌతరపు రామచంద్రరావు, కౌతరపు కవిత మరియు బౌద్ధ అభిమానులు పాల్గొన్నారు.

## మల్లేశ్వరస్వామికి సహస్రఘటాభిషేకం

గుంటూరు, జూలై 26,ప్రభాతవార్త :పెదకాకాని శివాలయములో సహస్ర ఘట్టాభిషేకము పూజలలో భాగముగా 2 రోజు ఆదివారము ఉదయం 8.00 గంటల నుండి వరుణ జపములు, ఋష్యశృంగ జపము, వరుణ మంత్రహోమములు దేవస్థాన స్థానాచార్యులు, ప్రధాన అర్చక పర్యవేక్షణలో అర్చకులు, వేదపండితులచే శాస్త్రోత్తముగా నిర్వహించినట్లు చివరి రోజు సోమవారము ఉదయం



గంటలకు 7.00 నుండి శ్రీ మల్లేశ్వరస్వామి వారికి మహన్యాసపూర్వక సహస్రఘట్టాభిషేకము నిర్వహించిన తదుపరి నీరాజన, మంత్రపుష్పము జరుగునని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, పాలకమండలి చైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు తెలిపారు.శ్రీ మల్లేశ్వరస్వామి వారికి మహన్యాసపూర్వక సహస్రఘట్టాభిషేకము కార్యక్రమములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి కృపకు పాత్రులు కావలసినదిగా దేవస్థాన అధికారులు భక్తులకు విజ్ఞప్తి చేసినారు.సోమవారము శ్రీ మల్లేశ్వరస్వామి వారికి సహస్ర ఘట్టాభిషేకము సందర్భముగా అభిషేకములు రద్దు చేసినట్లు సదరు విషయము భక్తులు గమనించవలసినదిగా ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, చైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు భక్తులకు విజ్ఞప్తి చేసినారు.ఆదివారం పూజ కార్యక్రమములో పాలకమండలి చైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు, సభ్యులు కొమ్మూరి మల్లిఖార్జునరావు, ధూపాటి శివశంకరరావు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భాజపా కార్యాలయంలో ప్రగాఢ కోటయ్య 111వ జయంతి వేడుకలు



తాడేపల్లి, జూలై 26, ప్రభాతవార్త : చేనేత బంధువు మాజీ ఎమ్మెల్యే మాజీరాజ్యసభ సభ్యులు ప్రగడ కోటయ్య 111వ జయంతి సందర్భంగా మంగళగిరి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రగడ కోటయ్య జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయించడం చాలా హర్షణీయమని అన్నారు.చేనేతలకి మార్గదర్శకత్వం వహించినటువంటి ప్రగడ కోటయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని చేనేతలందరూ ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు మునగాల నాగేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ర శ్రీమన్నారాయణ , గుంటూరు జిల్లా ఎస్ ఐ ఆర్ కన్వీనర్ కొత్తూరు సుబ్బారావు , ఎస్సీ మోర్చా జోనల్ ఇంచార్జ్ మేకల లక్ష్మణ్, మాజీ రాష్ట్ర చేనేత కన్వీనర్ జగ్గారావు శ్రీనివాసరావు, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు నాయకులు బొక్క నరసింహారావు, బుల్లా రాజారావు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా బాపనపల్లి

పొన్నూరు, జూలై 26,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా పొన్నూరు పట్టణానికి చెందిన బాపనపల్లి ప్రభాకర లక్ష్మీ ప్రసాదరావును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు యిల్లూరి లక్ష్మయ్య ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. బాపనపల్లి ప్రభాకర లక్ష్మీ



ప్రసాదరావు గతంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా పనిచేసి సంఘం అభివృద్ధికి హితోధికంగా కృషి చేశారు. ఆ తర్వాత పట్టణంలోని అత్యంత చరిత్ర కలిగిన శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయం ధర్మకర్తల మండలి చైర్మన్గా పనిచేశారు. బాపనపల్లి ఆర్యవైశ్య సంఘానికి, ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఆయన అందించిన సేవలను గుర్తించిన రాష్ట్ర అధిష్టానం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాపనపల్లి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన నేపథ్యంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు చుండూరు ఉమామహేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త రామారావు, అదనపు ప్రధాన కార్యదర్శి సంకా లక్ష్మీనరసింహామూర్తి తదితరులున్నారు.

## ప్రగడ కోటయ్య స్ఫూర్తితోనే చేనేత అభివృద్ధి

పొన్నూరు, జూలై 26,ప్రభాతవార్త: చేనేత సూరీడు ప్రగడ కోటయ్య స్ఫూర్తితోనే చేనేత రంగం అభివృద్ధి చెందిందని రాష్ట్ర చేనేత జౌళిశాఖా మంత్రి ఎస్.సవిత అన్నారు. పొన్నూరు పట్టణంలోని వీవర్స్ కాలనీలోని ప్రగడ కోటయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడ జరిగిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ ప్రగడ కోటయ్య స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చేనేత రంగాభివృద్ధికి పెద్ద ఎత్తున కృషి చేస్తోందన్నారు. చేనేత రంగాభివృద్ధికి, చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రజాబంధు ప్రగడ కోటయ్య చేసిన సేవలు మరువలేనివన్నారు. నేతన్నలు, చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి



ఆయన తుది శ్వాస విడిచిపెట్టే వరకు కృషి చేశారన్నారు. చేనేత, సత్యాగ్రహ ఉద్యమాలు చేసిన ఘనత ప్రగడ కోటయ్య సొంతమన్నారు. ప్రగడ కోటయ్య సేవలు భావితరాలకు తెలియజేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రగడ కోటయ్య జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతన్నలకు ఆర్థికంగా మేలు కలిగేలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. చేనేత రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నూతన టెక్స్టైల్స్ పాలసీ తీసుకొచ్చామని, రాష్ట్ర వ్యాప్తంగా చేనేత క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, అర్బన్ సిఐ రేవు శ్రీనివాస కిషోర్‌కుమార్, పద్మశాలీయ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, పలువురు చేనేత సంఘాల ప్రతినిధులు, నాయకులు మాదల వెంకటేశ్వరరావు, షేక్ బాజిసాహెబ్, బొర్రు రామారావు, పఠాన్ పిరోజ్‌ఖాన్, ఆకుల సాంబశివరావు, బండ్లమూడి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## బొత్సాకు మతి భ్రమించిందా!

### -టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్

పొన్నూరు, జూలై 26,ప్రభాతవార్త: డిఎస్సీ లో అక్రమాలు జరిగాయి, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని వైసీపి నేత బొత్సా సత్యనారాయణ ఆరోపించడాన్ని బట్టి ఆయనకు మతి భ్రమించిందా! అనే అనుమానం కలుగుతుందని టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్ అన్నారు. డిఎస్సీ లో అక్రమాలు జరిగాయని ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెపా ్పరు. వైకాపాకు




చిత్తశుద్ధి ఉంటే ఆధారాలతో నిరూపించాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్ళ వైకాపా పాలనలో ఒక్క డిఎస్సీ నోటిఫికేషన్ వేసి ఒక్క పోస్టు అయినా ఇచ్చారా..? అని నిలదీశారు. డిఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు వైకాపాకు, ఆపార్టీ నాయకులు లేదన్నారు. డిఎస్సీపై వైకాపా అనేకమార్లు వివిధ కోర్టులకు వెళ్ళారని, అన్ని కోర్టులు వైకాపాకు చివాట్లు పెట్టినా ఇంకా బుద్ధిరాకపోవడం శోచనీయమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం 150రోజుల్లో 16వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి విద్యాశాఖ బలోపేతానికి కంకణం కట్టిందన్నారు. మళ్ళీ రెండో సారి కూడా డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. విద్యాశాఖామంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టాక ఎన్నో సంస్కరణలు తెచ్చి విద్యాశాఖలో మెరుగైన ఫలితాలు సాధించేవిధంగా కృషి చేస్తున్నారన్నారు. ఇకనైనా వైకాపా నాయకులు నారా లోకేష్‌పై, కూటమి ప్రభుత్వంపై విమర్శలను, ఆరోపణలను మానుకోవాలన్నారు.

## ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

పొన్నూరు, జూలై 26,ప్రభాతవార్త: ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదిగేందుకు ఆలోచన చేయాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు చుండూరు ఉమామహేశ్వరరావు సూచించారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం కళ్యాణ మండపంలో ఆదివారం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చుండూరు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యుల సంక్షేమానికి సంఘాలు కృషి చేయాలన్నారు. ఐకమత్యంతోనే సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. స్థానిక



ఆర్యవైశ్య సంఘం బలోపేతంతో పాటు మహాసభకు కూడా సభ్యత్వాన్ని చేర్పించాలని సూచించారు. స్థానికంగా ఆర్యవైశ్య కళ్యాణ మండపం అభివృద్ధికి, ఆర్యవైశ్యుల పరిధిలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి నూతన కమిటి అందరిని కలుపుకుపోతూ సత్ఫలితాలు సాధించాలన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నూతన కమిటి ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలతోపాటు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించేవిధంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్నారు. స్థానిక కమిటికి జిల్లా కమిటి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా ఇచ్చారు. అనంతరం నూతన కమిటి అధ్యక్షుడిగా కోటా రవిశంకర్, కార్యదర్శిగా మద్ది చంద్రమోహన్, ఉపాధ్యక్షుడిగా లింగమల్లు మోహనకృష్ణ, కోశాధికారిగా కోట హేమసుందరగుప్తా, కమిటి సభ్యులుగా తాళ్ళూరి వెంకటేశ్వరరావు, కొత్తూరు వంశీకృష్ణ, తాతా హరీష్, అన్నవరపు నరసింహారావు, వేమూరి శ్రీనివాసు, కొల్లిపర శ్రీను, పారేపల్లి హరీష్, నీలి రమేష్, వనమా సతీష్, ఎం.శివరామకృష్ణ పవన్, ఆలమూరు విఘ్నేశ్వరావు, కారుమూరి నితిన్ సుధాకర్, ఉసిరిక రాము, కోట సురేష్, హేమకుమార్‌లచే అతిథులు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భావనారాయణస్వామి దేవాలయం ధర్మకర్తల మండలి డైరెక్టర్ శిఖాకొల్లి గుర్నాథరావు, జీఎంఎస్ గుప్తా, తాటికొండ సుధీర్, ఆలపాటి నాగరాజు, తవ్వా విజయ్, కనమర్లపూడి రాంబాబు, కారుమూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భాజపా కార్యాలయంలో బి ఎల్ ఏల విధులపై అవగాహన సమావేశం

మంగళగిరి, జూలై 26, ప్రభాతవార్త మంగళగిరి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆదివారం బి ఎల్ ఏ 2 యొక్క సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ మకుటం శివ పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో మకుటం శివ మాట్లాడుతూ బి ఎల్ ఏ 2 చేయవలసిన కార్యక్రమాల ను వివరించారు. ఫేస్ వన్




పూర్తి అయినందుకు కార్యకర్తలు అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఆగస్టు 1 వ తేదీన రెండో విడత కార్యక్రమం మొదలవుతుందని చెప్పారు. ఇందులో భాగంగా ఫామ్ 6, ఫామ్ 7, ఫామ్ 8 గురించి వివరించారు. గుంటూరు జిల్లా కార్యదర్శి, మంగళగిరి నియోజకవర్గం బి ఎల్ ఎ 1 పంచమర్తి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బిట్ర శ్రీమన్నారాయణ, గుంటూరు జిల్లా ఎస్ ఐ ఆర్ కన్వీనర్ కొత్తూరు సుబ్బారావు, ఎస్సీ మోర్చా జోనల్ ఇంచార్జ్ మేకల లక్ష్మణ్, మాజీ రాష్ట్ర చేనేత సెల్ కన్వీనర్ జగ్గారావు శ్రీనివాసరావు, మంగళగిరి టౌన్ అధ్యక్షుడు మునగాల నాగేశ్వరరావు, బొక్క నరసింహారావు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేనేతబంధు ప్రగడ కోటయ్య జయంతి సందర్భంగా నివాళి

తెనాలి మున్సిపాలిటీ జులై26(ప్రభాతవార్త): చేనేతబంధు దివంగత ప్రగడ కోటయ్య జయంతి సందర్భంగా,, తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించు సందర్భంగా ప్రగఢ కోటయ్య జయంతి కార్యక్రమాన్ని, శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్



ఆదేశాలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్ మాట్లాడుతూ,రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మికుల సమస్యలపై ఉద్యమాలు నడిపిన ఉద్యమ సూర్యుడు ప్రగడ కోటయ్యని,ఆయన పోరాటాల ఫలితమే ఈరోజు చేనేత సహకార సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా మనుగడ సాగిస్తున్నాయని,కేంద్ర సహకార బ్యాంకులలో చేనేత సొసైటీలకు రుణ సదుపాయాలు కల్పించిన మహానేత ప్రగడ కోటయ్యని,చేనేత ఉత్పత్తులు ఆప్కో ద్వారా మార్కెటింగ్ చేసుకునే విధానాన్ని ప్రభుత్వాల చేత ఏర్పాటు చేయించిన మహానేత,అలాంటి చేనేత పితామహుని జన్మదినాన్ని అధికార పూర్వకంగా ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వానికి చేనేత వర్గాలు అందరూ కూడా కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రగడ కోటయ్య కి నివాళులర్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమము లో పద్మశాలి వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్, తిరువీధుల సాంబశివరావు దివి హేమంత్ కుమార్, అక్కల ప్రసాద్, గోలి శ్రీనివాసరావు, కాటూరి భాస్కర్, గట్టు బాల శ్రీనివాసరావు, గుర్రం లక్ష్మీనారాయణ, కాటం రవి, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, కే. శ్రీనివాసరావు, దివి సత్యం, జొన్నాదుల బాలాజీ, తాడిపర్తి గణపతి, గంజి నాగరాజు, మండూరి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డులోకి ప్రవేశంపై ఆంక్షలు

తెనాలి జులై26(ప్రభాతవార్త): తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలోకి అనధికార వ్యక్తులు ప్రవేశించటాన్ని నిషేధిస్తూ అధికారికంగా ప్రకటన ఏర్పాటు చేశారు. అనుమతి లేకుండా బయటి వ్యక్తులు ఎవరు లోపలకి వెళ్లకుండా చర్యలు చేపట్టారు. యార్డు ప్రాంగణంలో కొందరు




వ్యక్తులు క్రికెట్ ఆడటం బెట్టింగులు వేయటం అంతేకాకుండా మద్యం సేవిస్తూ ఖాళీ సీసాలను యార్డు ప్రాంగణంలోనే వదిలి వెళ్ళటం లాంటి చర్యలతో అధికారులు మైదానం ప్రాంగణంలో కొన్ని చోట్ల గుంతలు తవ్వారు. దీనిపై మార్కెట్ యార్డ్ కార్యదర్శి సుబ్బారావు ని వివరణ కోరగా, మార్కెట్ యార్డు ప్రాంగణంలో కొందరు యువకులు క్రికెట్లాడటం బెట్టింగులు వేయటం అంతేకాకుండా స్వల్ప వివాదాలతో యార్డుకు వచ్చే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇదే అదనుగా కొందరు తాగుబోతులు యార్డు ప్రాంగణంలో మద్యం సేవించటం కాళీ బాటిల్స్ ను అక్కడే వదిలి వెళ్ళటం అలాంటి చర్యల వలన యార్డుకు వచ్చేవారు భయాందోళనకు గురవుతున్నారని వీటిని నిరోధించటానికి క్రికెట్ ఆడే ప్రాంగణంలో గోతులు తవ్వించామని ఇకపై ఎవరైనా అనధికారికంగా మార్కెట్ యార్డు ప్రాంగణంలోనికి ప్రవేశించటం నిషేధించామని కావున అందరూ సహకరించాలని కోరారు. అయితే పిల్లలు క్రీడలకు వినియోగించే మైదానాన్ని గుంతలు తవ్వి ఆటంకం కలిగించటం సరికాదని పలువురు అభిప్రాయపడుతున్నారు వారికి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఎయిర్ బ్యానర్‌తో “సంకల్పం“ అవగాహన కార్యక్రమం

## తెనాలి ఎస్డీపీవో జనార్ధనరావు ఆధ్వర్యంలో వినూత్న ప్రచారం

తెనాలి జులై26(ప్రభాతవార్త): యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలనే లక్ష్యంతో తెనాలి పోలీసు శాఖ ఆధ్వర్యంలో “సంకల్పం“ మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని వినూత్నంగా నిర్వహించారు. తెనాలి పట్టణంలోని మున్సిపల్ పురవేదిక వద్ద సుల్తానాబాద్ ఆల్ఫా టీ పాయింట్ వద్ద, చెంచుపేట ఉమేష్ చంద్ర కూడలి వద్ద ఆకాశంలో అవగాహన సందేశాలతో కూడిన బ్యానర్లను ప్రదర్శిస్తూ డ్రోన్ల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ కార్యక్రమానికి తెనాలి దీక్షి పి. జనార్ధనరావు గారు నాయకత్వం వహించారు. జనార్ధనరావు మాట్లాడుతూ ఎయిర్ బ్యానర్ వారి సహకారంతో డ్రోన్ల ద్వారా ప్రచారం నిర్వహించినట్లు పేర్కొన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, వాటి బారిన పడకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు



పోలీసు శాఖ నిరంతరం చర్యలు చేపడుతోందని, ప్రజల సహకారంతో తెనాలిని గంజాయి రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలు తమ పరిసరాల్లో గంజాయి విక్రయాలు లేదా వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని దీక్షి గారు తెలిపారు. సమాజం, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, యువత అందరూ కలిసి పనిచేస్తేనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా డ్రగ్స్ ఫిర్యాదులు పోలీసు 112 లేదా ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు సమాచారం అందించాలన్నారు. ఈ వినూత్న ఎయిర్ బ్యానర్ ప్రచారం స్థానిక ప్రజలను విశేషంగా ఆకట్టుకోగా, పోలీసు శాఖ చేపట్టిన “సంకల్పం“ కార్యక్రమంపై ప్రజలు అభినందనలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో 2 టౌన్ సిఐ డి .రవీంద్రబాబు, రూరల్ సిఐ షేక్ నాయబ్ రసూల్, ఎస్సైలు, సిబ్బంది పాల్గున్నారు.

## ఎన్‌బిఏ గుర్తింపుకు ఏఎన్‌యు సన్నాహాలు

ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం,జూలై26, ప్రభాతవార్త: ఏఎన్‌యు మరొక ప్రతిష్టాత్మక నేషనల్ బోర్డ్ గుర్తింపు కోసం సన్నాహాలు మొదలుపెట్టింది. ఇంజనీరింగ్, ఫార్మశీ, మేనేజ్‌మెంట్ వంటి సాంకేతిక ప్రోగ్రామ్‌లను మూల్యాంకనం చేసే నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్‌బిఏ) గుర్తింపు పొందేందుకు ప్రణాళికలు రూపొందిస్తుంది. నాణ్యమైన విద్య, ఉన్నత జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న అంశాలను పరిశీలించి ఎన్‌బిఏ గుర్తింపు ఇస్తుంది. ఎన్‌బిఏ గుర్తింపు యూనివర్సిటీ మొత్తానికి కాకుండా కళాశాలలు, విభాగాలను విడివిడిగా పరిశీలిస్తుంది. ఎన్‌బిఏ టైర్1లో ఐఐటిలు, ఎన్ఐటిలు, స్వయం ప్రతిపత్తిగల సంస్థలు ఉంటాయి. టైర్ 2లో అనుబంధ కళాశాలలు, స్వయం ప్రతిపత్తిలేని కళాశాలలుంటాయి. ప్రయోజనాలు ఇలా..ఎన్‌బిఏ గుర్తింపు ఉన్న విద్యా సంస్థలకు నైపుణ్యాల నాణ్యత ఉంటుంది కాబట్టి అక్కడి విద్యార్థులకు అగ్రశ్రేణి కంపెనీలు ఉద్యోగాలు ఇచ్చేందుకు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయి. బి.టెక్, ఫార్మశీ, మేనేజ్‌మెంట్ డిగ్రీలు పొందిన విద్యార్థుల సర్టిఫికెట్‌లకు ఎన్‌బిఏ గుర్తింపు వల్ల అంతర్జాతీయ ఉద్యోగ మార్కెట్‌లలో ఉత్తమ ఉద్యోగాలు, అలాగే విదేశాల్లో ఉన్నతవిద్యకు ఎక్కువ అవకాశాలు ప్రయోజనాలు ఉంటాయి. ఎన్‌బిఏ గుర్తింపు పొందిన విద్యా సంస్థలు వివిధ సంస్థలనుంచి గ్రాంట్‌లు పొందేవీలు ఉంటుంది. ఏఎన్‌యులో ఇంజనీరింగ్, ఫార్మశీ కళాశాలలు 2010లో ప్రారంభమయ్యాయి. వాటిద్వారా ఏటా వందలాదిమంది విద్యార్థులు కోర్సును పూర్తి చేసుకుంటున్నారు. ఈ ఏడాది ఇంజనీరింగ్‌లో స్పేస్ సైన్స్ టెక్నాలజీ కోర్సు ప్రారంభించనుండటంతో కళాశాలకు ప్రత్యేక గుర్తింపు లభించనుంది. ఇప్పటికే డేటాసైన్స్, ఏఐ అండ్ ఎంఎల్ వంటి ఆధునిక కోర్సులు నడుస్తున్నాయి. ఏఎన్‌యుకు న్యాక్ సంస్థ నుంచి 2024లో దేశంలోనే డ్యూయల్ మోడ్ కేటగిరిలో 3.46 అవుట్‌స్టాండింగ్ స్కోర్‌తో ఏ ప్లస్ గ్రేడు పొందిన మొదటి యూనివర్సిటీగా ఏఎన్‌యు నిలిచింది. అలాగే ఫార్మశీ కళాశాల ప్రతీ ఏడాది ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులను సాధిస్తుంది. ఇక మేనేజ్‌మెంట్ కోర్సుల గురించి ప్రత్యేకంగా చెప్పక్కరలేదు. ఏఎన్‌యులో ఎంబిఏ స్పెషలైజేషన్‌తో జనరల్, హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్, హెచ్ఆర్ఎం, ఇంటర్నేషనల్ బిజినెస్ స్టడీస్, టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ వంటి కోర్సులు నడుస్తున్నాయి. వీటిల్లో కొన్ని కోర్సులకు ప్రతీఏటా నో అడ్మిషన్ బోర్డ్ ఉండటం గమనార్హం. ఈ క్రమంలో వీసి ఆచార్య గంగాధరరావు 50ఏళ్ళ గోల్డెన్‌జూబ్లీ సందర్భంగా ఏఎన్‌యుకు ప్రతిష్టాత్మక ఎన్‌బిఏ గుర్తింపు తెచ్చేందుకు అధికారులను, అధ్యాపకులను సన్నద్ధం చేస్తున్నారు.

27-7Pg5_27-7Pg5.qxd 26/Jul/26 10:50 PM Page 1





# సరికొత్త శిఖరాలకు భారత్

## విశ్వసనీయ ప్రపంచ రక్షణ భాగస్వామిగా గుర్తింపు
## స్థానిక ఉత్పత్తులు, చేనేత, ఖాదీని ప్రోత్సహించాలి
## మట్టి విగ్రహాలను పూజించి గణేష్ ఉత్సవాన్ని జరుపుకోవాలి
## 'నారీ శక్తి' దేశానికి కీర్తిని తెచ్చింది
## మన్ కీ బాత్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

### కామన్వెల్త్ గేమ్స్‌లో భారత బృందం విజయం సాధించాలని ఆకాంక్ష

**న్యూఢిల్లీ, జులై 26:** భారత్ ఒక విశ్వసనీయ ప్రపంచ రక్షణ భాగస్వామిగా ఎదుగుతోందని, తన రక్షణ సామర్థ్యాలను నిరంతరం బలోపేతం చేసుకుంటోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పునరుద్ఘాటించారు. ఆదివారం నిర్వహించిన 136వ 'మన్ కీ బాత్'లో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, కార్గిల్ యుద్ధంలో పోరాడిన భారతీయ సైనికులకు ఆయన నివాళి అర్పించారు. 1999లో పాకిస్థాన్‌తో జరిగిన సంఘర్షణ సమయంలో, కఠినమైన వాతావరణ పరిస్థితులు, శత్రువుల సవాళ్లను ఎదుర్కొని వారు అసాధారణ ధైర్యసాహసాలను ప్రదర్శించారని ఆయన గుర్తుచేశారు. "కార్గిల్ విజయ్ దివస్ మనలో గర్వభావాన్ని నింపుతుంది. మన వీర సైనికుల అసాధారణ ధైర్యసాహసాలను ఈ రోజు మనకు గురుచేస్తుంది" అని ఆయన అన్నారు. రక్షణ రంగ ఉత్పత్తి లేదా ఎగుమతులు ఏ విషయంలోనైనా భారత్ నిరంతరం కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. జులై ప్రారంభంలో తాను ఇండోనేషియాలో ఉన్నానని, అక్కడ బ్రహ్మోస్, అస్త్ర క్షి పణుల కోసం ఒక కీలక ఒప్పందం కుదిరిందని మోడీ తెలిపారు. 'పినాకా' దీర్ఘశ్రేణి గైడెడ్ రాకెట్, 'కుశ క్షి పణిని విజయ వంతంగా పరీక్షి ంచినందుకు డీఆర్‌డీఓ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లను ప్రధాని మోడీ అభినందించారు. ఈ విజయాలు భారతదేశ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో ముఖ్యమైన మైలురాళ్ళుగా ఆయన అభివర్ణించారు.

జులై 4న ప్రారంభించిన దేశవ్యాప్త 'క్యాచ్ ది రెయిన్' ప్రచారం, గ్రామీణ, పట్టణ భారతదేశం అంతటా ప్రజల ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో వర్షపు నీటి సేకరణ, భూగర్భ జలాల పునరుజ్జీవనం, సాంప్రదాయ జలాశయాల పునరుద్ధరణ, పెద్ద ఎత్తున మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తోందని ప్రధానమంత్రి అన్నారు. గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ లో భారత బృందం విజయం సాధించాలని ఆకాంక్షి స్తూ, భారత క్రీడాకారులు అద్భుతమైన ప్రదర్శనలు చేసి దేశానికి గర్వకారణంగా నిలుస్తారని ప్రధాని మోడీ విశ్వాసం వ్యక్తం చేశారు. జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టైటిల్ గెలిచిన తొలి భారతీయురాలిగా నిలిచిన పివి సింధును ప్రధానమంత్రి అభినందించారు. లండన్‌లోని లార్డ్స్ లో చారిత్రాత్మక తొలి టెస్ట్ విజయాన్ని నమోదు చేసిన భారత మహిళల క్రికెట్ జట్టును ప్రశంసించారు.

ఎర్నాకుళం జిల్లా, దక్షి ణ చిత్తూరులోని ఒక పాఠశాలలో ఉపాధ్యాయుడు అభిలాష్ ఫుట్‌బాల్ సంబంధిత పదాల ద్వారా సంస్కృతాన్ని ప్రోత్సహిస్తూ, విద్యార్థులకు భాషా అభ్యసనాన్ని ఆసక్తికరంగా మారుస్తున్న 'అక్షరకందుక' కార్యక్ర మాన్ని ప్రధాని అభినందించారు. భారత దేశపు మొట్టమొదటి ప్రైవేటుసంస్థ అభివృద్ధి చేసిన రాకెట్ అయిన విక్రమ్1 విజయవంతమైన ప్రయో గాన్ని, భారతదేశ అంతరిక్షరంగానికి ఒక మైలురా యిగా అభివర్ణిస్తూ ప్రధాని ప్రశంసించారు. అలాగే దేశంలోని యువ ఆవిష్కర్తల అంకితభావాన్ని, సాంకేతిక నైపుణ్యాన్ని కొనియాడారు.

తాను గతంలో చేసిన విజ్ఞప్తిని పునరుద్ఘాటిస్తూ, స్థానికంగా లభించే సహజ మట్టితో చేసిన విగ్రహాలను పూజించి గణేష్ ఉత్సవాన్ని జరుపుకోవాలని, తద్వారా పర్యావరణ అనుకూల పండుగను ప్రోత్సహించాలని ప్రధాని పౌరులను కోరారు. ఆగస్టు 7న దేశం జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా, ఖాదీకి దేశవ్యాప్తంగా ఆదరణ పెరుగుతూనే ఉందని, భారతదేశ నేత కార్మిక వర్గానికి మద్దతు ఇవ్వాలని ప్రధానమంత్రి పౌరులను కోరారు. భారతదేశపు గొప్ప గిరిజన సాంస్కృతిక వార సత్వాన్ని ప్రదర్శించే త్రిపురకు చెందిన సాంప్ర దాయ మూడు తీగల వెదురు వాద్యమైన 'చోంగ్‌ప్రెంగ్'ను ప్రధాని మోడీ ప్రముఖంగా ప్రస్తా వించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు, 2026 ఆగస్టు 15న ప్రతి ఇంటిలో జాతీయ జెండాను సగర్వంగా ఎగుర



# అమెరికా క్షిపణుల నిల్వలు కరిగిపోతున్నాయి

## ఆందోళనలో అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్, జులై 26 :** ఇరాన్‌పై దాడుల విషయంలో అమెరికా కొంచెం వెనక్కి తగ్గింది. తమ వద్దనున్న ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థల్లో క్షిపణుల నిల్వలు తగ్గిపోతున్నాయనే ఆందోళనల నేపథ్యంలోనే ఇరాన్‌పై సైనిక చర్యలు తీవ్రం చేసే ప్రణాళికలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలుస్తోంది. సీనియర్ సలహాదారులతో సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. అమెరికా దళాలు, స్థావరాల రక్షణ కోసం పోరాడితే నిల్వలు వేగంగా కరిగిపోవచ్చని సైనికాధికారులు హెచ్చరించిన నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వం ఆందోళన చెందుతోంది.

ప్రస్తుత యుద్ధంలో ఇరాన్ చౌకగా తయారుచేసిన డ్రోన్లను భారీ సంఖ్యలో వినియోగిస్తోంది. ఒక్కో డ్రోన్ ధర కేవలం 20వేల నుంచి 50 వేల డాలర్లలోపే. అయితే వీటిని ఎదుర్కోవడానికి అమెరికా వినియోగిస్తున్న ఒక్కో ఇంటర్‌సెప్టర్ క్షిపణి ధర మాత్రం 1.5మిలియన్ డాలర్ల పైమాటే. ఆర్థిక పరమైన ఈ అంతరం యుద్ధంలో అమెరికాపై ప్రభావం చూపనుందని నిపుణులు అంటున్నారు. అంతే కాకుండా గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులు తీవ్రం చేయడంతో అమెరికాకు చెందిన అనేక స్థావరాలు దెబ్బతిన్నాయి. వాటిని రక్షించడానికి పేట్రియాట్ ఎయిర్ డిఫెన్స్ ఇంటర్‌సెప్టర్‌లు ఇతర ఆయుధాలను పెద్ద మొత్తంలో ఉపయోగించింది. ఫలితంగా ప్రస్తుతం ఆయా ఆయుధాల కొరత ఏర్పడింది. ఈ దాడులు ఇలాగే కొనసాగితే పశ్చిమాసియా దేశాల్లో సైనిక కార్యకలాపాలను పర్యవేక్షించే యుఎస్ సెంట్రల్ కమాండ్‌కు అందుబాటులో ఉన్న ఇంటర్‌సెప్టర్ నిల్వలు గణనీయంగా తగ్గిపోతాయని జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ చైర్మన్ జనరల్ డాన్ కెయిన్ హెచ్చరించినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో వైట్‌హౌస్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవెన్ చెంగ్ మాట్లాడుతూ యుద్ధాన్ని కొనసాగించడం కంటే ట్రంప్ దౌత్య పరమైన పరిష్కారాన్నే ఇష్టపడతారని పేర్కొన్నారు. కానీ గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగిస్తే మాత్రం అమెరికా తగిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. మరోవైపు యుద్ధం విషయంలో మధ్యవర్తిత్వం వహించమని శనివారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఖతార్, పాకిస్థాన్‌లను కోరినట్లు తెలుస్తోంది.

# కొత్త విద్యామంత్రిగా ప్రహ్లాద్ జోషి బాధ్యతల స్వీకారం

## తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్న మంత్రి

**న్యూఢిల్లీ,జులై 26:** తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తానని కేంద్ర విద్యాశాఖ మంత్రిగా నియమితులైన ప్రహ్లాద్ జోషి అన్నారు. ఆయన విద్యా శాఖ మంత్రిగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఎంతో వినయంతో ఈ బాధ్యతలను స్వీకరిస్తున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన ప్రధాని నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారానికి సంబంధించిన ఆందోళనలు తీవ్రమైన నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోడీసలహా మేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రహ్లాద్ జోషికి విద్యా శాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు. కర్ణాటకకు చెందిన ప్రహ్లాద్ జోషి ధార్వాడ లోక్‌సభ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ శాఖ మంత్రిగా ఉన్న ఆయన ఇకపై విద్యాశాఖ అదనపు బాధ్యతలను కూడా నిర్వర్తించనున్నారు. నూతన మంత్రిగా ప్రహ్లాద్ జోషి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ శనివారం కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. నీట్ పేపర్ లీక్ నేపథ్యంలో 36 రోజులుగా ఢిల్లీలోని జంతర్



మంతర్ వద్ద విద్యార్థుల నిరసనలతో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ పరిస్థితుల దృష్ట్యా తాను ప్రధాని నరేంద్రమోడీకి రాజీనామా సమర్పించినట్లు ధర్మేంద్ర ప్రధాన్ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. ఆయన రాజీనామా చేసిన కాసేపట్లోనే ప్రహ్లాద్ జోషికి ఈ కీలకశాఖను అప్పగించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రహ్లాద్ జోషి సోషల్ మీడియాలో స్పందించారు. నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ప్రధాని మోడీకి కృతజ్ఞతలు. వినయంతో, కర్తవ్య నిష్టతో ఈ బాధ్యతను స్వీకరిస్తున్నానని పేర్కొన్నారు. గతంలో పార్లమెంటరీ వ్యవహారాలు, బొగ్గు, గనుల శాఖల మంత్రిగా పనిచేశారు. 2024 ఎన్నికల అనంతరం వినియోగదారుల వ్యవహారాలు, పునరుత్పాదక ఇంధన శాఖలను నిర్వహించారు.



# పిఓకె మినహా పాక్‌తో మరే ఇతర చర్చలు ఉండవు

## కార్గిల్ దివస్ సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**శ్రీనగర్,జులై 26:** పాక్ ఆక్రమిత్ కాశ్మీర్ మినహా పాకిస్థాన్‌తో భవిష్యత్తులో మరే అంశంపైన చర్చలు ఉండవని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పష్టంచేసారు. భారత్ ఇన్నోవేషన్, స్టార్టప్‌లు, స్పేస్ మిషన్ల వైపు అడుగులు వేస్తుంటే పాకిస్థాన్ మాత్రం చొరబాటు మార్గాలను వెతుక్కుంటోందని ఎద్దేవా చేశారు. మనం డేటా సెంటర్లను నిర్మిస్తుంటే వాళ్లు ఉగ్రవాద కేంద్రాలను అభివృద్ధి చేసుకుంటున్నారన్నారు. పాకిస్థాన్‌తో చర్చలంటూ జరిగితే అది పీవోకే కోసమే తప్ప మరే విషయంలోనూ జరగబోవని పేర్కొన్నారు. పీవోకేను పాక్ అక్రమంగా ఆక్రమించుకుందని మండిపడ్డారు. కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకొని యుద్ధ స్మారక చిహ్నం వద్ద మాట్లాడుతూ కేంద్రమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. 1999లో కార్గిల్ యుద్ధంలో దేశం సాధించిన విజయాన్ని భారతమాత కిరీటంలో పొదిగిన వజ్రంగా అభివర్ణించారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తమ దేశ విధానంలో ఒక భాగంగా మార్చుకుందని రాజ్‌నాథ్ సింగ్ దుయ్యబట్టారు. ఉగ్రవాదులను అడ్డు పెట్టుకొని భారత్‌ను బెదిరించడానికి ప్రయత్నిస్తే ఏమవుతుందో ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచమంతా చూసిందన్నారు. 27వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్‌తోపాటు ఆర్మీ చీఫ్ జనరల్ ధీరజ్ సేథ్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఇతర ఆర్మీ అధికారులు అమరవీరులకు నివాళులర్పించారు.

# ఇక ఏ ఎన్నికల్లోను పోటీ చేయను: సిద్దరామయ్య

**బెంగళూరు,జులై 26:**కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత సిద్ధరామయ్య సంచలన నిర్ణయం తీసుకున్నారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయట్లేదని ప్రకటించారు. ప్రస్తుత రాజకీయాల్లో నైతిక విలువలు క్షీణించాయని, అవినీతి పెరిగిపోయిందని వ్యాఖ్యానించారు. వయసు, ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా కూడా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మండ్య జిల్లా కేఆర్ పేటలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత ఎక్స్ లో ఓ సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత రాజకీయాలపై సిద్ధరామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాను ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు వరుణ నియోజకవర్గం ఓటర్లు డబ్బులు విరాళంగా ఇచ్చి తనను గెలిపించారని గుర్తు చేసుకున్నారు. నేడు పరిస్థితులు పూర్తిగా మారి



పోయాయని, నేటి తరం రాజకీయాల్లో ఓట్లు పొందడానికి అభ్యర్థులే ప్రజలకు డబ్బులు పంచాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. విలువలు లేని కలుషిత రాజకీయాల్లో నిజాయితీగా పనిచేసే వారికి గుర్తింపు దక్కట్లేదని సిద్ధరామయ్య చెప్పారు. ప్రస్తుతం సిద్ధరామయ్య వయసు ప్రస్తుతం 79 ఏళ్లు. 2028 ఎన్నికల నాటికి 82 సంవత్సరాలకు చేరుకుంటుంది. వయసు పైబడటంతో పాటు శారీరక దృఢత్వం తగ్గడం వల్ల ఒకప్పటిలా ఉత్సాహంతో ప్రజల్లోకి వెళ్లడం సాధ్యం కాదని ఆయన అభిప్రాయ పడ్డారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ చురుగ్గా సేవ చేయాలంటే శారీరక శక్తి ఎంతో అవసరమని, అందుకే ఎన్నికల బరి నుంచి తప్పుకోవడానికి ఇదే సరైన సమయంగా తాము భావించినట్లు స్పష్టం చేశారు. ఇటీవల కర్ణాటక రాజకీయాల్లో చోటు చేసుకున్న పరిణామాలు ఈ నిర్ణయానికి కారణమంటూ వస్తున్న ఊహాగా నాలకు సిద్ధరామయ్య పరోక్షంగా తెరదించారు. ఈ నిర్ణయం వ్యక్తిగత కారణాల వల్లేనని తాజాగా తేల్చి చెప్పారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎప్పుడూ కూడా సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశానని, మనస్సాక్షికి విరుద్ధంగా వ్యవహరించలేదని పేర్కొన్నారు.

# బిజెపిని కట్టడి చేసేందుకు పొత్తులకు సిద్ధమే..

## అఖిలేష్‌కు ఒవైసీ ఓపెన్ ఆఫర్

**మొరాదాబాద్,జులై 26:** దేశ రాజకీయాల్లో అత్యంత కీలకమైన ఉత్తరప్రదేశ్‌లో మరోసారి రాజకీయ సమీకరణాలు వేడెక్కుతున్నాయి. 2027లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేశ్ యాదవ్‌కు పొత్తు కోసం బహిరంగ ఆహ్వానం పంపారు. బీజేపీని మరోసారి అధికారంలోకి రాకుండా నిలువరించేందుకు కలిసి పనిచేయడానికి ఇదే సరైన సమయమని ఆయన స్పష్టం చేశారు. మొరాదాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఒవైసీ మాట్లాడుతూ "ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడాన్ని మజ్లిస్ కోరుకోవడం లేదు. అందుకే నేను చేతులు కలపడానికి, పొత్తు పెట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నాను. మాట్లాడటానికి ఇదే సరైన సమయం. ఎన్నికలు ముగిశాక తర్వాత ఏడవద్దు అంటూ అఖిలేశ్



యాదవ్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తమ పార్టీ పోటీ చేయడం వల్ల ఎస్పీకి నష్టం జరుగుతుందనే వాదనను ప్రస్తావిస్తూ, ఆ నష్టం జరగకుండా ఉండేందుకే తాను పొత్తుకు సిద్ధంగా ఉన్నానని వివరించారు. ఈ పొత్తులో తమకు సమాన గౌరవం, హక్కులు కావాలని ఒవైసీ స్పష్టమైన సంకేతాలిచ్చారు. మా పోరాటం ఏ మతానికి వ్యతిరేకం కాదు. మా గౌరవం, న్యాయం కోసమే ఈ పోరాటం. అఖిలేశ్ యాదవ్ కుర్చీలో కూర్చుంటే, నేను కూడా ఆయన ముందు సమానంగా కూర్చుని హక్కులు, న్యాయం గురించి చర్చిస్తానని ఆయన పేర్కొన్నారు. ఒవైసీ పొత్తు ప్రతిపాదనపై బీజేపీ వెంటనే స్పందించింది. ఇది బుజ్జగింపు రాజకీయాల కలయిక అని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా విమర్శించారు. అఖిలేశ్, ఒవైసీ ఇద్దరూ బుజ్జగింపు రాజకీయాల్లో ఒకరితో ఒకరు పోటీ పడతారు. ఇప్పుడు పెద్ద భాయిజాన్ ఎవరు అనే పోటీని పక్కనపెట్టి భాయిజాన్ కలయిక కోసం చూస్తున్నారు. అందుకే ఒవైసీ, అఖిలేశ్‌కు ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. యూపీలో యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి ప్రధాన ప్రతిపక్షంగా సమాజ్‌వాదీ పార్టీ ఉంది. 2027 ఎన్నికలను పార్లమెంట్ ఎన్నికలకు సెమీ ఫైనల్‌గా భావిస్తున్న తరుణంలో ఒవైసీ ప్రతిపాదన ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, ఈ ఆఫర్‌పై అఖిలేశ్ యాదవ్ నుంచి ఇంకా ఎలాంటి స్పందన రాలేదు.

# విద్యార్థులపై ప్రాణాంతక పెల్లెట్‌గన్‌లు అనుమతించింది మీరేనా?

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు రాహుల్ గాంధీ లేఖ

**న్యూఢిల్లీ,జులై 26:** దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గత వారం విద్యార్థులపై జరిగిన పోలీసు దాడి ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. విద్యార్థులపై జరిగిన ఈ "క్రూరమైన దాడి"కి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ ఆయన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ఆదివారం ఒక లేఖ రాశారు. ఈ దాడిలో ప్రాణాంతకమైన పెల్లెట్ గన్లను ప్రయోగించడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈనెల 20న జంతర్ మంతర్ వద్ద "న్యాయమైన, జవాబుదారీతనంతో కూడిన విద్యా వ్యవస్థ" కోసం విద్యార్థులు శాంతియుతంగా నిరసన చేపట్టారని రాహుల్ తన లేఖలో పేర్కొన్నారు. భద్రతా బలగాలు వారిపై విచక్షణారహితంగా బలప్రయోగం చేశాయని ఆరోపించారు. భాష్పవాయువుతో పాటు, ప్రమాదకరమైన పెల్లెట్ గన్లను కూడా వాడారని, ఈ దాడిలో వందలాది మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారని



తెలిపారు. ముఖ్యంగా, మహిళా విద్యార్థినులను లక్ష్యంగా చేసుకుని, వారి సున్నితమైన భాగాలపై దాడి చేశారని తీవ్రంగా ఆరోపించారు. ఈ ఘటనలో 19 ఏళ్ల విద్యార్థి సాహిల్ లోచాబ్ కంటికి పెల్లెట్ తగలడంతో, అతను శాశ్వతంగా కంటిచూపు కోల్పోయే ప్రమాదం ఉందని రాహుల్ తన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, కేంద్ర హోం మంత్రి అమిత్ షాను ఉద్దేశించి ఆయన రెండు సూటి ప్రశ్నలు సంధించారు విద్యార్థులపై పెల్లెట్ గన్ల వంటి ప్రాణాంతక ఆయుధాలను ప్రయోగించడానికి హోం మంత్రిగా మీరు అనుమతి ఇచ్చారా ఒకవేళ ఇవ్వకపోతే, ఆ అధికారం ఎవరిచ్చారు, సాధారణ దుస్తుల్లో వచ్చి విద్యార్థులను లాఠీలతో కొట్టిన వ్యక్తులు ఎవరు వారిని రంగంలోకి దించింది ఎవరు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రాహుల్ డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో దేశవ్యాప్తంగా విద్యార్థి ఆందోళనలు కొనసాగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. జంతర్ మంతర్ ఘటనకు అమిత్ షానే ప్రత్యక్ష బాధ్యుడని రాహుల్ గాంధీ గతంలోనే ఆరోపించారు. తాజాగా లేఖ రాయడం ద్వారా ఈ అంశంపై ఒత్తిడిని మరింత పెంచారు. రాహుల్ గాంధీ లేఖపై కేంద్ర హోం శాఖ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. శాంతిభద్రతల పరిరక్షణ కోసమే అవసరమైన చర్యలు తీసుకున్నామని ప్రభుత్వ వర్గాలు ఇదివరకే స్పష్టం చేశాయి.




# ప్రపంచ వారసత్వ ప్రాంతాల జాబితాలోకి సారనాథ్

**లక్నో,జులై 26:** బుద్ధ భగవానుడు జ్ఞానోదయం పొందిన తర్వాత తన తొలి ఉపన్యాసం ఇచ్చిన పురాతన ప్రదేశమైన ఉత్తరప్రదేశ్‌లోని ప్రాచీన బౌద్ధ క్షేత్రమైన సారనాథ్‌కు యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో అధికారికంగా స్థానం లభించింది. సారనాథ్ ఒక పవిత్ర భూమి. ఇక్కడే బుద్ధ భగవానుడు జ్ఞానోదయం పొందిన తర్వాత మానవాళికి తన మొదటి ప్రబోధాన్ని ఇచ్చి ధర్మచక్రప్రవర్తనకు నాంది పలికారు. దక్షిణ కొరియాలోని బుసాన్‌లో జరిగిన యునెస్కో ప్రపంచ వారసత్వ కమిటీ 48వ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

# గిన్నిస్ రికార్డుల్లోకి హుబ్బలి రైల్వే ప్లాట్‌ఫామ్

**హుబ్లి,జులై 26:** భారతీయ రైల్వేల అద్భుతమైన ఇంజినీరింగ్ నైపుణ్యానికి నిదర్శనంగా నిలిచిన హుబ్బలి(హుబ్లీ) రైల్వే ప్లాట్‌ఫామ్, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. కర్ణాటకలోని హుబ్బళ్లి జంక్షన్ రైల్వే స్టేషన్, ప్రపంచంలోనే అత్యంత పొడవైన రైల్వే ప్లాట్‌ఫామ్‌కు నిలయంగా మారింది. దీని పొడవు ఏకంగా 1507 మీటర్లు. 2023లో ఈ ప్లాట్‌ఫామ్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లో అధికారికంగా స్థానం సంపాదించింది. అంతకుముందు ఈ రికార్డు ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ జంక్షన్ (1,366 మీటర్లు) పేరిట ఉండేది. దానిని హుబ్బళ్లి అధిగమించింది. రైల్వే యార్డ్ ఆధునికీకరణ ప్రాజెక్టులో భాగంగా ఈ ప్లాట్‌ఫామ్‌ను నిర్మించారు. రైళ్ల రాకపోకల సామర్థ్యాన్ని పెంచడం, భద్రత, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యాలు. కర్ణాటకలోని అత్యంత రద్దీగా ఉండే రైల్వే హబ్‌లలో ఒకటైన హుబ్బళ్లిలో కార్యాచరణ అవసరాల దృష్ట్యా ఇది ఎంతో కీలకం.

# పంజాబ్‌లో ఏ పేపరూ లీక్ కాలేదు: సిఎం భగవంత్‌మాన్



**అమృత్‌సర్,జులై 26:** నీట్ పేపర్ లీక్ అంశంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆయన రాజీనామాకు కీలక పాత్ర పోషించిన సీజేపీ పార్టీ పంజాబ్ రాష్ట్రంలో జరిగిన పేపర్ లీక్ అంశంపై కూడా నిరసనలు తెలపాలని దేశవ్యాప్తంగా డిమాండ్ మొదలైంది. దీంతో అప్రమత్తం అయిన పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ మాన్ ఆదివారం మీడియా ముందు వచ్చి రాష్ట్రంలోని పేపర్ లీక్ పై కీలక ప్రకటన చేశారు. పంజాబ్‌లో తమ ఆప్ ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నరేళ్లు పూర్తవుతోందని, ఈ కాలంలో ఒక్కటి కూడా క్వశ్చన్ పేపర్ లీక్ కాలేదని ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్ స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో, ఉద్యోగ నియామకాల్లో పారదర్శకతకు తాము ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అయితే ఇటీవల రెండు ప్రాంతాల నుంచి కాపీయింగ్ (మాస్ కాపీయింగ్) రాయడానికి ప్రయత్నించినట్లు సమాచారం అందిందని, వెంటనే అధికారులు రంగంలోకి దిగి ఆ కుట్రను ఛేదించారని సీఎం వెల్లడించారు. బ్లూటూత్ పెన్నుల ద్వారా ప్రశ్నాపత్రాలను డిజిటల్‌గా స్కాన్ చేసి బయటకు పంపి, ఆపై బయటి నుంచి సమాధానాలు పొందేందుకు ప్రయత్నించిన ముఠాను పోలీసులు పట్టుకున్నారని భగవంత్ మాన్ వివరించారు. పరీక్ష ప్రారంభమైన కేవలం 10 నిమిషాల్లోనే లోపల కాపీయింగ్ చేస్తున్న విద్యార్థులతో పాటు, ఒక్కో పేపర్‌కు రూ.3 నుంచి 5 లక్షలు వసూలు చేస్తూ బయట నుంచి ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్న సూత్రధారులను కూడా అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో మొత్తం 21 మందిని అరెస్టు చేసి జైలుకు పంపినట్లు సీఎం వెల్లడించారు.



# నల్లసముద్రంలో నౌకల రవాణాపై విదేశాంగశాఖ అలర్ట్

**న్యూఢిల్లీ,జులై 26:** భారత పౌరులకు తాజాగా విదేశాంగశాఖ కీలక ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. నల్లసముద్రంతో పాటు దాని పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న యుద్ధం, ఘర్షణల నేపథ్యంలో అక్కడ ప్రయాణించే పౌరులు, పని చేసే వ్యాపార నౌకలు అప్రమత్తంగా ఉండాలని స్పష్టంచేసింది. తాజాగా నల్లసముద్రంలో ప్రయాణించే సరుకు రవాణా నౌకలపై క్షిపణులు, డ్రోన్ల దాడులు పెరిగాయి. ముఖ్యంగా ఏప్రిల్ నెల నుంచి ఈ తరహా దాడుల తీవ్రత మరింత ఎక్కువైంది. ఇప్పటి వరకు ఐదుగురు భారతీయ పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లుగా తెలిపింది.

# సంక్షిప్త వార్తలు

## అమెరికాను భయపెడుతున్న ఖైబర్ షెకాన్!




**వాషింగ్టన్, జులై 26:** అమెరికాను ఇన్నాళ్లు షాహెద్ డ్రోన్లు గుక్క తిప్పుకోనీయకుండా చేస్తే ఇప్పుడు దానికి తోడుగా ఓ చౌకబారు క్షిపణి వచ్చి చేరింది. దాని ఖైబర్ షెకాన్. దీని రేంజి 1,400కిలోమీటర్లు. పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలపై జరిగిన భీకర దాడుల్లో ఈ క్షిపణిదే కీలక పాత్ర. పాత ఇరాన్ క్షిపణులతో పోలిస్తే ఇది విభిన్నమైనది. ఘన ఇంధనంతో పనిచేస్తుంది. శత్రువుపై వినియోగించే ముందు దీనిలో ఇంధనం నింపాల్సిన అవసరంలేదు. ఫలితంగా వీటిని ట్రక్కులపై లోడ్‌చేసి వేగంగా తరలించి శత్రువుపై దాడిచేయవచ్చు. దీంతో ఇరాన్ క్షిపణి లాంఛర్లకోసం యుద్ధ విమానాలు వెతికే వేళ త్వరగా తప్పించుకొనే అవకాశం ఉంది.

## వచ్చేవారమే కర్ణాటక కేబినెట్ విస్తరణ



**బెంగళూరు,జులై 26:** కర్ణాటక మంత్రివర్గాన్ని వచ్చే వారం విస్తరించే అవకాశం ఉందని ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలిపారు. మంత్రులంతా ఐక్యంగా పనిచేస్తూ రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న తీవ్ర కరువు పరిస్థితులను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. శనివారం చిత్రదుర్గలో జరిగిన బెంగళూరు రీజనల్ డివిజన్ అభివృద్ధి ప్రగతి సమీక్ష సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కేబినెట్‌ను వచ్చే వారం విస్తరించవచ్చు. అది జరిగిన వెంటనే మంత్రులంతా చేతులు కలిపి పనిచేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా కరువు పరిస్థితిని సమష్టిగా అంచనా వేసి, గ్రామాల్లో రైతులు ఇబ్బంది పడకుండా చూడటం మనందరి బాధ్యతని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## ఇమ్రాన్ సోదరి వ్యాఖ్యలపై షరీఫ్ సర్కార్‌లో కలకలం



**కరాచి,జులై 26:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ సోదరి నోరీన్ నియాజీ ఒక ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఆ దేశంలో తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలు దేశ ప్రయోజనాలకు, అంతర్జాతీయ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయని పాకిస్థాన్ ప్రభుత్వం తీవ్రంగా ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో ఆమెకు నేషనల్ సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ జులై 18న విచారణకు హాజరు కావాలని సమన్లు జారీ చేసింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన తన ఇంటర్వ్యూలో నోరీన్ నియాజీ అమెరికా, భారత్, ఇరాన్‌తో పాకిస్థాన్ సంబంధాలు, అబ్రహం ఒప్పందాల విస్తరణ వంటి అంశాలపై మాట్లాడారు. అయితే ఆమె వ్యాఖ్యలు తప్పుడు, రెచ్చగొట్టే సమాచారాన్ని వ్యాప్తి చేసేలా ఉన్నాయని ప్రభుత్వం ఆరోపిస్తోంది.

## హైడ్రోజెన్ రైల్ ట్రయల్ రన్ విజయవంతం



**చండీగఢ్,జులై 26:** భారత రైల్వే చరిత్రలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. దేశీయంగా అభివృద్ధి చేసిన తొలి హైడ్రోజన్ రైలు తన ప్రయోగాత్మక పరుగును విజయవంతంగా పూర్తి చేసింది. 10 కోచ్‌ల ఈ రైలు 1,200 కిలోమీటర్లకు పైగా ప్రయాణించి, ఏకంగా 3,200 లీటర్ల డీజిల్ వినియోగాన్ని ఆదా చేసినట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ రైలు ప్రయాణ సమయంలో కర్బన ఉద్గారాలకు బదులుగా కేవలం నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేయడం దీని ప్రత్యేకత. హైడ్రోజన్, ఆక్సిజన్ మధ్య రసాయన చర్య ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుంటూ ఈ రైలు నడుస్తుంది.

## ఐదుగురు పోలీస్ అధికారులపై సువేందు సర్కార్ వేటు



**కోల్‌కతా,జులై 26:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి నేతృత్వం లోని ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో మమతా బెనర్జీ నాయకత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ పాలనలో వివాదా స్పదంగా, పక్షపాత వైఖరితో వ్యవహరించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐదుగురు పోలీసు అధికారులను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ముగింపు రోజున ముఖ్యమంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు.

27-7Pg6exHMNWJQE_27-7Pg6exHMNWJQE.qxd 26/Jul/26 10:49 PM Page 1



# బాలకృష్ణను పరామర్శించిన సిఎం చంద్రబాబు



హైదరాబాద్ (గచ్చిబౌలి), జులై 26, ప్రభాతవార్త: సినిమా షూటింగ్‌లో గాయపడి, మోకాలి శస్త్రచికిత్స చేయించుకొని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టాలీవుడ్ అగ్రనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను ఆదివారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరామర్శించారు. తన బావమరిది బాలకృష్ణకు శ స్త్రచికిత్స జరిగిన విషయం తెలుసుకున్న చంద్రబాబునాయుడు ఆది వారం గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రికి వచ్చారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతోపాటు బాలకృష్ణకు నిర్వహించిన శస్త్రచికిత్సపై డాక్టర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. టాలీవుడ్ అగ్రహీరో నందమూరి బాలకృష్ణ హీరోగా గోపిచంద్ మలినేని దర్శ కత్వంలో తెరకెక్కుతున్న సినిమా షూటింగ్ కొన్నిరోజుల క్రితం రాజమండ్రిలో నిర్వహించారు. ఈ సినిమా షూటింగ్ సందర్భంగా ఈ నెల 21న చోటుచేసుకున్న స్వల్పప్రమాదంలో హీరో బాలకృష్ణ గాయపడ్డారు. దీంతో రాజమండ్రిలో ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం ఎయిర్ అంబులెన్స్ ద్వారా ఆయనను నగరంలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. ఏఐజీ ఆసుపత్రి వైద్యులు మొదట చిన్న గాయంగా భావించినా, బాలకృష్ణ ఎడమ మోకాలు వాపురావడం, పరీక్షల్లో కాలి క్వాడ్రిసెప్స్ టెండన్ చిరిగిందని, కణజాలాలు సైతం దెబ్బతిని రక్తం గడ్డకట్టిందని గుర్తించారు. దీంతో బాలకృష్ణ కాలికి శస్త్రచికిత్స అనివార్యమైంది. ఈ మేరకు ఈనెల 23న ఏఐజీ ఆసుపత్రి వైద్యుల బ ృందం బాలకృష్ణ కాలికి విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వ హించారు. అప్పటి నుంచి బాలకృష్ణ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ

# వైఎస్ షర్మిలకు శస్త్రచికిత్స



ఆస్పత్రిలో వైఎస్ షర్మిల

- పొత్తికడుపుకు ఆపరేషన్ జరిగిందని స్వయంగా వెల్లడి
- ప్రస్తుతం వేగంగా కోలుకుంటున్నానని ఎక్స్ వేదికగా పోస్ట్
- ఆందోళన చెందవద్దని పార్టీ కార్యకర్తలు, అభిమానులకు సూచన
- ఆమె త్వరగా కోలుకోవాలని సిఎం చంద్రబాబు ఆకాంక్ష

విజయవాడ, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆసుపత్రి బెడ్‌పై చికిత్స పొందుతున్న ఆమె ఫొటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆమె ఆరోగ్య పరిస్థితిపై పార్టీ శ్రేణుల్లో, ప్రజల్లో ఆందో ళన వ్యక్తమైంది. ఈ ఊహాగానాలకు తెరదించు తూ, తన ఆరోగ్య పరిస్థితిపై షర్మిల స్వయంగా 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పష్టత ఇచ్చారు. తనకు పొత్తికడుపుకు సంబంధించిన ఒక సాధారణ ఆపరేషన్ జరిగిందని, ప్రస్తుతం వేగంగా కోలు కుంటున్నానని తెలిపారు. ఈ మేరకు ఆమె ఒక పోస్ట్ చేస్తూ.. "ఇటీవల నాకు పొత్తికడుపు ఆప రేషన్ జరిగింది. ప్రస్తుతం నేను బాగున్నాను, చాలా వేగంగా కోలుకుంటున్నాను. ఈ విష యాన్ని మీ అందరితో పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ సమయంలో నా కోసం ప్రార్థనలు చేసిన వారికి, ధైర్యం చెప్పిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. మీ ప్రేమ, ఆదరణ, ఆశీస్సులు నాకు ఎంతో బలా న్నిచ్చాయి" అని పేర్కొన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

**షర్మిల త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా:**

**సిఎం చంద్రబాబు**

వైఎస్ షర్మిల త్వరగా, సంపూర్ణంగా కోలుకోవాలని సిఎం చంద్రబాబు ఆకాంక్షించారు. వైఎస్ షర్మిలకు మంచి ఆరోగ్యం చేకూరాలని కోరుకుంటున్నానని ముఖ్యమంత్రి తెలిపారు. మనోధైర్యంతో త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలోకి రావాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.

**సంపూర్ణ ఆరోగ్యంతో రావాలని కోరుకుంటున్నా:**

**డి.సిఎం పవన్‌కల్యాణ్**

వైఎస్ షర్మిలకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరాలని ఆకాంక్షి స్తున్నానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా ప్రజాజీవితంలోకి రావాలని కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. 'ఎక్స్' వేదికగా షర్మిల ఆరోగ్యం పట్ల పవన్ వ్యాఖ్యానించారు.

**షర్మిల ఆరోగ్య పరిస్థితిపై స్పందించిన మంత్రి లోకేష్**

పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల త్వరగా కోలుకోవాలని రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆకాంక్షించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై లోకేశ్ స్పందిస్తూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు. షర్మిల వేగంగా కోలుకుంటున్నారని తెలిసి సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. "షర్మిల, మీరు త్వరగా కోలుకుంటున్నారని తెలిసి సంతోషంగా ఉంది. మీరు సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని కోరుకుంటున్నాను. జాగ్రత్తలు తీసుకోండి" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ మేరకు షర్మిల చేసిన ట్వీట్‌ను ఆయన రీపోస్ట్ చేశారు.

# 'కల్తీనెయ్యి' కేసులో తదుపరి చర్యలేంటో?

## ఇడి సోదాలనంతరం అంతా స్తబ్దత



తిరుమల, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి: కొండను తవ్వి ఎలుకను పడుతారా అనే చందంగా తిరుమల లడ్డూప్రసాదం తయారీకి కల్తీనెయ్యి సరఫరా చేసిన ఉదంతంలో సిబిఐ సిట్, ఏకసభ్యకమిటీ దర్యాప్తు నివేదికలపై చర్యలు స్తబ్ధుగా ఉండటం అటు శ్రీవారి భక్తులను ఇటు టిటిడి ఉద్యోగులను విస్మయ పరుస్తోంది. ఈ వ్యవహారంలో 2019నుండి 2024 ఏప్రిల్ వరకు జరిగిన అవినీతి అక్రమాలపై అసలు దోషులెవరనేది తేల్చాలనేది ప్రభుత్వం కృతనిశ్చయంతో తీసుకున్న నిర్ణయం. అయితే ఆ దిశగా ఇప్పటికీ తీసుకున్న చర్యలు మాత్రం అంతంత మాత్రమేననేది చర్చసాగింది. కల్తీనెయ్యి సరఫరా, లడ్డూల తయారీ వ్యవహారంలో అప్పట్లో కీలకంగా వ్యవహరించిన కొందరు టిటిడి ఉన్నతాధికారులు, మార్కెటింగ్, కొనుగోళ్ళ కమిటీ ఉద్యోగులపై కేసులు నమోదు చేసి వారిలో కొందరిని సిబిఐ సిట్ అరెస్ట్ చేసింది. ఇంకా అసలు సూత్రధారులను తేల్చలేక వారెవరనేది వెల్లడించలేని స్థితిలో ప్రభుత్వం సాహసం చేయలేకపోతోందనేది ఉద్యోగవర్గాల్లో వీడని సందిగ్ధత. 2019-24 మధ్యకాలంలో టిటిడికి అవసరమైన స్వచ్ఛమైన ఆవునెయ్యి సరఫరా చేయడానికి టెండర్లు దాఖలు చేయడం, ఒప్పందం కుదుర్చుకున్న డెయిరీలకంటే ఇతర డెయిరీలనుండి నెయ్యి సరఫరా జరిగిందనేది సిట్ అధికారుల నివేదికలు కీలకంగా మారింది. ఈ కేసులో బోలేబాబా డెయిరీ, ఏవన్ డెయిరీ, ప్రీమియర్ డెయిరీ,వైష్ణవీడెయిరీలకు సంబంధించిన కీలక వ్యక్తులు పోమిల్ జైన్, విపిన్ జైన్, రాజు రాజశేఖరన్, రాజేష్ చావ్డా, అపూర్వ చావ్డా, సుచీంద్ర శాంతారామ్ లాంకే, అజయ్ కుమార్ సుగంధ్, మహేష్‌కుమార్ రోహిరా, ఆశిష్ అగర్వాల్ తదితరులను సిబిఐ అరెస్ట్ చేసి రిమాండ్ రిపోర్టుల్లో సంచలన విషయాలు వెలుగులోకి తెచ్చింది. ఆ తరువాత తెరవెనుక సూత్రదారులను మాత్రం వెల్లడించలేక పోయింది. ఈ విషయంగా మరింత లోతుగా దర్యాప్తు చేపట్టేందుకు విశ్రాంత సిఎస్, సీనియర్ ఐఎఎస్ అధికారి దినేశ్ కుమార్‌ను ఏకసభ్య కమిటీగా నియమించింది. ఆయన దాదాపు 80రోజుల వరకు దర్యాప్తును చేపట్టి కీలక లోపాలు, టిటిడిలో అధికారులు చేసిన తప్పిదాలను తేల్చారు. ఆదిశగా అందించిన నివేదికలతో గతంలోనే టిటిడి మార్కెటింగ్ విభాగం జిఎంలను, డెయిరీ నిపుణులను దోషులుగా తేల్చింది. కీలకంగా కల్తీనెయ్యి వ్యవహారంలో గత వైసిపి బోర్డులో పనిచేసిన కీలక అధికారులు దోషులేననేది తేల్చారు. టిటిడి కొనుగోలు విభాగం, మార్కెటింగ్ విభాగాలను ప్రక్షాళన చేయాలని, అనుబంధంగా ఉన్న పోటులో కూడా భారీగా సంస్కరణలు అమలు చేయాలని దినేశ్ కుమార్ నివేదికలో పేర్కొన్నారు. టిటిడి మార్కెటింగ్ కొనుగోలు విధానం అనుసరిస్తున్న పద్ధతులు బాగాలేదని, మొత్తంగానే ఆ వ్యవస్థను ప్రక్షాళన చేయాలని కమిటీ 54పేజీల నివేదికలో సూచించడం జరిగింది. నెయ్యి సరఫరా నిబంధనలను సడలించడం ద్వారా కల్తీకి టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లకు భారీగా సహకరించారనేది సమాచారం. నెయ్యి కొనుగోలు ప్రక్రియలో తలెత్తిన వ్యవస్థాగత వైఫల్యాలే లడ్డూ ప్రసాద పవిత్రతను దెబ్బతీశాయనేది కమిటీ నివేదికలో పేర్కొన్న విషయంగా వెల్లడైంది. ఈ వివాదంలో గతనెలలో ఇడి అధికారులు కీలక వ్యక్తులపై దాడులు కూడా చేయడం సంచలనం కలిగించింది. సుమారు 70లక్షల కిలోల నెయ్యి కల్తీ టిటిడికి తిరుమలకు చేరిందని, దాదాపు రూ.300 కోట్ల పైమాటే ఆర్థిక లావాదేవీలు జరిగాయనేది సిబిఐ సిట్, ఏకసభ్య కమిటీలు నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి అందించాయి. మరీ ఈ వ్యవహారంలో అప్పటి టిటిడి ఇఒ అనిల్ కుమార్ సింఘాల్‌ను కూడా తప్పించింది. ఇదే కేసులో ఎఫ్ఎసిఎఒ బాలాజీ విధులకు దూరంగా ఉంటున్నారు. అప్పటి గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డి, మార్కెటింగ్ విభాగం, కొనుగోళ్ల కమిటీ, పోటు విభాగంకు చెందిన పాత్రధారులను 36మందిని గుర్తించిన సిట్ 11మంది టిటిడి అధికారులే ఉన్నారనేది తేల్చింది. ఇక అసలైన సూత్రధారులను మాత్రం వెల్లడించడంలో సస్పెన్షన్ కొనసాగుతోందనేది టిటిడిలో హాట్‌టాఫిక్. ఈ కేసులో తాజాగా ప్రభుత్వం అక్రమార్కులపై దర్యాప్తుకు ఫ్యాక్టరీస్, బాయిలర్స్ విభాగం అధికారులపై విచారణకు ఆదేశించడంతో రానున్న రోజుల్లో ఏం జరగనుందనేది మాత్రం ఉత్కంఠతగా మారింది.

## పెద్దాపురం ఆర్డీఒ నివాసంలో చోరీ

ఉమ్మడి. తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, జులై 26 ప్రభాతవార్త: కాకినాడ జిల్లాలో దొంగలు బరితెగించారు. పెద్దాపురం ఆర్డీవో కృష్ణమూర్తి ఇంటినే టార్గెట్ చేశారు. రాత్రి కుటుంబ సభ్యులంతా ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో దుండగులు గుట్టుచప్పుడు కాకుండా లోపలికి ప్రవేశించారు. ఇంటి సభ్యులు గాఢ నిద్రలో ఉన్న సమయం చూసి అత్యంత చాకచక్యంగా చోరీకి పాల్పడ్డారు. బీరువాలో ఉన్న 15 తులాల బంగారంతో పాటు, రూ.70 వేల నగదును అపహరించారు. ఉదయం నిద్రలేచిన కుటుంబ సభ్యులు ఇంట్లో వస్తువులు చిందరవందరగా పడి ఉండటాన్ని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. దొంగలు ఇంట్లోకి ఎక్కడి నుంచి ప్రవేశించారు? అన్న కోణంలో ఆధారాలు అన్వేషిస్తూ బీరువా తలుపులు, కిటికీల వద్ద వేలిముద్రలను సేకరించారు. ఇంటి పరిసర ప్రాంతాలతో పాటు, కాలనీకి వెళ్లే మార్గాల్లో ఉన్న సీసీటీవీ ఫుటేజీలను జల్లెడ పడుతున్నారు. నిందితులను వీలైనంత త్వరగా పట్టుకునేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.

## 29న తిరుమలలో పౌర్ణమి గరుడసేవ

తిరుమల, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి: పౌర్ణమి ఘడియలు సందర్భంగా బుధవారం 29వ తేదీ రాత్రి పున్నమి గరుడసేవ జరగనుంది. తిరుమలలో ప్రతినెలా పౌర్ణమిన మలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమివ్వడం పరిపాటి. ఆలయ అర్చకులు మలయప్పను విశేష అలంకార భూషితుడ్ని చేసి కొలువుదీర్చి వేదమంత్రాల నడుమ గరుడవాహనంపై అధిరోహింపజేస్తారు. తరువాత ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు.

## విద్యుత్ సమస్యలుంటే చెప్పండి

### నేడు డయల్ యువర్ ఎస్పిడిసిఎల్ సిఎండి



తిరుపతి, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేడు (సోమవారం) ఉదయం 10 గంటల నుండి నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు "డయల్ యువర్ సిఎండి" కార్యక్రమాన్ని ఎస్పిడిసిఎల్ నిర్వహించనుంది. ప్రతి సోమవారం నిర్వహించే 'డయల్ యువర్ సిఎండి' కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు 89777 16661 నంబర్‌కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. కాగా సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8:30 గంటల నుండి నుంచి 9:30 గంటల వరకు "డయల్ యువర్ ఎస్ఇ" కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను ఎస్ఇల దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు తిరుపతి: 87126 52679, చిత్తూరు: 79931 47979, నెల్లూరు: 08612 320427, అన్నమయ్య: 94408 17449, కడప: 08562242457, కర్నూలు: 73826 14308, నంద్యాల: 73826 18976, అనంతపురం: 91547 90350, శ్రీసత్యసాయి: 99637 07847 నంబర్లకు ఫోన్‌చేసి తెలియజేయాలి.

# తిరుమల సమాచారం



## జ్యేష్టాభిషేకంలో కవచ సమర్పణ

తిరుమల, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించిన జ్యేష్ఠాభిషేక మహోత్సవాలు ఆదివారం ఉత్సవమూర్తులకు దివ్య కవచ సమర్పణతో శాస్త్రోక్తంగా ముగిశాయి. ఉదయం సుప్రభాత సేవ అనంతరం స్వామివారిని మేల్కొలిపి భక్తులకు దర్శనం కల్పించారు. ఆ తరువాత స్వామివారి కవచాలను ఆలయ ప్రాంగణంలో మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఈ సందర్భంగా శతకలశ స్నపనం, మహా శాంతి హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులను కల్యాణ మండపానికి వేంచేపు చేసి స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం కవచ ప్రతిష్ఠ, అక్షతారోహణం నిర్వహించి బ్రహ్మఘోషల మధ్య ఆస్థానం జరిపారు. చివరగా స్వామివారు, అమ్మవార్లకు పవిత్ర కవచాలను సమర్పించి జ్యేష్ఠా భిషేక మహోత్సవాలను వైభవంగా ముగించారు. సాయంత్రం ఉభయ నాంచారులతో కలిసి గోవిందరాజస్వామి ఆలయ ప్రధాన వీధుల్లో విహరిస్తూ భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఎఇఒ నారాయణ చౌదరి, ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనంజయులు, ఆలయ అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## నారాయణగిరి శ్రీవారి పాదాలకు ఛత్రస్థాపనోత్సవం



తిరుమల, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలలో నారాయణగిరి శ్రీవారి పాదాల చెంత ఆదివారం ఛత్రస్థాపనోత్సవం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీవారి పాదాల వద్ద టిటిడి అర్చక బృందం ప్రత్యేకంగా అలంకరించిన గొడుగును ప్రతిష్టించారు. ముందుగా శ్రీవారి ఆలయంలో రెండో గంట తర్వాత పూజ సామగ్రి, పుష్పాలు, నైవేద్యం, గొడుగుతో మంగళవాయిద్యాల నడుమ ఆలయ మాడ వీధుల గుండా మేదరమిట్టకు చేరుకున్నారు. అక్కడి నుండి నారాయణగిరికి విచ్చేశారు. ముందుగా శ్రీవారి పాదాలకు తిరుమంజనం చేపట్టారు. అలంకారం, పూజ చేసి నైవేద్యం సమర్పించారు. వేదపారాయణదారులు ప్రబంధ శాత్తుమొర నిర్వహించారు. ఆ తరువాత భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. తిరుమల ఏడుకొండల్లో అత్యంత ఎత్తయిన నారాయణగిరి శిఖరంపై కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామివారు మొదటగా కాలు మోపినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ద్వాదశి నాడు ఛత్రస్థాపనోత్సవం నిర్వహించారు. సాధారణంగా ఈ కాలంలో గాలులు ఎక్కువగా వీస్తాయి. నారాయణగిరి శిఖరం ఎక్కువ ఎత్తులో ఉండడంతో మరింత ఎక్కువగా గాలులు వీస్తాయి. ఈ గాలుల నుంచి ఉపశమనం కల్పించాలని వాయుదేవుని ప్రార్థిస్తూ ఇక్కడ గొడుగును ప్రతిష్టిస్తారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# వైదిక మంత్రోచ్చారణల నడుమ కపిలేశ్వరస్వామి పవిత్రోత్సవాలకు శ్రీకారం



తిరుమల, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలో శైవాలయం కపిలేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న వార్షిక పవిత్రోత్సవాలు ఆదివారం వైదిక మంత్రోచ్చారణలు, శైవాగమ సంప్రదాయాల నడుమ భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయం అంతా వేదఘోషలు, మంగళ వాయిద్యాలు, శివనామస్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఉత్సవాల్లో భాగంగా ఉదయం పంచమూర్తులైన కపిలేశ్వరస్వామి, కామాక్షి అమ్మ, విఘ్నేశ్వరస్వామి, సుబ్రహ్మణ్య స్వామి, చండికేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, పసుపు, గంధం, సుగంధ ద్రవ్యాలతో శాస్త్రోక్తంగా విశేష స్నపన తిరుమంజనం నిర్వహించారు. వేదఘోష, మంగళవాయిద్యాల నడుమ జరిగిన ఈ దివ్యాభిషేకాన్ని తిలకించిన భక్తులు పరమశివుని కృపాకటాక్షాలను పొందుతూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.

**కలశపూజ, హోమం, పవిత్ర ప్రతిష్ఠ:** సాయంత్రం కలశపూజ, హోమం, పవిత్ర ప్రతిష్ఠ కార్యక్రమాలను శైవాగమ శాస్త్రోక్త విధానాల ప్రకారం ఘనంగా నిర్వహించనున్నారు. పవిత్రోత్సవాల్లో భాగంగా నేడు గ్రంథి పవిత్ర సమర్పణ, రేపు మహాపూర్ణాహుతి నిర్వహించి శాస్త్రోక్తంగా ఉత్సవాలను ముగించనున్నారు. ఆలయంలో ఏడాది పొడవునా నిర్వహించే నిత్యార్చనలు, ఉత్సవాలు, ప్రత్యేక కైంకర్యాల్లో తెలిసీ తెలియక సంభవించిన దోషాలకు ప్రాయశ్చిత్తంగా, ఆలయ పవిత్రత, ఆధ్యాత్మిక వైభవం మరింత వృద్ధి చెందాలని, లోకక్షేమం, భక్తుల సర్వమంగళాలు సిద్ధించాలని సంకల్పిస్తూ శైవాగమ శాస్త్రోక్త విధానాల ప్రకారం పవిత్రోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, ఆలయ

# ఆగస్టు 1నుండి పుష్కరిణి శుద్ధి పనులు

- స్నానాలకు తిరుమల శ్రీవారి భక్తులకు అనుమతి నో



తిరుమల, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలలో శ్రీవారి ఆలయానికి ఉత్తరం వైపు ఉన్న పవిత్ర పుష్కరిణి మరమ్మతులు, శుద్ధి పనులు చేపట్టేందుకు నెలరోజులపాటు పుష్కరిణిని తిరుమల తిరుపతి దేవస్థానం మూసివేయనుంది. సాధారణం గా ప్రతి ఏడాది ఏడుకొండల స్వామి బ్రహ్మోత్సవాలకు ముందు నెలరోజులు పాటు పుష్కరిణి మూసివేసి నీటిని పూర్తిగా తొలగిస్తారు. పుష్కరిణిలోపల ఉన్న పైపులైన్ల మరమ్మతులు, పుష్కరిణి సివిల్ పనులు చేపడతారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో 15వ తేదీ నుండి వెంకన్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు, అక్టోబర్‌లో 11నుండి నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. దీనికంటే ముందే పుష్కరిణి మరమ్మతులు, శుద్ధి చేసే పనులు చేపట్టేలా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఇంజనీరింగ్, వాటర్‌వర్క్స్ విభాగం అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ కారణంగా ఆగస్టు 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు నెలరోజుల పాటు పూర్తిగా స్వామివారి పుష్కరిణి మూసివేస్తారు. భక్తులను కూడా అనుమతించరు. భక్తులకు స్నానాల కోసం వరాహస్వామి ఆలయం సమీపంలోనే స్నానఘట్టాలు, నీటికొళాయిలు ఏర్పాటు జరుగుతుంది.

అలాగే భారీ వర్షాలు, తుఫాన్లు, ఇతర పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ముందుస్తు జాగ్రత్తలో భాగంగా సెప్టెంబర్ 1వ తేదీ నుండి 10వ తేది వరకు పుష్కరిణి మూసివేయబడుతుంది. ఈ 40 రోజుల పాటు పుష్కరిణి హారతి ఉండదు. కొన్నివేల పుణ్య తీర్థాలు కలిసే గోవిందుని పుష్కరిణిలో సాదారణంగా నీరు నిల్వవుండే అవకాశం లేదు. పుష్కరిణిలో నీటిని ప్రతిరోజూ నిరంతరాయంగా శుద్ధిచేసి తిరిగి వినియోగించేందుకు అత్యుత్తమ రీసైక్లింగ్ వ్యవస్థ అందుబాటులో ఉంది. నిరంత రాయంగా కొంత శాతం నీటిని శుద్ధిచేసి తిరిగి విని యోగిస్తారు. నెలరోజులు పుష్కరిణిలో నీటిని తొలగించి చిన్నచిన్న మరమ్మతులను పూర్తిచేస్తారు. పుష్కరిణి మరమ్మతుల్లో భాగంగా మొదటి పదిరోజులు నీటిని తొలగిస్తారు. ఆ తరువాత పది రోజులు మరమ్మతులు ఏవైనా ఉంటే చేపడతారు. చివరి పదిరోజులు పుష్కరిణిలో నీటిని నింపిపూర్తిగా సిద్ధం చేస్తారు. పుష్కరిణిలో నీటి పిహెచ్ విలువ 7 ఉండేలా చూస్తారు. అదేవిధంగా భక్తులను పుష్కరిణి లోకి అనుమతించరు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సహకరించాల్సిందిగా భక్తులకు టిటిడి విజ్ఞప్తి చేసింది.

# వారాంతం భక్తులతో కొండ కిటకిట

- వెంకన్న సర్వదర్శనానికి 24గంటలు



తిరుమల, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమంది భక్తులు తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిట లాడుతోంది. వారాంతం శని, ఆదివారాలు కలసి రావడంతో ఆదివారం ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1, 2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపలకు శిలాతోరణం వరకు చేరాయి.

ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 24గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో ఎనిమిది గంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు.

టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు.

వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, టీ, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం వరకు 41వేల మంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

# శివనామస్మరణతో మారుమోగిన శ్రీకాళహస్తి



శ్రీకాళహస్తి, జులై 26 ప్రభాతవార్త: దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం మూడు రోజుల నుంచి భక్తులతో కిటకిట లాడుతుంది. ఆదివారం ఉదయం నుంచి భక్తుల తాకిడితో ఆలయంలో శివనామస్మరణతో పునీతమైంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీని ముందుగానే గుర్తించిన చైర్మన్ కొట్టె సాయిప్రసాద్, ఆలయ ఇఒ బికె వెంకటేశులు ఇటు అటు తిరుగుతూ భక్తులను సత్వరంగా దర్శనాలకు పంపారు. క్యూలైన్లలోకి వచ్చిన వారు నిరాశపడకుండా పసిబిడ్డలకు పాలు, వృద్ధులు, మధ్యవయస్కులకు మజ్జిగ అందించారు. అంతేకాక వృద్ధులు, గర్భిణీ మహిళలకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేసి ఆ క్యూలైన్ నుంచి అనుమతించారు. శీఘ్రదర్శనం జరిపించి ప్రశంస లందుకున్నారు. అలాగే ఆలయ సిబ్బంది సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు వెంకటస్వామి, హరియాదవ్, ఎస్‌పిఎస్ సిబ్బంది, సెక్యూరిటి సిబ్బంది సహకరించారు.

**ద్రౌపదమ్మ పుర ఉత్సవం:** శ్రీకాళహస్తిలో జరుగుతున్న ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఆదివారం ఉదయం ఆలయ ఆవరణలో దుర్యోధన, దుశ్శాసన వధ తరువాత ద్రౌపదీ అమ్మవారి సిగ ముడి వేసిన తరువాత పట్టణంలో భీమసమేత ద్రౌపదమ్మ పట్టణంలో కన్నుల పండువగా ఊరేగించారు. పోతు రాజు ముందువెళుతుండగా గ్రామోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఊరేగింపుతో పాటు ఉభయ దారులు పి.సుధీర్‌బాబు తరఫున బంధువులు హాజర య్యారు. ఉత్సవాల ఇన్‌చార్జి సుబ్రమణ్యం, దుర్గాప్రసాద్, దఫేదార్ సిబ్బంది తదితరులు పాతవందయ్యపాళెం రోడ్డు, జయరామారావు వీధి, జబారువీధి, తేరువీధి, నెహ్రూవీధి, నగరి వీధుల మీదుగా ఉత్సవం సాగింది. పట్టణ వాసులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఉత్సవాల్లో భక్తులు పసుపు పచ్చ పంచెలు, టవల్స్ ధరించి కనబడ్డారు.



భీమునితో ద్రౌపదమ్మ ఊరేగింపు దృశ్యం

**ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధమైన ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్యోధన, దుశ్శాసన వధ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భారత పఠనంలో చివరి ఘట్టాలు దుర్యోధన దుశ్శాసన వధ వచ్చింది. ఈ కార్యక్రమాల్ని తిలకించుటకు వేలాది మంది భక్తులు కడలి తరంగాల్లా కదలి వచ్చారు. దాంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిట లాడింది. ఆలయ ఆవరణలోని ఓ మూల దుర్యోధనుడు, దుశ్శాసనుని మట్టివిగ్రహాల్ని ఏర్పాటు చేశారు. నాడు భారత యుద్ధంలో దుర్యోధనుడు నీటి మడుగులో దాక్కోటం, ఆతన్ని బయటకు రప్పించుటకు భీముడు ప్రయత్నించటం గదా యుద్ధంలో శ్రీకృష్ణుడు గడ్డిపరకను చీల్చి అటుఇటు వేయటం లాంటి సన్నివేశాల్ని ఎంతో చక్కగా ప్రదర్శించి భక్తుల మన్ననల్ని అందుకున్నారు.

ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయిప్రసాద్, ఆలయ కార్యనిర్వహణాధికారి బికె వెంకటేశులు, సభ్యుడు వాకచర్ల గురప్పశెట్టి, నాగరాజు, డిప్యూటీ ఇఒ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఇఇ శ్రీనివాసులు రాజు, ఎఇఒ హేమామాలిని, అధికారులు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కృష్ణారెడ్డి, ఆలయ ఇన్‌చార్జి లక్ష్మయ్య ఉత్సవాల ఇన్‌చార్జి సుబ్రమణ్యం, దుర్గాప్రసాద్, వేదపండితుడు అర్ధగిరి పాల్గొన్నారు.



దుర్యోధన దుశ్శాసన వధ దృశ్యం

27-7Pg7exHMNWJQE_27-7Pg7exHMNWJQE.qxd 26/Jul/26 11:01 PM Page 1



## కుప్పంలో నేటి నుంచి భువనేశ్వరి పర్యటన



**కుప్పం, జులై 26 ప్రభాతవార్త:** సిఎం చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఈనెల 27-30 తేదీల్లో కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. నాలుగు రోజుల పర్యటన లో భాగంగా ఈసారి గ్రామీణ ప్రాంత మహిళ లతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించ నున్నారు. అలాగే విద్యార్థులతో సైతం ప్రత్యేకంగా సమావేశం అవుతారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరఫున సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా లబ్ధిదారులకు లబ్ది కలిగించనున్నారు. సోమవారం రామకుప్పం మండలం కావలిమడుగు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలసి వారి సాధకబాధలు తెలుసు కుంటారు. అలాగే కుప్పం పర్యటనలో శ్రీవాణి ట్రస్ట్ ద్వారా కుప్పంలో చేపడుతున్న సుమారు 139 ఆలయాల అభివృద్ధికి సంబంధించి నిర్వాహకు లతో సమావేశం అవుతారు. ఆదేవిధంగా మృతి చెందిన ఇద్దరు తెదేపా సీనియర్ నాయకుల కుటుంబాలను కలసి పరామర్శిస్తారు. కాగా నారా భువనేశ్వరి ప్రతి మూడు నెలలకు ఒకసారి కుప్పం నియోజకవర్గంలో పర్య టించి ఈ ప్రాంత ప్రజల కష్టసుఖాలు, సమస్యలు, సాధక బాధలు తెలుసుకుని వాటి పరిష్కారంకు చొరవ చూపుతున్నారు.

## శ్రీసిటీని సందర్శించిన బిజినెస్ ఫ్యామిలీ




**సత్యవేడు, జులై 26 ప్రభాతవార్త:** దేశంలోని ప్రముఖ వ్యాపార కుటుంబాలు, ఫ్యామిలీ ఆఫీసులకు చెందిన 10 మంది ప్రతినిధులతో కూడిన బృందం ఆదివారం శ్రీసిటీని సందర్శించింది. ఫ్యామిలీ పెట్టుబడుల ప్రోత్సాహక సంస్థ ఐక్యా కనెక్ట్ ఆధ్వర్యంలో ఈ పర్యటన సాగింది. ప్రస్తుతం ఐక్యా కనెక్ట్‌కు 6 దేశాలు, 16 నగరాల నుంచి 85 సింగిల్ ఫ్యామిలీ ఆఫీసులు అనుబంధంగా ఉండగా ఇవి కలిపి 30 బిలియన్ డాలర్లకు పైగా కుటుంబ పెట్టుబడులను నిర్వహిస్తున్నాయి. ఈ ప్రతినిధి బృందానికి అల్ఫెన్ ఫ్యామిలీ ఆఫీస్ చైర్మన్ మెహతా ఆస్పత్రి చైర్మన్ డా. సమీర్ మెహతా నాయకత్వం వహించారు. పర్యటనలో భాగంగా బృందం శ్రీసిటీలోని ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను పరిశీలించడంతో పాటు బీఎస్‌జీ, అల్‌స్టామ్, టీవోటో పానాసోనిక్ వంటి ప్రముఖ పరిశ్రమలను సందర్శించి వాటి తయారీ కార్యకలాపాలను పరిశీలించింది. శ్రీసిటీ పెట్టుబడి అవకాశాలు, పారిశ్రామిక వాతావరణంపై సమగ్ర అవగాహన పొందింది. ఈ సందర్భంగా సమీర్ మెహతా మాట్లాడుతూ తమ పర్యటనకు సహకరించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, పెట్టుబడి అనుకూల పారిశ్రామిక వాతావరణం తమను ఎంతో ఆకట్టుకుందని అన్నారు. ఐక్యా కనెక్ట్ వ్యవస్థాపకుడు, చైర్మన్ దినేష్ హిందూజా ఫ్యామిలీ ఆఫీస్ హెడ్జ్ రూపాని మాట్లాడుతూ దూరదృష్టితో కూడిన ప్రణాళిక, సుస్థిర అభివృద్ధికి నిలయమైన శ్రీసిటీ ఎంతో ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. భారతదేశంలో సమగ్ర పారిశ్రామిక అభివృద్ధికి ఒక ప్రమాణంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ పర్యటన ద్వారా ఫ్యామిలీ ఆఫీసులు పెట్టుబడిదారులు శ్రీసిటీ సామర్థ్యాన్ని ప్రత్యక్షంగా అంచనా వేసే అవకాశం లభించిందని తెలిపారు.

## సనాతన ధర్మ పరిరక్షణే లక్ష్యం

### వైదిక మహాయజ్ఞంలో సద్గురు ఆచార్య స్వతంత్ర దేవ్‌జీ మహారాజ్



**తిరుచానూరు, జులై 26 ప్రభాతవార్త:** భారతీయ సనాతన ధర్మాన్ని పరిరక్షి ంచడంలో భాగంగా, లోక కళ్యాణార్థం, విశ్వశాంతి కోసం తిరుపతి శిల్పారామంలో నిర్వహించిన 'వైదిక మహాయజ్ఞం' వైభవంగా, దిగ్విజయంగా పూర్తయిందని సద్గురు ఆచార్య స్వతంత్ర దేవ్‌జీ మహారాజ్ తెలిపారు. ఆదివారం ఉదయం ప్రారంభమైన ఈ మహాయజ్ఞం కోసం నిర్వాహకులు ప్రాంగణంలో 251 అగ్నికుండాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. సుమారు 500 మంది దంపతులు ఈ యజ్ఞంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వారణాసిలోని ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రాలలో ఒకటైన "స్వరవేద మహా మందిర ధామం" అధిపతి సద్గురు ఆచార్య స్వతంత్రదేవ్ జీ మహారాజ్‌కు నిర్వాహకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన శ్రీ మంత్రరాజ పీఠం ట్రస్ట్ వ్యవస్థాపకులు సింహయాజి స్వామీజీ, అలాగే రాష్ట్ర శాప్ చైర్మన్ రవి నాయుడులకు కార్యక్రమ నిర్వాహకులు కుమార్ నాయుడు దంపతులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆధ్యాత్మిక సందేశంయజ్ఞాన్ని ప్రారంభించే ముందు సద్గురు స్వతంత్ర దేవ్ జీ మహారాజ్ ప్రసంగిస్తూ దేశవ్యాప్తంగా సనాతన ధర్మాన్ని విస్తృతంగా వ్యాప్తి చేయడానికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. 'విహంగం యోగసాధన ద్వారా మనసుకు ఆధ్యాత్మిక ప్రశాంతత లభిస్తుంది. ఇటు మానసిక ప్రశాంతత, అటు శారీరక దృఢత్వం చేకూరి మానవాళి ఆరోగ్యకరమైన, ఆనందమయ జీవితాన్ని గడపవచ్చు" అని పేర్కొన్నారు. ఈ బృహత్తర యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ నిర్వాహకులు మహాప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. యజ్ఞాన్ని దిగ్విజయంగా పూర్తిచేసినందుకు వారణాసి నుంచి వచ్చిన స్వామీజీ లకు,

## ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగస్టు 6 నుండి పాదయాత్ర

**చిత్తూరు(హెల్త్), జులై 26 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ దేశ వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ఆగస్టు 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు పాదయాత్రలు నిర్వహించాలని పార్టీ కేంద్ర నాయకత్వం నిర్ణయించిందని, ఈ మేరకు జిల్లాలో సైతం పాదయాత్రలో ప్రజలు, కార్యకర్తలు, నాయకులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు పిలుపునిచ్చారు. జిల్లా సిపిఐ కార్యాలయంలో ఆదివారం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్.నాగరాజు సమక్షంలో సిపిఐ నాయకుల సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి హాజరైన రామానాయుడు మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని మోడి నాయకత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు అవుతుందని, ఈ కాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రధాని మోడి అధికారంలోకి రాకముందు ప్రజలకు పలు హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన అనంతరం హామీలు అమలు చేయకుండా ప్రజలను ప్రధాని మోడి నిట్టనిలువున ముంచారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు ధ్వజమెత్తారు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు, రైతులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించకుండా కార్పొరేట్ శక్తులైన ఆదాని, ఆంబానీలకు ప్రభుత్వ రాయితీలు కల్పించి ఊడిగం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో జిల్లా సిపిఐ నాయకులు ఎస్ నాగరాజు, విసి గోపినాధ్, కె.శివవారెడ్డి, కె.మణి, విజయగౌరి, రమాదేవి, సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రుణ వితరణలో నిశ్శబ్ద విప్లవం!



**న్యూఢిల్లీ, జులై 26, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా కనీసం రెండు మిలి యన్‌ల గ్రామీణ రైతుల్లో, చిన్న వ్యాపారులలో చైతన్యం నిం పిన రుణ వితరణ సంస్థ అదైనా ఉందంటే అదే జాతీయ చిన్న ఫైనాన్స్ బ్యాంక్. పరిశ్రమల వృద్ధిని సాధ్యం చేస్తుంది. పొదుపు రేట్లను 35 శాతం మెరుగుపరుస్తుంది. గ్రామీణ భార్నతలో చిన్న ఫైనాన్స్ బ్యాంక్ నమూనాను విశ్లేషించడం. అనధికారిక వడ్డీ వ్యాపారుల నుండి నియంత్రిత బ్యాంకింగ్ సంస్థలకు మారడం స్థిరత్వాన్ని సూచిస్తున్నప్పటికీ, గ్రామీణ రుణ చక్రాలు ,సంస్థాగత స్థితిస్థాపకతపై దాని దీర్ఘకాలిక ప్రభావం దృష్ట్యా, జాతీయ ఆర్థిక గమనంలో రెండు మిలియన్ల కుటుంబాలను అధికారిక బ్యాంకింగ్ వ్యవస్థలో ఏకీకృతం చేయడం చెప్పుకోదగిన విశేషమే. ఈ సంస్థలు గ్రామీణలకు చేరువవుతూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నిర్మాణాన్ని మౌలికంగా మార్చడాన్ని నిదర్శనంగా చూడచ్చు దశాబ్దాలుగా, భారత గ్రామీణ రుణరంగం రాయితీ లను కల్పించే ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ , అధిక వడ్డీతో కూడిన అనధికారిక రుణ వ్యవస్థల మధ్య ఊగిసలాడుతోంది. 1970ల నాటి ప్రాధాన్యతా రంగ రుణాల ఆదేశాల అంతరాన్ని పూడ్చడానికి చేసిన చారిత్రక ప్రయత్నాలు, తరచుగా తక్కువ రుణ వసూళ్ల రేట్లు ,విచ్ఛిన్నమైన పంపిణీ మార్గాల వల్ల విఫలమయ్యాయి. నిజానికి ఈ సంస్థలు తక్కువ సేవలు పొందుతున్న వర్గాలకు చిన్న మొత్తాల రుణాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతాయి. ఈ ఆదేశం ప్రకారం, ఈ బ్యాంకులు తమ నికర బ్యాంక్ రుణంలో 75 శాతాన్ని వ్యవసాయం ,సూక్ష్మపరిశ్రమలతో సహా ప్రాధాన్యతా రంగాలకు కేటాయించాలి. ఒక నిర్దిష్ట కార్యాచరణ దృష్టిని తప్పనిసరి చేయడం ద్వారా, నియంత్రణ చట్రం ఈ సంస్థలను సామీప్య ఆధారిత బ్యాంకింగ్ నమూనాలను నిర్మించేలా ఒత్తిడి చేస్తుంది. ఈ మార్పు, కుటుంబాలను జాతీయ చెల్లింపుల వ్యవస్థలో ఏకీకృతం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను క్రమబద్ధం చేసే ప్రయత్నాన్ని సూచిస్తుంది, తద్వారా నగదు అధికంగా ఉండే, అనియంత్రిత రుణ మార్కెట్లపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. అక్షరాస్యత లేని ప్రాంతాల్లో కనీస విద్యార్హత లేని వారు సైతం ఆ బ్యాంక్ ప్రాంగణం లోకి అడుగుపెట్టగానే ఒక సంతృప్తికర భావన పొందడం ఇక్కడ విశేషం. తన వద్ద ఎలాంటి సంప్రదాయ పూచీకత్తు లేకపోయినా, అధిక దిగుబడినిచ్చే విత్తనాలు , ఒక నీటి పారుదల పంపును కొనుగోలు చేయడానికి అతనికి ఎంతో తేలికగా రుణ సదుపాయం అందింది.

### పంట కోత చక్రానికి సరిపోయే రుణ సౌకర్యాలు

సుదూర గ్రామీణ ప్రాంతాలకు సేవలు అందించడంతో ముడిపడి ఉన్న సగటు కంటే అధిక నిర్వహణ ఖర్చులను నిర్వహిస్తూనే, నిధుల వ్యయాన్ని తక్కువగా ఉంచగల బ్యాంకు సామర్థ్యంపై ఈ రుణ విస్తరణ సుస్థిరత ఆధారపడి ఉంటుంది. ఈ కుటుంబాలలో పొదుపు రేట్లు 35 శాతం పెరిగాయని, ఇది బ్యాంకులకు స్థిరమైన, తక్కువ ఖర్చుతో కూడిన డిపాజిట్ ఆధారాన్ని అందిస్తోందని డేటా సూచిస్తోంది. ఈ డిపాజిట్ సమీకరణ వడ్డీ రేటు అస్థిరతకు వ్యతిరేకంగా ప్రాథమిక రక్షణగా పనిచేస్తుంది. నియంత్రణ సంస్థల పరిశీలన అనేక ప్రధాన బలహీనతలపై కేంద్రీకృ తమై ఉంది ఈ రుణాలు ఆదాయాన్నిచ్చే ఆస్తులకు ప్రాధాన్యతనిస్తాయి. కచ్చితమైన నెలవారీ వ్యవధులకు బదులుగా, వ్యవసాయ పంట కోత చక్రానికి సరిపోయేలా తిరిగి చెల్లింపు షెడ్యూళ్లను ప్రత్యేకంగా రూపొందిస్తాయి.

### పంట నష్టాలతో రుణ పరిమితి గందరగోళం!

స్థానిక వాతావరణ సంఘటనలు లేదా పంట నష్టాల వల్ల గ్రామీణ రుణపోర్ట్ ఫోలియోలు దెబ్బతినే అవకాశం ఉందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మౌలిక సదుపాయాల ముందస్తు అవసరాలు సమర్థవంతమైన కార్యకలాపాలకు స్థిరమైన ఇంటర్నెట్ కనెక్టివిటీ , విద్యుత్ అవసరం, ఈ రెండూ మారుమూల ప్రాంతాలలో స్థిరంగా ఉండవు. తక్కువ జనసాంద్రత గల గ్రామీణ ప్రాంతాలలో ఉనికిని కొనసాగించడం వలన గణనీయమైన అదనపు ఖర్చులు ఏర్పడతాయి. బ్యాంకులు తరచుగా తక్కువ సిబ్బందిని నియమించడం, స్థానిక థర్డ్‌పార్టీ సేవా ప్రదాతలపై ఎక్కువగా ఆధారపడటం ద్వారా దీనిని సమతుల్యం చేస్తాయి. సూక్ష్మసంస్థలు స్వయం సమృద్ధిని సాధించడంలో విఫలమైతే, తరచుగా, తక్కువ విలువ గల రుణాలపై ఆధారపడటం రుణ ఉచ్చును సృష్టించే ప్రమాదం ఉందని విమర్శకులు వాదిస్తున్నారు.

### పొదుపు రేట్లలో వృద్ధి

ఈ సంస్థలు రుణ పంపిణీదారుల నుండి స్థానిక సంపద నిర్వహణకు కీలక కేంద్రాలుగా మారతాయి. దీర్ఘకాలిక విజయం సాధించాలంటే, బ్యాంకింగ్ కార్యకలాపాలను విస్తృత వ్యవసాయ విధానంతో, ముఖ్యంగా చిన్న తరహా ఉత్పత్తులకు సరఫరా గొలుసు లభ్యత , మార్కెట్ ధరల స్థిరత్వం విషయంలో అనుసంధానించడం అవసరం. అటువంటి అనుసంధానం లేకుండా, గ్రామీణ ఉత్పాదకతలో నిర్మా ణాత్మక మార్పులను సాధించడానికి అందించే రుణం సరిపోదు. ప్రస్తుత వ్యవస్థ ఒక పటిష్టమైన పునాదిని అందిస్తుంది, కానీ దాని ప్రభావం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ విలక్షణమైన నష్టాలకు ఈ బ్యాంకులు అనుగుణంగా మారగల సామర్థ్యంపై ఆధారపడి ఉంటుంది. రుణ చెల్లింపు ప్రవర్తనను నిరంతరం పర్యవేక్షించడం, గృహఆదాయ వైవిధ్యీకరణ అనేవి, ఈ కార్యక్రమం దీర్ఘకాలిక ఆర్థిక సమ్మిళితం అనే లక్ష్యం సాధిస్తుందో లేదో నిర్ధారిస్తాయి.

# అప్పుడు ఇందిరా.. ఇప్పుడు మోడీ

## 43యేళ్ల తర్వాత విజయనగరంలో ప్రధాని పర్యటన





**విజయనగరం, జులై 26 ప్రభాతవార్త:** విజయనగరం జిల్లాకు నరేంద్ర మోడీ రానుండటం చారిత్రక ఘట్టంగా మారింది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవంలో పాల్గొనే మోడీ పర్యటనతో ఉత్తరాంధ్ర అభివృద్ధిపై దేశవ్యాప్తంగా దృష్టి కేంద్రీకృతమవుతుందని భావిస్తున్నారు. ఇందిరా గాంధీ తర్వాత ప్రధానమంత్రి హోదాలో జిల్లాకు వస్తున్న నాయకుడిగా మోడీ పర్యటనకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. విజయనగరం జిల్లా చరిత్రలో మరో అరుదైన ఘట్టం ఆవిష్కృతం కానుంది.

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జిల్లా పర్యటనకు రానుండటంతో అన్ని వర్గాల్లో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఒక ప్రధానమంత్రి అధికారిక హోదాలో విజయనగరం జిల్లాకు రావడం అనేది చాలా అరుదైన సంఘటన. దాదాపు నాలుగు దశాబ్దాలకు పైగా విరామం తర్వాత మరోసారి ప్రధానమంత్రి జిల్లా గడ్డపై అడుగు పెట్టబోతుండటం చారిత్రక ప్రాధాన్యతను సంతరించు కుంది. 1983లో అప్పటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ జిల్లా పర్యటన ప్రజల్లో విశేష స్పందన తెచ్చింది. ఆమె పర్యటన అనంతరం మళ్లీ ప్రధాన మంత్రి స్థాయిలో ఏ ఒక్కరు కూడా జిల్లా సందర్శన చేయకపోవడంతో, ఈ ప్రాంత ప్రజలు అప్పటి నుంచి అలాంటి సందర్భాన్ని చూడలేదు. ఇప్పుడు నరేంద్ర మోడీ రాకతో ఆ నిరీక్షణకు తెరపడుతోంది. ఈ పర్యటనను కేవలం రాజకీయ కార్యక్రమంగా కాకుండా, ఉత్తరాంధ్ర అభివృద్ధి ప్రయాణంలో కీలక మైలురాయిగా అధికారులు, ప్రజా ప్రతినిధులు అభివర్ణిస్తున్నారు.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం వంటి ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొనడం వల్ల దేశవ్యాప్తంగా ఉత్తరాంధ్రపై దృష్టి మరింత కేంద్రీకృతమవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. భోగాపురం విమానాశ్రయం ప్రారంభం తర్వాత విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు కొత్త అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. పర్యాటకం, పారిశ్రామిక రంగం, ఐటీ, లాజిస్టిక్స్, ఎగుమతులు, ఉపాధి అవకాశాలు మరింత విస్తరించే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి స్వయంగా వచ్చి ఈ ప్రాజెక్టును జాతికి అంకితం చేయడం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేపట్టింది. భద్రతా ఏర్పాట్ల నుంచి ట్రాఫిక్ నియంత్రణ వరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.

లక్షలాది మంది హాజరయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. రాజకీయంగా కూడా ఈ పర్యటనకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది.

కేంద్ర ప్రభుత్వం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యతను ఈ పర్యటన ప్రతిబింబిస్తోందని ఎన్డీఏ వర్గాలు చెబుతుండగా, ప్రతిపక్షాలు కూడా ఈ పర్యటనపై ఆసక్తిగా దృష్టి సారించాయి. ప్రజల్లో మాత్రం అభివృద్ధి ప్రాజెక్టులు వేగంగా పూర్తి కావాలని, కొత్త పెట్టుబడులు రావాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 43యేళ్ల తర్వాత విజయనగరం జిల్లా మరోసారి ప్రధానమంత్రి పర్యటనకు వేదిక కావడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టంగా నిలవనుంది. ఇందిరా గాంధీ తర్వాత నరేంద్రమోడీ జిల్లా గడ్డపై అడుగు పెడుతున్న ఈ సందర్భం, ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. అయితే నరేంద్ర మోడీ విజయనగరం జిల్లాలో 2014 ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నప్పటికీ అప్పటికి ప్రధాని కాకపోవడంతో ప్రధాని హోదాలో ఇప్పుడు మరోసారి రావడం గమనార్హం.

## వియత్నాం ప్రమాదంలో గాయపడ్డ కిషోర్ కోలుకోవడం సంతోషం: మంత్రి కొండపల్లి

**విజయవాడ, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** వియత్నాం సముద్ర తీరంలో ఈ నెల 11న జరిగిన బోటు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆ దేశంలో చికిత్స పొందుతున్న గెల్లి కిషోర్ ఆరోగ్యంతో కోలుకోవడం సంతోషకరం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బోటు ప్రమాదంలో చిక్కుకున్న 30మంది తెలుగు పర్యాటకులు సురక్షితంగా స్వగ్రామాలకు చేరుకున్నారని, ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ముగ్గురి భౌతికకాయాలను భారత రాయబార కార్యాలయం, వియత్నాం ప్రభుత్వం, స్థానిక తెలుగు సంఘాలు, ఏపీ భవన్ సమన్వయంతో స్వస్థలాలకు తరలించామని మంత్రి తెలిపారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మచిలీపట్నానికి చెందిన గెల్లి కిషోర్ పరిస్థితి మొదట్లో అత్యంత విషమంగా ఉన్నా ఏపీ భవన్ ప్రత్యేక శ్రద్ధతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని మంత్రి పేర్కొన్నారు. హో చి మిన్ సిటీలోని ఖిచో రేఖి ఆసుపత్రిలో 12 రోజుల అత్యవసర చికిత్స అనంతరం కిషోర్ ఆరోగ్యం పూర్తిగా కుదుటపడిందని.. వైద్యుల పర్యవేక్షణలో కిషోర్ ఆరోగ్యం పూర్తిగా కుదుటపడి సాధారణ విమానంలో ప్రయాణించే స్థాయికి కోలుకోవడం సంతోషకరం అని మంత్రి తెలిపారు. భారత ఎంబసీ, వియత్నాం ప్రభుత్వం, స్థానిక తెలుగు సంఘాలతో పాటు కిషోర్ కుటుంబ సభ్యులతో నిరంతరం టచ్‌లో ఉంటూ బాధితుడికి ఏపి భవన్ బృందం పూర్తి వైద్య సదుపాయాలు అందించిందన్నారు.

## 'తల్లికి వందనం'... మరో అవకాశం

### - ఆగస్టు 3 వరకు ఫిర్యాదుల స్వీకరణ

**విజయవాడ, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** తల్లికి వందనం పథకంలో అర్హులైనా ఆర్థిక సాయం అందని విద్యార్థుల తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. అర్హులు, అనర్హుల జాబితాలను స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో ప్రదర్శిస్తున్నారు. లబ్ధిదారుల నుంచి ఆగస్టు 3 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరించనున్నారు. అందిన ఫిర్యాదులను ఆగస్టు 4 నుంచి 10 వరకు పరిశీలించి, అదనపు అర్హుల జాబితాను అధికారులు సిద్ధం చేయనున్నారు. మొదటి విడతలో ఆర్థిక సాయం అందని వారు, అర్హత ఉన్నప్పటికీ జాబితాలో పేరు లేనివారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. కొత్తగా అర్హులుగా గుర్తించిన విద్యార్థులతో పాటు ఒకటో తరగతి, జూనియర్ ఇంటర్‌లో తాజాగా చేరిన విద్యార్థుల జాబి తాలను ఆగస్టు 30న విడుదల చేయనున్నారు. అదే రోజు అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో ఆర్థిక సాయం జమ చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఒకటో తరగతి, జూనియర్ ఇంటర్‌లో కొత్తగా చేరే విద్యార్థుల ప్రవేశాలకు ఆగస్టు 25 వరకు గడువు నిర్ణయించారు. ఆ లోపు ప్రవేశాలు పూర్తి చేసుకున్న వారు అవసరమైన పత్రాలతో సంబంధిత స్వర్ణ కార్యాలయాలను సంప్రదించాలని అధికారులు సూచించారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల విజయం

### సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ

**విజయవాడ, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థులు సాధించిన విజయమని సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. "12 యేళ్ల మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, తిరోగమన విధానాలకు ఇది చెంపపెట్టు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలి. కేంద్ర విద్యాశాఖ మంత్రిగా బిజెపికి చెందిన ప్రహ్లాద్ జోషికి కాకుండా లౌకిక పార్టీలైన టిడిపి లేదా జెడియులకు ఇవ్వాలన్నారు. 2020లో ప్రవేశపెట్టిన కమ్యూనల్ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని ఉపసంహరించుకోవాలి. ఎన్‌టిఎ, ఎన్ఇపిల రద్దును డిమాండ్ చేస్తూ జులై 27 దేశవ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసనలు జయప్రదం చేయండి" అని రామకృష్ణ పిలుపునిచ్చారు.

## 'ఇది విద్యార్థి- యువజనుల చారిత్రాత్మక పోరాట విజయమే'

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

**విజయవాడ, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్‌టిఎను రద్దు చేసి, మెడికల్ ప్రవేశ పరీక్షల నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలని సిపిఐ రాష్ట్రసమితి కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేసారు. ఈనెల 27న రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసనలకు సిపిఐ పిలుపు నిచ్చిందన్నారు. 'నీట్ పేపర్ లీక్‌తో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు రూ.కోటి పరిహారమివ్వాలి. ఉద్యమాల్లో పాల్గొన్న విద్యార్థులు, యువజనులపై నమోదు చేసిన కేసులను తక్షణమే ఎత్తివేయాలి. ఉద్యమాల సందర్భంగా మహిళలు, విద్యార్థులు, యువతపై అమానుషంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి. 2020లో ప్రవేశపెట్టిన కమ్యూనల్ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని రద్దు చేయాలి' అని గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు.



# ప్రధాని సభకు భారీ జన సమీకరణ

### • మోడీ పర్యటనను విజయవంతం చేయాలి: మంత్రులు

**భోగాపురం, జులై 26 ప్రభాతవార్త:** ఆగస్టు 1న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో జీఎంఆర్ అడ్మిన్ బ్లాక్‌లో ఆదివారం మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశమై ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రులు వంగలపూడి అనిత, బిసి జనార్దన్ రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్, గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, నియోజక వర్గాల పరిశీలకులు పాల్గొన్నారు. మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ప్రధానమంత్రి సభకు ఉత్తరాంధ్ర వ్యాప్తంగా భారీగా ప్రజలను సమీకరించాలని సూచించారు.

ముఖ్యంగా విజయనగరం జిల్లాతో పాటు విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఉదయం 8 గంటలకే ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మంత్రి బిసి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం, స్నాక్స్ అందించేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. పార్కింగ్ కోసం తగిన ప్రైవేటు స్థలాలను గుర్తించి, వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానమంత్రి పర్యటన లో వివిఐపి, విఐపి, మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక కౌంటర్లు, ప్రత్యేక ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియం త్రణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి ఏర్పాటును సమన్వయంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రధానమంత్రి మోదీకి 13 వేల మంది బాలికలతో అరకు ధింసా గిరిజన నృత్యం ద్వారా ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇందుకోసం అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి 6వేల మంది, పార్వతీపురం మన్యం జిల్లా నుంచి 5 వేల మంది, పోలవరం ప్రాంతం నుంచి 2 వేల మంది బాలికలు పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులు ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి సమావేశంలో వివరించగా, ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రులు సూచించారు.

# చిన్నారి ఆరోగ్యం కోసం మంత్రి ఆరాటం

- వైద్యుల సిఫార్సు మేరకు తిరుపతి నుంచి హైదరాబాద్‌కు తరలింపు
- హాస్పిటల్‌కి వెళ్లి బాలికను పరామర్శించిన మంత్రి సత్యకుమార్
- ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ.1.37 లక్షల ఉచిత వైద్యానికి ఆదేశాలు



**విజయవాడ, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్నమయ్య జిల్లా ములకలచెరువుకు చెందిన ఆరేళ్ల చిన్నారి ఎస్. చంద్రిక చికిత్స విషయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మొదటి నుంచే ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఈ క్రమ లోనే హైద్రాబాద్ లోని బసవ తారకం ఇండో అమెరికన్ హాస్పిటల్లో చేరిన బాలికను ఆదివారం పరామర్శించి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. చంద్రిక కు రెండు రోజుల్లో శస్త్ర చికిత్స ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున జరగనుంది. ఈ నెల 4న చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై సమాచారం అందిన వెంటనే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి, చిన్నపిల్లల వైద్య నిపుణులు, నేత్ర వైద్యులు తదితరులతో కూడిన బృందాన్ని నేరుగా ఆమె ఇంటికి పంపించి పరీక్షలు నిర్వహింపజేశారు. బాలిక లక్షణాలు, కుటుంబ వైద్య చరిత్రను పరిశీలించిన వైద్యులు ప్రాథమికంగా జెరోడెర్మా పిగ్మెంటోసమ్ అనే అరుదైన జన్యుపరమైన వ్యాధి అయి ఉండొచ్చని అభిప్రాయపడటంతో, మంత్రి ఆదేశాల మేరకు ప్రత్యేక అంబులెన్స్‌లో వెంటనే తిరుపతి రూయా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తిరుపతి రూయా ఆస్పత్రిలో చిన్నపిల్లల వైద్య నిపుణులు, చర్మవ్యాధి నిపుణులు, నేత్ర వైద్యులు, ఆంకాలజిస్టులు కలిసి చంద్రికకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. కంటి సమీపంలో ఉన్న గాయం, వాపుపై బయాప్సీతో పాటు ఇతర వైద్య పరీక్షలు చేశారు. అనంతరం మరింత ఉన్నత స్థాయి చికిత్స అవసరమని వైద్యులు సూచించడంతో, వారి సిఫార్సు మేరకు హైదరాబాద్‌లోని ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో చికిత్స అందేలా మంత్రి సత్యకుమార్ చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఆసుపత్రిలో చేరిన చిన్నారిని ఆదివారం మంత్రి సత్యకుమార్ స్వయంగా వెళ్లి పరామర్శించారు. చంద్రిక ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆధునిక వైద్య సేవలు అందించాలని వారిని కోరారు. చిన్నారి చికిత్సకు తక్షణ అవసరం కింద డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ద్వారా రూ.1,37,339 విలువైన వైద్యాన్ని పూర్తిగా ఉచితంగా అందించాలని హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్ రంగాస్వామిని ఆదేశించారు. అధిక ఆరోగ్య పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు తెలియజేయాలని మంత్రి రంగస్వామికి స్పష్టం చేశారు. హైదరాబాదులో చికిత్సకు సంబంధించిన ఇతర అవసరాల కోసం ఆర్థిక సాయం అందించిన మంత్రి, చిన్నారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ పౌష్టికాహార కిట్‌ను అందజేశారు. అనంతరం తల్లిదండ్రులతో మాట్లాడి, "మీరు అధైర్యపడొద్దు.. చికిత్స విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తాం" అని భరోసా ఇచ్చారు. చంద్రిక ఆరోగ్య సమస్య వెలుగులోకి వచ్చిన నాటి నుంచి ఇంటి వద్ద ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించడం, తిరుపతి రూయాలో నిపుణులతో ప్రత్యేక పరీక్షలు చేయించడం, వైద్యుల సిఫార్సు మేరకు హైదరాబాద్‌లో అత్యాధునిక చికిత్స అందేలా చూడడం, ప్రస్తుతం ఆస్పత్రికి వెళ్లి స్వయంగా చికిత్సను సమీక్షించడం వరకు ప్రతి దశలోనూ మంత్రి సత్యకుమార్ వ్యక్తిగతంగా చొరవ చూపడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతో చిన్నారి కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి, మంత్రి సత్యకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

27-07pg10exHMNWJQEL_27-07pg10exHMNWJQEL.qxd 26/Jul/26 10:42 PM Page 1



# కామన్వెల్త్ గేమ్స్‌లో తొలి స్వర్ణం



## వెయిట్ లిఫ్టింగ్‌లో మీరాబాయి చానుకు గోల్డ్

**గ్లాస్గో,జులై 26:** గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్‌లో భారత వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను దేశానికి తొలి స్వర్ణం అందించింది. ఆదివారం జరిగిన మహిళల 48 కిలోల విభాగంలో సత్తా చాటిన మీరాబాయి అగ్రస్థానంలో పసిడి వెలుగులు విరజిమ్మింది. ఆసియా క్రీడలే తన అసలైన లక్ష్యమని, కామన్వెల్త్‌లో వందశాతం ప్రయత్నిస్తానో లేదోనని చెప్పిన ఆమె అందరి అంచనాలు అందుకుంటూ ఈ టోర్నీలో వరసగా మూడోసారి గోల్డ్‌మెడల్‌తో మెరిసింది. కామన్‌వెల్త్ క్రీడల్లో వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. 2018, 2022లో పసిడి పతకం కొల్లగొట్టిన మీరాబాయి గ్లాస్గోలోనూ పట్టువదల్లేదు. ఫైనల్లో బరువులు ఎత్తిన భారత స్టార్ ఈ ఎడిషన్‌లో దేశానికి తొలి స్వర్ణం అందించింది. ఇదివరకు 82 కిలోలతో కామన్వెల్త్‌లో రికార్డు నెలకొల్పిన మీరాబాయి క్లీన్ అండ్ జెర్క్ విభాగంలో తొలి ప్రయత్నంలో విఫలమైంది. రెండోసారి తడబడకుండా 82 కిలోలు, మూడో ప్రయత్నంలో 85 కిలోలు ఎత్తి సరికొత్త రికార్డు సాధించింది. అనంతరం 105 కిలోలను సైతం అవలీలగా ఎత్తిన మీరాబాయి పసిడి పతకంతో మువ్వన్నెల జెండాను రెపరెపలాడించింది. తద్వారా భారత్ పతకాల సంఖ్య మూడుకు చేరింది. మీరా కంటే ముందు వెయిట్‌లిఫ్టింగ్‌లోనే చనంబమ్ రిషికాంత సింగ్ రజతంతో మెరిశాడు. పురుషుల 60 కిలోల విభాగంలో సత్తా చాటిన అతడు రెండోస్థానంతో సరిపెట్టుకున్నాడు. కామన్వెల్ద్ రికార్డు నెలకొల్పిన రిషికాంత సింగ్ పసిడి వేటలో వెనకబడి వెండి వెలుగులు విరజిమ్మాడు. మలేషియా వెయిట్‌లిఫ్టర్ మొహమద్ అనిక్ బిన్ కస్దాన్ స్వర్ణం ఎగరేసుకుపోయాడు. రిషికాంత్, మొహమూద్‌లు ఇద్దరూ విజయవంతంగా 121 కిలోలు ఎత్తడం ఈ క్రీడల చరిత్రలో ఇదే మొదటిసారి.




## కామన్‌వెల్త్.. వెయిట్‌లిఫ్టింగ్‌లో
# రిషికాంతకు రజతం

**న్యూఢిల్లీ:** కామన్వెల్త్ గేమ్స్-2026 పురుషుల 60 కేజీల వెయిట్ లిఫ్టింగ్ ఈవెంట్‌లో, స్నాచ్‌లో భారత్ వెయిట్‌లిఫ్టర్ రికార్డు బ్రేకింగ్ ప్రదర్శన కనబరిచాడు. ఓవరాల్‌గా రెండో స్థానంలో నిలిచిన భారత క్రీడాకారుడు రిషికాంత సింగ్ రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. గ్లాస్గోలో ఆదివారం జరిగిన ఈ పోటీలో రిషికాంత తన తొలి స్నాచ్ ప్రయత్నంలో 116 కేజీలు ఎత్తి, ఆత్మవిశ్వాసంతో ప్రారంభించాడు. తదుపరి రెండవ ప్రయత్నంలో 119 కేజీలకు మెరుగుపడ్డాడు. ఆతర్వాత అతడు తన మూడవ ప్రయత్నంలో 121 కిలోల బరువును విజయవంతంగా ఎత్తి, గత యేడాది కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్‌లలో నెలకొల్పిన తన 120 కిలోల అత్యుత్తమ రికార్డును అధిగమించి కొత్త జాతీయ రికార్డును నెలకొల్పాడు. ఈ ప్రయత్నం కామన్వెల్త్ గేమ్స్ స్నాచ్‌లో కూడా కొత్త రికార్డును నెలకొల్పింది. మలేషియాకు చెందిన బిన్ కాస్దాన్ మొహమద్ అనిక్ తన చివరి స్నాచ్ ప్రయత్నంలో రిషికాంత 121 కేజీల బరువును సమం చేసి, క్లీన్ అండ్ జర్క్‌లో ఉత్కంఠభరితమైన పోరుకు రంగం సిద్ధం చేశాడు. క్లీన్ అండ్ జర్క్‌లో అగ్రస్థానంతో బరిలోకి దిగిన రిషికాంత, తన తొలి ప్రయత్నంలో 145 కేజీలు ఎత్తగలిగాడు. కానీ, మిగిలిన రెండు లిఫ్టులలో 148 కేజీలు, 151 కేజీలు ఎత్తడంలో విఫలమయ్యాడు. అతను మొత్తం 266 కేజీలతో ముగించాడు. ఈలోగా, కాస్దాన్ క్లీన్ అండ్ జర్క్‌లో 145 కేజీలు, 149 కేజీలు మరియు 152 కేజీలను విజయవంతంగా ఎత్తి, మొత్తం 273 కేజీల గేమ్స్ రికార్డును నమోదు చేసి, స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు.

## హాకీ ఫైవ్స్ ఆసియా..
# ఛాంపియన్‌గా భారత్
### 3-1 తేడాతో పాకిస్థాన్ చిత్తు



**న్యూఢిల్లీ:** మస్కట్ వేదికగా ఉత్కంఠభరితంగా జరిగిన ఎఫ్ఐహెచ్ యూత్ హాకీ ఫైవ్స్ ఆసియా ఛాంపియన్‌షిప్ ఫైనల్ పోటీల్లో భారత సబ్ జూనియర్ పురుషుల జట్టు తమ చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను 3-1 తేడాతో ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఆదివారం జరిగిన ఈ టోర్నమెంట్‌లో రోమిత్ పాల్(5వ నిమిషం), కెప్టెన్ కేతన్ కుష్వాహా(12వ నిమిషం), షారుఖ్ అలీ(13వ నిమిషం) చేసిన 3 గోల్స్‌తో భారత్ ఆసియా ఛాంపియన్‌గా నిలిచింది. ఈ విజయంతో భారత పురుషుల జట్టు ఎలైట్ పూల్ పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. ఖచ్చితమైన పాస్‌లు, క్రమశిక్షణతో కూడిన వ్యూహాల పుణ్యమా అని ఫైనల్‌లో భారత్ ఆరంభంలోనే ఆధిక్యం సాధించింది. తొలి అర్ధభాగంలో పాకిస్థాన్ గోల్ కీపర్‌ను ఓడించి రోమిత్ పాల్ తొలి గోల్ చేయడంతో విరామ సమయానికి భారత్ 1-0 ఆధిక్యంలో నిలిచింది. రెండో అర్ధభాగం ఆరంభంలోనే కెప్టెన్ కేతన్ కుష్వాహా (12వ నిమిషం) గోల్ చేసి భారత్‌ను పటిష్టమైన స్థితిలో నిలబెట్టాడు. ఆ వెంటనే షారుఖ్ అలీ మరో గోల్ చేసి స్కోరును 3-0కి చేర్చాడు. మహమ్మద్ ఉస్మాన్ (16వ నిమిషం) ద్వారా పాకిస్థాన్ ఆధిక్యాన్ని తగ్గించినప్పటికీ చివరి నిమిషాల్లో భారత డిఫెన్స్ విభాగం పటిష్టంగా నిలబడి మరిన్ని గోల్స్ జరగకుండా అడ్డుకుంది. ఫైనల్‌కు చేరడం ద్వారా భారత్, పాకిస్తాన్ దేశాలు రెండూ తొలి ఎఫ్ఐహెచ్ యూత్ హాకీ ఫైవ్స్ ప్రపంచ కప్‌కు అర్హత సాధించాయి.






# జింబాబ్వేపై హ్యాట్రిక్ విక్టరీ
### క్లీన్‌స్వీప్ చేసిన భారత్

**న్యూఢిల్లీ:** హరారే వేదికగా జరిగిన చివరి టి20 పోరులో భారత్ అద్భుత విజయం సాధించింది. జింబాబ్వేను 35 పరుగుల తేడాతో చిత్తు చేసి 3-0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. బ్యాటింగ్, బౌలర్ల క్రమశిక్షణతో కూడిన ప్రదర్శనతో టీమిండియా ఈ పర్యటనను క్లీన్ స్వీప్‌తో ఘనంగా ముగించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు వైభవ్ సూర్యవంశీ ఆరంభాన్ని అందించాడు. క్రీజులోకి వచ్చిన క్షణం నుంచే 49 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్ల సహాయంతో 81 పరుగులు చేసి జట్టుకు స్కోరు అందించాడు. ఇషాన్ కిషన్ (29), శ్రేయస్ అయ్యర్ (27) తమ వంతు సహకారం అందించగా, ఆఖరి ఓవర్లలో రింకూ సింగ్ (25) వేగంగా ఆడటంతో నిర్ణీత 20 ఓవర్లలో భారత్ 5 వికెట్ల నష్టానికి 192 పరుగుల భారీ స్కోరు సాధించింది.

ఇక 193 పరుగుల క్లిష్టమైన లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వేకు తొలి బంతికే గట్టి షాక్ తగిలింది. భారత పేసర్ మయాంక్ యాదవ్ మొదటి బంతికే ఓపెనర్ బ్రయాన్ బెన్నెట్‌ను అవుట్ చేసి ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టాడు. జింబాబ్వే బ్యాటర్లు వరుసగా వికెట్లు కోల్పోవడంతో కోలుకోలేకపోయారు. భారత బౌలర్లు క్రమశిక్షణతో బౌలింగ్ చేస్తూ జింబాబ్వేను ఎక్కడా కోలుకోనివ్వలేదు. మయాంక్ యాదవ్, యష్ ఠాకూర్, రవి బిష్ణోయ్ వరుస వికెట్లతో విరుచుకుపడ్డారు. జింబాబ్వే బ్యాటర్లలో ర్యాన్ బర్ల్, వెస్లీ మధ్వేరే కాసేపు పోరాడినా జట్టును విజయం వైపు నడిపించలేకపోయారు. నిర్ణీత 20 ఓవర్లలో జింబాబ్వే 7 వికెట్లు కోల్పోయి 157 పరుగులకే పరిమితమైంది.

## బాక్సింగ్‌లో రికార్డు సృష్టించిన నిశాంత్



**న్యూఢిల్లీ:** భారత బాక్సర్ నిశాంత్ దేవ్ మరో సంచలన ప్రదర్శన చేశాడు. తొలి రౌండ్‌లోనే సీజర్ డియాజ్‌ను ఓడించి తన అజేయ ప్రొఫెషనల్ రికార్డును కొనసాగించాడు. ఆంథోనీ జాషువా వర్సెస్ క్రిస్టియన్ ప్రెంగా ఈవెంట్ పోరులో, సూపర్ వెల్టర్‌వెయిట్ ఫైటర్, డియాజ్‌ను మూడుసార్లు కింద పడేసిన తర్వాత, మొదటి రౌండ్‌లో కేవలం 2:56 నిమిషాలలోనే టెక్నికల్ నాకౌట్ విజయాన్ని సాధించాడు. ఆరంభ గంట మోగినప్పటి నుంచే దేవ్ పట్టు సాధించి, తన ప్రత్యర్థిని వెంటవెంటనే రెండుసార్లు నేలకూల్చాడు. ఆ తర్వాత నిశాంత ఓపికగా ఉండి, మరో అవకాశం కోసం వేచి చూసి, రౌండ్ చివర్లో ఒక పదునైన లెఫ్ట్ అప్పర్‌కట్‌తో ప్రత్యర్థిని మూడోసారి కిందపడగొట్టాడు. డియాజ్ తిరిగి లేచి నిలబడగలిగినప్పటికీ, అతను పోటీని కొనసాగించలేని స్థితిలో ఉన్నాడని రెఫరీ తీర్పునిచ్చి, మొదటి రౌండ్‌లో కేవలం 4 సెకన్లు మిగిలి ఉండగానే పోటీని నిలిపి వేశారు. ఈ విజయంతో దేవ్ ప్రొఫెషనల్ రికార్డు 70కి మెరుగుపడగా, అందులోని ఐదు విజయాలు నాకౌట్ ద్వారా వచ్చాయి. ఇది భారతదేశపు అత్యంత ప్రతిభావంతులైన బాక్సింగ్ క్రీడాకారులలో ఒకరిగా అతని ఖ్యాతిని మరింత బలపరిచింది. ఈ అద్భుతమైన విజయంతో, 24 ఏళ్ల యువకుడు తన ప్రొఫెషనల్ కెరీర్‌లో అద్భుతమైన ఆరంభాన్ని కొనసాగిస్తూ, సూపర్ వెల్టర్‌వెయిట్ విభాగంలో ఉన్నత ర్యాంకు ప్రత్యర్థులను సవాలు చేసేందుకు మరో అడుగు ముందుకు వేశాడు. బాక్సింగ్‌లోని అత్యున్నత టైటిల్ల కోసం అతను ప్రయత్నిస్తున్న తరుణంలో, అతని తాజా మొదటి రౌండ్ స్టాపేజ్ విజయం అతని స్థాయిని మరింత పెంచుతుందని భావిస్తున్నారు.



**వాణిజ్యం**

## ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి
# రూ. లక్ష కోట్లు
### 3.5 కోట్ల ఉద్యోగాలే లక్ష్యం: నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ,జులై 26:** కేంద్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద రూ.1 లక్ష కోట్లను కేటాయించి దేశవ్యాప్తంగా 3.5 కోట్ల ఉద్యోగాల సృష్టి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి చెందిన భారత నిర్మాణంలో ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రభుత్వ ప్రధాన కార్యాచరణలో కీలకమని పేర్కొన్నారు. వివిధ ప్రభుత్వ నియామక కార్యక్రమాల ద్వారా ఇప్పటికే 12 లక్షలకు పైగా నియామక పత్రాలను అభ్యర్థులకు అందించినట్లు తెలిపారు. పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజనకు రూ.1 లక్ష కోట్ల నిధులు కేటాయించామని, దీని ద్వారా 3.5 కోట్ల ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని సీతారామన్ చెప్పారు. ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన కింద ఇప్పటి వరకు 1.6 కోట్లకు పైగా యువతకు 200కు పైగా కోర్సుల్లో ఉచిత శిక్షణ అందించినట్లు వెల్లడించారు. వెయ్యి పారిశ్రామిక శిక్షణా సంస్థలు ఆధునీకరణ కోసం రూ.60,000 కోట్లను కేటాయించి వృత్తి విద్యను బలోపేతం చేయడంతో పాటు యువత ఉపాధి అవకాశాలను మెరుగుపరచనున్నట్లు చెప్పారు. యువతకు దేశంలోని టాప్ 500 కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ అవకాశాలు కలిస్తున్నామని. వ్యవస్థాపకతను ప్రోత్సహించేదిశగా ప్రభుత్వం పలు పథకాల ద్వారా 12 కోట్లకు పైగా కొత్త పారిశ్రామికవేత్తలకు రుణాలు అందించి, కొత్త వ్యాపారాలు ప్రారంభించేందుకు లేదా ఇప్పటికే ఉన్న వ్యాపారాలను విస్తరించేందుకు సహకరిస్తోందని సీతారామన్ పేర్కొన్నారు. కృత్రిమ మేధ (ఏఐ) విప్లవం కేవలం మహా నగరాలకే పరిమితంకాకూడదని ప్రభుత్వం భావిస్తోందనిఆమె చెప్పారు. ఇప్పటికే 27ఏఐప్రయోగశాలలు రెండు, మూడో శ్రేణినగరాల్లో ఏర్పాటు చేశామని, మరో 543ఏఐ ల్యాబ్‌ల ఏర్పాటుకు ఆమోదం లభించిందని వెల్లడించారు.

# వచ్చే నెల ఐపిఒల జోరు
### రూ.25 వేల కోట్లకు పైగా సమీకరణ లక్ష్యం




**ముంబయి,జులై 26:** దేశీయ ప్రాథమిక మూలధన మార్కెట్‌లో వచ్చే నెల ఐపిఒల సందడి నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. క్విక్ కామర్స్ సంస్థ జెప్టో, గృహ రుణాల సంస్థ ట్రూహోమ్ ఫైనాన్స్, లాజిస్టిక్స్ ప్లాట్‌ఫామ్ షిప్‌రాకెట్ సహా డజన్‌కు పైగా కంపెనీలు తమ ఐపీఓల కోసం సిద్ధమవుతున్నాయి. ఈ ఐపీఓల ద్వారా మొత్తం రూ.25 వేల కోట్లకు పైగా నిధులు సమీకరించే అవకాశం ఉందని మర్చంట్ బ్యాంకర్ల అంచనా. ఈ ఐపీఓల్లో కొత్త ఈక్విటీ షేర్ల జారీతో పాటు, ప్రస్తుత ప్రమోటర్లు లేదా ఇన్వెస్టర్లు తమ వాటాలను విక్రయించే ఆఫర్ ఫర్ సేల్ భాగం కూడా ఉంటుంది. పెద్ద ఐపిఒల్లో ఒకటైన జెప్టో రూ.8,010 కోట్ల వరకు తాజా షేర్ల జారీ ద్వారా నిధులు సమీకరించనుండగా, అదనంగా 11.34 కోట్ల ఈక్విటీ షేర్లను ఐపిఒ ద్వారా విక్రయించనుంది. ట్రూహోమ్ ఫైనాన్స్ రూ.3వేల కోట్ల ఐపీఓను ప్రతిపాదించింది. ఇందులో రూ.1,500 కోట్ల తాజా షేర్ల జారీతో పాటు, మరో రూ.1,500 కోట్ల ఓఎఫ్ఎస్ ఉంటుంది.ఎలివేట్ క్యాంపసెస్ పూర్తిగా తాజా షేర్ల జారీ ద్వారా రూ.2,550 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకోగా, షిప్‌రాకెట్ రూ.2,342.35 కోట్ల ఐపీఓ కోసం దరఖాస్తు చేసింది. ఇందులో రూ.1,100 కోట్ల తాజా షేర్ల జారీ, రూ.1,242.35 కోట్ల ఓఎఫ్ఎస్‌లు ఉన్నాయి. ఇన్నోవేటివ్ ఇండియా మొత్తం ఓఎఫ్ఎస్ ద్వారా రూ.2వేల కోట్ల వరకు సమీకరించాలని భావిస్తుండగా, మిల్కీ మిస్ట్ డెయిరీ ఫుడ్ రూ.1,553 కోట్ల ఐపిఒకువస్తోంది. అదనంగా ధూత్ ట్రాన్స్‌మిషన్, ఆర్సిల్, ఆర్డీ ఇండస్ట్రీస్, గజా ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్, రేస్ ఆఫ్ బిలీఫ్, హైటెక్ ఇంజినీర్స్, శంకేశ్ జ్యువెలర్స్, లెర్న్‌ఫ్లూయెన్స్ ఎడ్యుకేషన్ సంస్థలు కూడా తమ తొలి పబ్లిక్ ఇష్యూలను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకు 36 కంపెనీలు తమ ఐపీఓలను ప్రారంభించగా, అందులో తొమ్మిది సంస్థలు ఈ నెలలోనే మార్కెట్‌లోకి వచ్చాయి. కంపెనీల విస్తరణకు ఈక్విటీ ద్వారా నిధుల సమీకరణ ప్రధాన మార్గంగా మారుతోంది,ఈ క్యాలెండర్ ఏడాదిలో దేశీయ కంపెనీలు ఐపీఓల ద్వారా సుమారు 20 బిలియన్ డాలర్ల నిధులు సమీకరించే అవకాశం ఉన్నట్లు మార్కెట్ నిపుణుల అంచనా.

## హిందూస్థాన్ జింక్ రూ.5వేల కోట్ల పెట్టుబడులు
### భారీగా పెంచుతున్న మూలధన వ్యయ ప్రణాళిక

న్యూఢిల్లీ,జులై 26: వేదాంత గ్రూప్‌కు చెందిన హిందుస్థాన్ జింక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.5వేల కోట్లు మూలధన వ్యయం నిర్ణయించిందని కంపెనీ సిఇఒ అరుణ్ మిశ్రా తెలిపారు. ఇందులో అధిక భాగం ఇప్పటికే అమల్లో ఉన్న ప్రాజెక్టులకే కేటాయించగా, మిగిలిన మొత్తాన్ని త్వరలో ప్రకటించనున్న కొత్త ప్రాజెక్టులకు వినియోగించనున్నట్లు వెల్లడించారు. మొత్తం క్యాపెక్స్‌లో సుమారు 80 శాతం ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టుల కోసం వినియోగిస్తామని, మిగిలిన 20 శాతం కొత్త ప్రాజెక్టులకు కేటాయిస్తామని చెప్పారు.ప్రస్తుతం కంపెనీ మొత్తం ప్రాజెక్టు సామర్థ్యం 10 లక్షల టన్నులు కాగా, అందులో 2.5 లక్షల టన్నుల (25 శాతం) సామర్థ్య విస్తరణకు ఇప్పటికే ఆమోదం లభించిందని తెలిపారు. ఈ దశలో గనుల అభివృద్ధి, ఖనిజీకరణ పనుల కోసం రూ.12వేల కోట్ల క్యాపెక్స్ మంజూరైందన్నారు. గనుల అభివృద్ధికి సంబంధించిన ఆర్డర్లు ఇప్పటికే జారీ చేసినట్లు, స్మెల్టర్ నిర్మాణ పనులు కూడా ప్రారంభమైనట్లు చెప్పారు. మిల్లింగ్, కాన్సన్‌ట్రేట్‌కు సంబంధించిన ఆర్డర్లు ఇంకా ఖరారు చేయాల్సి ఉందన్నారు. మిగిలిన 6.5 లక్షల టన్నుల సామర్థ్య విస్తరణకు కూడా ఇదే తరహాలో పెట్టుబడులు అవసరమవుతాయని, ఈ వ్యయాన్ని రాబోయే నాలుగు నుంచి ఐదు సంవత్సరాల్లో దశలవారీగా చేపడతామని అరుణ్ మిశ్రా తెలిపారు. దీనివల్ల ప్రతి ఏడాది సగటున ఏడెనిమిదివేల కోట్ల క్యాపెక్స్ అవసరమవుతుందని పేర్కొన్నారు.

## తొమ్మిది లక్షల సిఎన్‌జి సేల్స్
# మారుతి సుజుకి కొత్త టార్గెట్

MARUTI SUZUKI

**ముంబయి,జులై 26:** దేశీయ అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకీ ఇండియా ఈ ఆర్థిక సంవత్సరంలో సుమారు 9 లక్షల సిఎన్‌జీ వాహనాలను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. వెస్ట్ ఆసియా యుద్ధం నేపథ్యంలో ఇంధన ధరలు పెరగడంతో సిఎన్‌జీ వాహనాలపై వినియోగదారుల ఆసక్తి గణనీయంగా పెరిగిందని కంపెనీ సీనియర్ అధికారి పార్థో బెనర్జీ తెలిపారు. సిఎన్‌జీ డిమాండ్ చిన్న కార్లు, వ్యాన్లకే కాకుండా ఎస్‌యూవీ విభాగంలోనూ పెరుగుతోందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో వివిధ మోడళ్లలో కలిపి 2.2 లక్షల సిఎన్‌జీ వాహనాలను విక్రయించామని, గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 58 శాతం వృద్ధి అని ఆయన తెలిపారు.వెస్ట్ ఆసియా యుద్ధం అనంతరం పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో సీఎన్‌జీ వాహనాల కొనుగోళ్లకు వినియోగదారులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని బెనర్జీ పేర్కొన్నారు.ఈ ఆర్థిక సంవత్సరానికి కంపెనీ విక్రయ లక్ష్యంపై స్పందిస్తూ, తొలి త్రైమాసికంలో నమోదైన బలమైన వృద్ధిని దృష్టిలో ఉంచుకుని మొత్తం యేడాదిలో సుమారు 9 లక్షల సిఎన్‌జీ వాహనాల విక్రయాలను లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మారుతి సుజుకీ దేశీయ మార్కెట్లో లైట్ కమర్షియల్ వెహికల్స్‌తో పాటు మొత్తం 15 సిఎన్‌జీ మోడళ్లను విక్రయిస్తోంది. గత యేడాది కంపెనీ 7 లక్షలకు పైగా సిఎన్‌జీ వాహనాలను విక్రయించింది. కంపెనీ విక్టోరిస్-వి ఎస్‌యూవీలో అండర్‌బాడీ సిఎన్‌జీ ట్యాంక్ కలిగిన వేరియంట్ నుంచే మొత్తం విక్రయాల్లో 50 శాతానికి పైగా అమ్మకాలు నమోదవుతున్నాయని బెనర్జీ వెల్లడించారు. ఈ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని తాజాగా విడుదల చేసిన బ్రెజ్జా ఎస్‌సిఎన్‌జీలో కూడా అదే అండర్‌బాడీ సిఎన్‌జీ ట్యాంక్ సాంకేతికతను ప్రవేశపెట్టినట్లు చెప్పారు.కొత్త బ్రెజ్జా ఎస్‌సిఎన్‌జీలో ఐడిల్ స్టార్ట్‌స్టాప్ టెక్నాలజీ, 6స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ను అందుబాటులోకి తీసుకువచ్చామని, దీని ద్వారా కిలో సీఎన్‌జీకి 26.9 కిలోమీటర్ల మైలేజ్ లభిస్తుందని కంపెనీ తెలిపింది.

## టాప్‌తొమ్మిది కంపెనీల మార్కెట్ విలువ
# రూ.2.74 లక్షల కోట్లు ఆవిరి




**న్యూఢిల్లీ,జులై 26:** దేశంలోని అత్యంత విలువైన టాప్10 కంపెనీల్లో తొమ్మిది సంస్థల సంయుక్త మార్కెట్ విలువ గత వారం రూ.2.74 లక్షల కోట్ల మేర క్షీణించింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో నెలకొన్న ప్రతికూల ధోరణి కారణంగా ఈ నష్టాలు నమోదయ్యాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అత్యధికంగా నష్టపోయిన సంస్థగా నిలిచింది.

టాప్10 అత్యంత విలువైన కంపెనీల్లో హిందుస్థాన్ యూనిలీవర్ మాత్రమే మార్కెట్ విలువను పెంచుకున్న సంస్థగా నిలిచింది. మిగిలిన రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, బజాజ్ ఫైనాన్స్, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ , లార్సెన్ అండ్ టుబ్రో సంస్థల మార్కెట్ విలువ తగ్గింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మార్కెట్ విలువ అత్యధికంగా రూ.1,18,383.91 కోట్లు తగ్గి రూ.11,43,985.90 కోట్లకు చేరుకుంది. మార్జిన్‌లపై ఆందోళనల నేపథ్యంలో గత వారం బ్యాంక్ షేరు ధర 9.40 శాతం పడిపోయింది.రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ విలువ రూ.65,429.82 కోట్లు తగ్గి రూ.17,29,661.44 కోట్లకు చేరుకుంది. ఎస్‌బీఐ మార్కెట్ విలువ రూ.26,814.94 కోట్లు తగ్గి రూ.9,36,953.84 కోట్లకు పడిపోగా, బజాజ్ ఫైనాన్స్ విలువ రూ.26,802.74 కోట్లు తగ్గి రూ.6,30,471.54 కోట్లకు చేరింది.

ఎల్ఐసీ మార్కెట్ విలువ రూ.15,116. 74 కోట్లు తగ్గి రూ.5,33,007.56 కోట్లకు, ఐసీఐసీఐ బ్యాంక్ విలువ రూ.6,223.84 కోట్లు తగ్గి రూ.10,28,217.93 కోట్లకు చేరింది.భారతీ ఎయిర్‌టెల్ మార్కెట్ విలువ రూ.6,021.64 కోట్లు తగ్గి రూ.11,85, 046.13 కోట్లకు చేరుకోగా, టీసీఎస్ విలువ రూ.5,191.95 కోట్లు తగ్గి రూ.8,15,480.75 కోట్లకు పరిమితమైంది.లార్సెన్ అండ్ టుబ్రో (ఎల్అండ్‌టీ) మార్కెట్ విలువ కూడా రూ.4,092.79 కోట్లు క్షీణించి రూ.5,20,747.89 కోట్లకు చేరింది. మరోపక్క హిందుస్థాన్ యూనిలీవర్ మార్కెట్ విలువ మాత్రం రూ.152.73 కోట్లు పెరిగి రూ.5,03,928.59 కోట్లకు చేరింది.

మార్కెట్ విలువ పరంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ దేశంలోనే అత్యంత విలువైన కంపెనీగా కొనసాగుతుండగా, తర్వాతి స్థానాల్లో భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టీసీఎస్, బజాజ్ ఫైనాన్స్, ఎల్ఐసీ, లార్సెన్ అండ్ టుబ్రో, హిందుస్థాన్ యూనిలీవర్ ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14